24-2Pg1exHMNWJQE.qxd:24-2Pg1exHMNWJQE.qxd 01/01/01 10:10 AM Page 1

WWW.VAARTHA.COM
epaper.vaartha.com
: fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు

24-2-2025 సోమవారం
సంపుటి: 31 సంచిక: 23
పేజీలు: 12 వెల: 6.50



# అదరహో భారత్!

## దుబాయ్‌లో పాక్ దుమ్ము దులిపిన భారత్ జట్టు
## 6 వికెట్ల తేడాతో అఖండ విజయం

### ఛాంపియన్స్ ట్రోఫీలో వరుసగా రెండో గెలుపు

### వన్డేల్లో 14 వేల పరుగుల మైలురాయిదాటి 51వ సెంచరీ చేసిన విరాట్ కోహ్లీ

### మరో అరుదైన రికార్డు సృష్టించిన విరాట్

### ట్రోఫీ నుంచి వైదొలిగిన పాక్

### దేశవ్యాప్తంగా అభిమానుల సంబరాలు




భారత్ ఘనవిజయంతో దుబాయ్ స్టేడియంలో అభిమానుల సంబరాలు

**దుబాయి, ఫిబ్రవరి 23:** పాకిస్థాన్‌తో మ్యాచ్ అనుకుంటేనే చెలరేగిపోతున్న భారత స్టార్ బ్యాటర్ రన్‌మెషీన్ విరాట్‌కోహ్లీ మరోసారి తన సత్తా చూపించాడు. అంతా తనను రన్‌మెషిన్, మ్యాచ్ విన్నర్ అని ఎందుకు అంటారో నిరూపించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో సెమీస్ అవకాశాలను మెరుగుపరుచుకోవాలంటే గెలవాల్సిన మ్యాచ్‌లో అదరగొట్టాడు. సెంచరీతో కదంతొక్కి జట్టును గెలిపించాడు. ఆరు

>>2

# నేటినుంచి బడ్జెట్ అసెంబ్లీ




### ఉభయసభలనుద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్ నజీర్

### మధ్యాహ్నం బిఎసి సమావేశం

### అసెంబ్లీ పరిసరాల్లో ప్రత్యేక నిఘా

### హాజరుకానున్న మాజీ సిఎం జగన్

**విజయవాడ.ఫిబ్రవరి 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు నేడు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయి. సమావేశాల ప్రారంభం రోజునే రాష్ట్ర గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ఉభయసభలును ఉదేశించి ప్రసంగిస్తారు. అనంతరం సభ మరుసటి రోజుకు వాయిదా పడుతుంది. ఈ క్రమంలోనే మధ్యాహ్నం 12 గంటలకు బిఎసి సమావేశం జరుగుతుంది. సభ ఎన్ని రోజులు ఏఏ బిల్లులు ప్రవేశపెడతారనే అంశంపై బిఎసిలో చర్చ జరుగుతుంది. సోమవారం నుండి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలకు భారీ భద్రత కల్పించనున్నారు. పెద్ద సంఖ్యలో పోలీసులను మొహరించడంతో పాటు అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు శాసనసభ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్ బులిటెన్ విడుదల చేశారు. నాలుగు ప్రవేశ ద్వారాలను ఏర్పాటుచేస్తున్నట్టు ఈ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. నిర్ధేశించిన వ్యక్తులు తప్ప ఇతరులు ఆ గేట్ల నుండి లోనికి రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పాస్‌లు లేని వారిని కూడా లోనికి అనుమతించేది లేదని స్పష్టం చేశారు. ఈ నోటిఫికేషన్ ప్రకారం ఒకటో గేట్ నుంచి కేవలం ముఖ్యమంత్రి, శాసనసభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్, శాసనమండలి చైర్మన్, డిప్యూటీ చైర్మన్, ఉప ముఖ్యమంత్రులకు మాత్రమే ప్రవేశం ఉంటుంది. రెండో గేట్ నుంచి మంత్రులకు, నాలుగో ద్వారం నుంచి ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు ప్రవేశం ఉంటుంది. మండలి చైర్మన్, శాసనసభ స్పీకర్, ముఖ్యమంత్రి పేషీల వద్ద కారిడార్లలోలో ఎవరిని అనుతించేది లేదని పేర్కొన్నారు. సభ్యులు, మంత్రులకు ఉన్న గన్‌మెన్లు కూడా గన్‌మెన్ పాయింట్ ద్వారా ముందుకు అనుమతించకుండా ఆంక్షలు విధించారు. శాఖల నుంచి వచ్చే సిబ్బంది కూడా ఎక్కడ పడితే

>>2

## గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతం

**విజయవాడ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. ఈ పరీక్షలపై నిన్నంతా సందిగ్ధ వాతావరణం నెలకుంది. ఈ పరీక్షలు వాయిదా వేయాలని ప్రభుత్వం పబ్లిక్ సర్వీసు కమీషన్‌కు లేఖరాసింది. సిఎం చంద్రబాబు సైతం పరీక్షలు వాయిదాకు కట్టుబడి ఉంటామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎపిపిఎస్సీ మాత్రం ఆదివారం పరీక్షలు యథాతధంగా నిర్వహిస్తామని వెల్లడించింది. ఈ క్రమంలో నేడుఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు మెయిన్స్ తొలి పేపర్, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు రెండో పేపర్ నిర్వహించారు. 92250 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 175 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతున్నాయి. పలుచోట్ల పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు ఆలస్యంగా వచ్చారు. అధికారులు, పోలీసులువారిని వెనక్కి పంపించారు. కొన్ని చోట్ల పరీక్షలు రద్దు చేయాలంటూ ఆందోళన చేసారు. తిరుపతిలో ఓ నవ వధువు పచ్చబట్టలతోనే హాజరయింది.

# ఇక వేగంగా ఓఆర్ఆర్ పనులు



### కాజ నుంచి నందివెలుగుదాకా 17 కి.మీ ఆరువరసల అనుసంధాన రహదారి

### 23 మండలాలు, 121 గ్రామాల మీదుగా రింగ్‌రోడ్ నిర్మాణం

**విజయవాడ, ఫిబ్రవరి23, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఔటర్ రింగ్ రోడ్ ప్రాజెక్టు నిర్మాణ పనులు ఇక వేగవంతంగా చేపట్టాలని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. అమరావతి అంతర వలయ రహదారి పథకానికి రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదించిన 189.4 కిలోమీటర్ల 6 వరుసల యాక్సెస్ కంట్రోల్ ఎలైన్‌మెంట్‌కు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ప్రాథమికంగా ఆమోదించిందని తెలిపారు. సిఆర్‌డిఎ అధికారులతో సిఎం చంద్రబాబు అమరావతి జౌటర్ రింగ్‌రోడ్డుతో సహా పలు నిర్మాణాలపై కీలకంగా సమీక్ష నిర్వహించారు. సిఆర్‌డిఎ అధికారులతో ఆయన మౌఖికంగాను, వర్చువల్‌గాను పలు అంశాలపై మాట్లాడారు, కీలకంగా సిఆర్‌డిఎ అథారిటీ సమావేశంలో ఓఆర్‌ఆర్ ఎలైన్‌మెంట్‌పై ఎన్‌హెచ్‌ఏఐ, సిఆర్‌డిఎ, ఆర్ అండ్ బి అధికారులతో చంద్రబాబు సమీక్షించారు. ఓఆర్‌ఆర్‌కు దగ్గరగా ప్రతిపాదిత విజయవాడ తూర్పు బైపాస్ వెళ్తుండడంతో ఆ నిర్మాణం అనవసరమని అభిప్రాయపడింది. ఓఆర్‌ఆర్‌లో 4చోట్ల స్వల్ప మార్పులు చేయాలని సూచించింది. అమరావతికి రింగ్ రోడ్డు నిర్మాణంలో కీలక నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

ఈ క్రమంలోనే ఓఆర్‌ఆర్ వెళ్లే ఐదు జిల్లాల్లో భూసేకరణకు ప్రభుత్వం అధికారులను నియమించింది. 23 మండలాలు, 121 గ్రామాల మీదుగా 189.9 కిలోమీటర్ల మేర ఈ రింగ్‌రోడ్డు నిర్మాణం కానుంది. ఈ మండలాలు, గ్రామాల మీదుగా రాష్ట్రంలో మధ్య కోస్తా ప్రాంత సమగ్ర అభివృద్ధికి దోహదం చేసే అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం దిశగా కీలక ముందడుగు పడింది. 189.9 కిలోమీటర్ల ఓఆర్‌ఆర్‌కు ఇటీవల ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఆమోదం తెలిపింది. ఇదే కమిటీ విజయవాడ తూర్పు బైపాస్ అవసరం లేదని తేల్చేసింది. దానికి ప్రత్యామ్నాయంగా రెండు లింక్ రోడ్లను నిర్మించేందుకు అవకాశం కల్పించింది. హైదరాబాద్‌లో గచ్చిబౌలి వైపు నుంచి ఓఆర్‌ఆర్‌కి అనుసంధానం ఉన్నట్లే, చెన్నై కోల్‌కతా జాతీయ రహదారిలో విజయవాడ బైపాస్ మొదలయ్యే కాజ నుంచి తెనాలి సమీపంలోని నందివెలుగు వరకు 17 కిలోమీటర్ల మేర ఆరు వరుసల అనుసంధాన రహదారిని నిర్మించనున్నారు. దీని కోసం మూడు ఎలైన్‌మెంట్లను ఎన్‌హెచ్‌ఏఐ సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది.

గుంటూరు బైపాస్‌లో బుడంపాడు నుంచి నారా కోడూరు వద్ద ఓఆర్‌ఆర్ వరకు నాలుగు వరుసలుగా రహదారిని విస్తరిస్తారు. దీనికి మూడు ఎలైన్‌మెంట్లు సిద్ధం చేశారు. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ) నుంచి వెళ్లిన ఓఆర్‌ఆర్ ఎలైన్‌మెంట్‌లో స్వల్ప మార్పుచేర్పులతో కూడిన ప్రతిపాదన, రెండు లింక్‌రోడ్ల ఎలైన్‌మెంట్‌ల ప్రతిపాదనలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపాక, వాటిని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖకు పంపిస్తారు. అక్కడ తుది ఆమోదం తెలుపుతారు. ఓఆర్‌ఆర్ భూసేకరణకు సర్వే నంబర్ల వారీగా నోటిఫికేషన్ జారీచేస్తారు. 21 రోజులు గడువిచ్చి అభ్యంతరాలు తెలిపిన వారితో జెసిలు సమావేశాలు నిర్వహించి వారి వినతులు వింటారు. వాటిని జెసి, ఎన్‌హెచ్‌ఏఐ స్థాయిలో పరిష్కరిస్తారు. అదే టైమ్‌లో క్షేత్ర స్థాయిలో జాయింట్ మెజర్‌మెంట్ సర్వే చేసి పెగ్ మార్కింగ్ వేస్తారు. జేసీ వద్ద అభ్యంతరాలన్నీ పరిష్కారమయ్యాక 3డీ నోటిఫికేషన్ జారీ చేస్తారు. అంటే ఆయా సర్వే నంబర్లలో భూములు కేంద్రం అధీనంలోకి వెళ్లినట్లవుతుంది.

ఆ తర్వాత 3జి3 నోటిఫికేషన్ ఇస్తారు. పరిహారం ఇచ్చేందుకు అవార్డు జారీచేస్తారు. ఏ సర్వే నంబరులో ఎంత భూమి ఉంది, ఎన్ని నిర్మాణాలున్నాయి, వాటి యజమాని ఎవరనేది అందులో ఉంటుంది. తరువాత భూసేకరణ నిధుల కోసం ఆ వివరాలు ఎన్‌హెచ్ఐకి పంపిస్తారు. ఆ సొమ్మును ఎన్‌హెచ్‌ఎఐఅందజేస్తే భూమికి

>>2



## ప్రజల గొంతును అసెంబ్లీలో వినిపిద్దాం

### జనసేన ఎల్పీ సమావేశంలో డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,ఫిబ్రవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** మనం ఎప్పుడు ప్రజాపక్షమే,వారి సమస్యలను, వారి సంక్షేమ నిర్దేశిత అంశాలను మాత్రమే శాసనసభలో మనవాణి కావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. మనం ప్రభుత్వంలో అంతర్భాగంగా ఉన్నాం,,ప్రజలు ఏం కోరుకుంటున్నారో శాసనసభలో మనం ప్రస్తావించాలన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జనసేన పార్టీ సామాన్యుడి గొంతుగా

>>2

## అమెరికా సంస్థలతో రైతు సాధికార సంస్థ ఒప్పందం

**విజయవాడ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకృతి వ్యవసాయానికి నిధుల సమీకరణ, మౌలిక వసతుల కల్పన, మార్కెట్ విస్తరణ, పరిశోధన సాంకేతిక సహకారం అందించడానికి అమెరికాకు చెందిన పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్ ప్రొడ్యూసర్స్ ట్రస్టులతో రైతు సాధికార సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. విజయవాడలోని మార్కెటింగ్ శాఖ ప్రధాన కార్యాలయంలో ఈ ఒప్పందం జరిగింది. జిల్లా సమాచార, పౌరసంబంధాల శాఖ తెలిపిన సమాచారాన్ని అనుసరించి ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయాన్ని 10 లక్షల ఎకరాల నుంచి 60 లక్షల ఎకరాలకు విస్తరించడమే దీని ప్రధాన లక్ష్యమని రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్ తెలిపారు. రైతులకు సాధికారతను సమకూర్చడంతో పాటు ప్రకృతి వ్యవ

>>2



ఆదివారం స్పీకరు అయ్యన్నపాత్రుడు డిప్యూటీ స్పీకర్, సిఎస్, డిజిపితో సమీక్షిస్తున్న దృశ్యం

## అసెంబ్లీ భద్రతకు అత్యంత ప్రాధాన్యం

### సభ్యులందరు నిబంధనలు కచ్చితంగా పాటించాలన్న స్పీకర్

**విజయవాడ, ఫిబ్రవరి 23,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ సమావేశాల నిర్వహణ సందర్భంగా తీసుకున్న నియమనిబంధనల అమలులో అందరుసహకరించాలని శాసనసభ స్పీకరు చింతకాయల అయ్యన్న పాత్రుడు విజ్ఞప్తి చేసారు. ఈ విషయంలో శాసనసభా ప్రాంగణంలో పూర్తిస్థాయి నిఘా ఉండాలన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 47వ మండలి సమావేశం, 16వ శాసనసభ మూడవ సమావేశ ఏర్పాట్లకు సంబంధించి ఆదివారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు, ఎపి

>>2

## ఎఐతో మున్ముందుకు..



### • భారత్‌ను ప్రశంసిస్తున్న ప్రపంచం • మన్ కి బాత్‌లో తెలంగాణ ఉపాధ్యాయుని ప్రశంసించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** కృత్రిమమేధ వినియోగం రోజురోజుకూ పెరుగుతోందని, ఈ సాంకేతికతను వినియోగించుకుని దేశాన్ని మరింతముందుకు తీసుకెళ్లాలని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ప్రతినెలా చివరి ఆదివారం నిర్వహించే మన్‌కీబాత్‌లో ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేధ వినియోగంపై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కైలాష్ అనే ఉపాధ్యాయుడు కృత్రిమ మేధ ఉపయోగించి ఒక పాటను కూర్పుచేసి తమకు ఎంతో సాయం చేసాడని అన్నారు. అంతరిక్షరంగంలో ఏటా పురోగతిసాధిస్తున్నామన్నారు. ఇస్రో 100వ రాకెట్‌ప్రయోగాన్ని విజయవంతంగా పూర్తిచేయడం దేశానికే గర్వకారణం అని మోడీ కొనియాడారు. అంతరిక్ష శాస్త్ర సరిహద్దులను అధిగమించాలనే దేశ బలమైన సంకల్పానికి ఇదే నిదర్శనమాన్నరు. గడచిన పదేళ్లలో సుమారు 460 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించామని అంతరిక్షరంగంలో ఏటా

>>2

## ధరల పర్యవేక్షణ కమిటీ చైర్మన్‌గా జాయింట్ కలెక్టర్

**విజయవాడ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ధరల పర్యవేక్షణ కమిటీ చైర్మన్‌గా కలెక్టర్ బదులుగా జాయింట్ కలెక్టర్ వ్యవహరించబోతున్నారు. జిల్లా వినియోగదారుల సంరక్షణ కౌన్సిల్ జిల్లా విజిలెన్స్ కమిటీలకు కూడా కలెక్టర్లకు బదులుగా జెసిలకు చైర్మన్ బాధ్యతలు అప్పగించేలా ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. భూ సేకరణ పర్యవేక్షణ బాధ్యతలను జెసిల నుంచి ఆయా ప్రాంతాల ఆర్డీఓ/సబ్ కలెక్టర్లకు అప్పగించాలని ప్రతిపాదించారు. పరిపాలన విషయాల్లో పని ఒత్తిడి తగ్గించేందుకు జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లకు ఉన్న అధికారాలను వికేంద్రీకరణ చేయాల్సిన అవసరం ఉందన్న ఉద్దేశంతో శాఖలవారీగా సేకరించిన సమా

>>2

## ఉక్రెయిన్‌పై మళ్లీ నిప్పులు చిమ్మిన రష్యా

### ఒకేసారి 267 డ్రోన్‌లతో దాడి, సగానికిపైగా కూల్చేశామన్న జెలెన్‌స్కీ

**క్యీవ్, ఫిబ్రవరి 23:** ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభించి మూడేళ్లు అవుతోంది. ఈక్రమంలో ఉక్రెయిన్ వ్యాప్తంగా పుతిన్‌సేనలు మరోసారి భీకర దాడులకు తెగబడ్డాయి. శత్రుదేశం ఏకంగా 267 డ్రోన్లు ప్రయోగించినట్లు కీవ్ ఆరోపించింది. యుద్ధం మొదలు ఒకేసారి ఈస్థాయిలోడ్రోన్లతో దాడులకు పాల్పడటం ఇదే మొదటిసారని ఉక్రెయిన్ ఎయిర్‌ఫోర్స్ కమాండర్ ప్రతినిధియూరీ ఇగ్నాత్ తెలిపారు. వాటిలో సగానికిపైగా తాము కూల్చేసామని అన్నారు. గతవారం వ్యవదిలో 1150 డ్రోన్లు, 1400కుపైగా గైడెడ్ ఏరియల్‌బాంబులు 35 క్షిపణులను ప్రయోగించిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. రష్యా రక్షణశాఖసైతం తమ దేశంలోకి క్యీవ్ సేనలు 20 డ్రోన్లను ప్రయోగించిందని వాటినినాశనం చేసినట్లు తెలిపింది. మరోవైపు డిఫెండర్ ఆఫ్‌ది ఫాదర్‌ల్యాండ్‌డే పురస్కరించుకుని రష్యా అధినేత పుతిన్ సైనికుల త్యాగాలను స్మరించుకున్నారు. యుద్ధంలోపోరాటపటిమ చూపించిన సైనిఉకలు పతకాలు

>>2



టన్నెల్‌లోకి వెళ్తున్న రెస్క్యూ, పోలీసు సిబ్బంది

## టన్నెల్‌లో.. టెన్షన్

### సహాయక సామాగ్రితో సొరంగంలోకి ఎన్‌డిఆర్‌ఎఫ్, సైనిక బృందాలు

### ఇంకా దొరకని ఆ 8 మంది ఆచూకీ

### నిరంతరంగా నీరు, బురద, మట్టి తోడే చర్యలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** ఎస్‌ఎల్‌బిసి (శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ) సొరంగం వద్ద ఉత్కంఠ నెలకొన్నది. ఎప్పుడు ఏం జరుగుతుందో అని కార్మికులు, సిబ్బంది భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఉదయం జరిగిన టన్నల్ ప్రమాదంతో రాష్ట్రమంతా ఉలిక్కిపడిన సంగతి తెలిసిందే. టన్నెల్లో చిక్కుకున్న ఎనిమిది మందిలో ఇద్దరు ఇంజనీర్లు, 6 మంది కార్మికులు ఉండగా వారిని సురక్షితంగా కాపాడేందుకు నిరంతరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అదే ప్రమాద సమయంలో మొత్తం 54 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లగా 46 మంది పరుగులు తీసి ప్రాణాలను కాపాడుకోగా ఇద్దరు ఇంజనీర్లు ఆరు మంది కార్మికులు టన్నెల్‌లోనే చిక్కుకుపోయారు. ఎన్డీఆర్‌ఎఫ్, సైనిక బృందాలతో కలిసి సొరంగంలోనికి వెళ్లిన మంత్రి జూపల్లి టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిది మంది సిబ్బందిని రక్షించేందుకు ఆర్మీ

>>2

24-2pg2exHMNWJQE.qxd:24-2pg2exHMNWJQE.qxd 01/01/01 10:06 AM Page 1





ఆదివారం న్యూఢిల్లీలో అఖిలభారత జాతీయ విద్యాసమాక్య ఉపాధ్యాయులతో సమావేశమైన లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా

# ఎఐతో ముమ్ముందుకు..

>> పురోగతి సాధిస్తున్నామన్నారు. చంద్రయాన్ విజయం దేశానికి ఎంతో గర్వకారణం అని తెలిపారు. అంతరిక్ష రంగంపై యువతకూడా ఆసక్తిచూపిస్తోందని గుర్తుచేసారు. ఇస్రో బృందంలో మహిళా శాస్త్రవేత్తల భాగస్వామ్యం పెరగడం అనేది ఇటీవలికాలంలోసాధించినవిజయాల్లో ఒకటి అన్నారు. ఎఐ సదస్సులో పాల్గొనాలని ప్యారిస్‌కు వెళ్లానని కృత్రిమమేధ రంగంలో భారత్ సాధించిన పురోగతిని ప్రపంచం ప్రశంసించింది. తాజాగా తెలంగాణ అదిలాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు తొడసం కైలాష్ గిరిజన భాషలను పరిరక్షించడంలో మాకు సాయంచేసారు. ఎఐ సాధనాలను ఉపయోగించి కొలామి భాషలో ఒక పాటను కంపోజ్‌చేసారని మోదీ ప్రశంసించారు. అంతరిక్షం లేదా ఎఐ అయినా భాగస్వామ్యం పెరుగుతోందని ప్రధాని అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వారిజీవితాల్లో స్ఫూర్తినింపేందుకు ఒకరోజుతన సోషల్‌మీడియా ఖాతాను వారికే అంకితంచేస్తామన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటం రాజ్యాంగ రూపకల్పనలో మహిళల పాత్రగురించి ఆయన కొనియాడారు.

# అదరహో భారత్!

>> వికెట్ల తేడాతో భారత్ పాకిస్తాన్‌జట్టుపై ఘనవిజయం సాధించింది. డిఫెండింగ్ ఛాంపియన్ పాకిస్థాన్ టోర్నీనుంచి నిష్క్రమించేలా కోహ్లీ ఆటను చూపించాడు. విరాట్‌సెంచరీచేయడంతో పాక్ నిర్దేశించిన 242 పరుగుల లక్ష్యాన్ని భారత్ 42.3 ఓవర్లలోనే ఛేదించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన పాకిస్థాన్ 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌట్ అయింది. పాకిస్థాన్ బ్యాటర్లలో సౌద్‌షకీల్ 76 బంతుల్లో 62 పరుగులుచేసి ఒక్కడే టాప్‌స్కోరరుగా నిలిచాడు. మహ్మద్ రిజ్వాన్ 46 పరుగులుచేసాడు. 77 బంతుల్లో మూడుఫోర్లుసాధించాడు. ఈ జోడీ మూడో వికెట్‌కు 104 పరుగుల భాగస్వామ్యం తెచ్చింది. ఓపెనర్లు ఇమామ్ ఉల్ హక్ 10, బాబర్ ఆజమ్ 23 పరుగులుచేసాడుఉ. సల్మాన్ ఆఘా 19, ఖుష్‌దిల్‌షా 38 పరుగులుచేసారు. భారత బౌలర్లలో కుల్‌దీప్‌యాదవ్ అత్యధికంగా 3 వికెట్లు తీయగా హార్దిక్‌పాండ్యా రెండు వికెట్లు హర్షిత్‌రాణా, అక్షర్‌పటేల్,రవీంద్రజడేజాలు ఒక్కో వికెట్‌చొప్పున పడగొట్టారు. ఒకమోస్తరు లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ ధాటిగా బ్యాటింగ్‌చేసింది. పాకిస్థాన్ బౌలింగ్‌ను చెల్లాచెదురుచేస్తూ టీమిండియా బ్యాటర్లు చెలరేగిపోయారు. శుభ్‌మన్‌గిల్ 46 పరుగులతో బోణీచేయగా తర్వాత కోహ్లీ బాధ్యతలు స్వీకరించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 82వ సెంచరీని నమోదుచేసాడు జట్టువిజయానికి రెండుపరుగులు అవసరమైన దశలో ఫోర్ కొట్టి తనసెంచరీని మ్యాచ్‌ను పూర్తిచేసాడు. శ్రేయస్ అయ్యర్ 56 పరుగులుచేసి తన సత్తాచూపించాడు. ఈ మ్యాచ్ విజయంతో టీమిండియా ఛాంపియన్స్‌ట్రోఫీ సెమీఫైనల్‌కుచేరింది. ఆడిన తొలిరెండుమ్యాచ్‌లోను గెలిచి 4 పాయింట్లతో టేబుల్‌లో అగ్రస్థానంలోనిలిచింది. మరోవైపు డిఫెండింగ్ ఛాంపియన్ పాకిస్థాన్ ఆడిన రెండుమ్యాచ్‌ల్లోనున ఓడిపోయి టోర్నీనుంచి దాదాపుగా నిష్క్రమించింది. ఆజట్టు మిగిలిన ఒక్కమ్యాచ్‌లో గెలిచినా సెమీఫైనల్‌కు చేరడం కష్టమే.

# ఉక్రెయిన్‌పై మళ్లీ నిప్పులు చిమ్మిన రష్యా

>> బహూకరించారు. 2022 ఫిబ్రవరి 24వ తేదీప్రత్యేక మిలిటరీ ఆపరేషన్‌పేరిట రష్యా యుద్ధంప్రారంభించింది. నాటో విస్తరణను నిలువరించే ప్రయత్నం, డాన్‌బాస్ విమోచనం, నాజీయిజం నిర్మూలన వంటివి తన లక్ష్యం అని పుతిన్‌ప్రకటించారు. మాస్కోసేనలు దూకుడు చూపించినా పాశ్చాత్యదేశాల ఆయుధసాయంతో క్యీవ్‌సైతం ధీటుగా స్పందించింది. మూడేళ్లలో ఇరువైపులా లక్షలాదిమంది సైనికులు మరణించారు. గాయపడ్డారుకూడా. కోట్లడాలర్లమేర ఆస్తినష్టం జరిగింది. డొనాల్డ్‌ట్రంప్ అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత యుద్ధం ముగింపు దిశగా ప్రయత్నాలుజరుగుతున్నట్లు తెలుస్తోంది.కాగా తీవ్ర అనారోగ్యసమస్యలతో ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న పోప్‌ఫ్రాన్సిస్ ఉక్రెయిన్ యుద్ధం మూడేళ్లయిన సందర్భంలో శాంతిసందేశాన్ని విడుదలచేసారు.

# నేటినుంచి బడ్జెట్ అసెంబ్లీ

అక్కడ తిరుగకుండా ఆంక్షలు ఉంటాయని పేర్కొన్నారు. సభ్యులు తమ సొంత ఆయుధాలను కూడా సభా ప్రాంగణంలోకి తీసుకురాకూడదని స్పష్టం చేశారు. వారి ఆయుధాలను తీసుకువస్తే వాటిని సభ్యుల సర్వీస్ కౌంటర్ వద్ద ఏర్పాటుచేసిన బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లో డిపాజిట్ చేయాలని నిర్దేసించారు. అలాగే బ్యానర్లు, లాఠీలు, కర్రలు,ప్లకార్డులు, విజిల్స్‌వంటివి కూడా పూర్తిగా నిషేధిస్తున్నట్లు అందులో స్పష్టం చేశారు. సభలో సభ్యులు స్లోగన్లు ఇవ్వడం, పారప్లెట్లు, ఇతరకాగితాలను ప్రదర్శిరచడంపైనా నిషేధం విధించారు. శాసనసభ,శాసనమండలిపరిధిలో సమావేశాలు, ధర్నాలు, పికెటింగ్‌లపైనా నిషేధాన్ని విధించారు.

**విజిటర్లపైనా ఆంక్షలు**

శాసనసభ సమావేశాల సందర్భంగా శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు ఎవరూ సందర్శకులను తీసుకురాకూడదని కూడా నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల భద్రతాపరమైన సమస్యలు ఉత్పన్నమవు తాయని బులిటిన్‌లో పేర్కొన్నారు. సభ్యులు తమ పిఎస్, పిఎ వంటి వ్యక్తిగత సిబ్బందిని కూడా సభా ప్రాంగణానికి తీసుకురావద్దని స్పష్టంచేశారు.

**మీడియా పాస్‌ల కుదింపు**

సమావేశాలను కవర్ చేసేందుకు వచ్చే మీడియాను కూడా కుదించే చర్యలు తీసుకున్నారు. గత సమావేశాల కన్నా కూడా తక్కువగా పాస్‌లు ఇవ్వాలని నిర్ణయించారు.ఈ నెల 28న ఏపి మంత్రివర్గ సమావేశం ఈ నెల 28న ఉదయం 9గంటలకు సిఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. మంత్రివర్గ సమావేశంలో 2025- 26 బడ్జెట్‌ను కేబినెట్ ఆమోదించనుంది. బడ్జెట్‌కు ఆమోదం తెలపడంతో అసెంబ్లీలో ప్రవేశపెట్టె వివిధ కీలక బిల్లులపైన మంత్రి వర్గంలో చర్చించే అవకాశం ఉంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారి పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. సోమవారం నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలకు సర్వం సిద్ధం చేసింది. సమావేశాల్లో ఎన్నికల హామీల అమలుకు ప్రాధాన్యం ఇస్తూ ఈ నెల 28వ తేదీన 2025-26వార్షిక బడ్జెట్‌ను ఉభయ సభల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. దాదాపు 3 వారాల పాటు బడ్జెట్ సమావేశాలు నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించనున్న నేపథ్యంలో గత ఎనిమిది నెలల్లో ప్రభుత్వం సాధించిన ప్రగతి, అందిస్తున్న సంక్షేమం, 2047 లక్ష్యాలు, ఆర్థిక ఇబ్బందులు తదితర అంశాలపై గవర్నర్ ప్రసంగం ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 28వ తేదీన 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను చట్టసభలకు సమర్పించనున్నారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లుగా బడ్జెట్ రూపకల్పన చేసినట్లు సమాచారం. 15 వృద్ధి సాధనే లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పనపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. కిందటి ఏడాది సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడంతో తొలుత ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను పాత ప్రభుత్వం సభకు సమర్పించింది.

అయిదేళ్ళ తరువాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు, అప్పులు ఇతరత్రా అంశాల కారణంగా మరో నాలుగు నెలల కాలానికి ఓట్ ఆన్ అకౌంట్‌ను సమర్పించింది. రాష్ట్ర నావకు ఒక దిక్సూచిలా నిలిచి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను, అభివృద్ధిని గాడిన పెట్టడంలో ఈ నెల 28న ప్రవేశపెట్టే పూర్తి స్థాయి వార్షిక బడ్జెట్ ఎంతో కీలకం కానుంది. హామీల అమలుకు తగ్గట్టుగా వనరుల సమీకరణ ఇక్కడ కీలకం కానుంది. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఈ అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించింది.

**అసెంబ్లీ సమావేశాలకి వైకాంగ్రెస్ పార్టీ అధినేత జగన్, ఎంఎల్ఎలు,ఎంఎల్‌సిలు**

అసెంబ్లీ సమావేశాలకు మాజీ సిఎం వైఎస్ జగన్ సహా వైకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు. సోమవారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో భేటీ కానున్నారు. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహాలపై జగన్ చర్చించనున్నారు. శాసనసభకు రావాలని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వైకాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాలు ఇచ్చింది.

# పెళ్లిపీటల నుండి... గ్రూప్ 2మెయిన్స్ పరీక్షలకు నూతన వధువు



**తిరుపతి,ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగ అవకాశాల్లో భాగంగా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్2 మెయిన్స్‌పరీక్ష కోసం ఏకంగా ఓ నవ వధువు పెళ్లిమండపం నుండి నేరుగా పరీక్షాకేంద్రానికి వచ్చింది. ఆదివారం తిరుపతిలోని పద్మావతి మహిళ డిగ్రీ కళాశాల సెంటర్‌లో జరిగిన పరీక్షకు హాజరైంది. ఆమె పెళ్లిపీటలపై వరుడు చేతులమీదుగా తాళికట్టించుకుని అక్కడ నుండి నేరుగా పరీక్షా కేంద్రం చేరుకోవడం అటు బందోబస్తు పోలీసులను, ఇటు పరీక్షాకేంద్రం అధికారులను ఆశ్చర్యానికి గురిచేసింది. చిత్తూరు పట్టణానికి చెందిన మమత ఆదివారం ఉదయం మూడుముళ్లు వేయించుకుంది. ఉద్యోగం కోసం రాయాల్సిన పరీక్షకు హాజరయ్యేందుకు తిరుపతికి చేరుకుంది. అక్కడ అధికారులు కూడా ఆమె హాల్ టిక్కెట్ పరిశీలించి పరీక్ష రాసేందుకు పంపారు. ఆమె చిరునవ్వుతోనే అధికారులను పలకరించారు. కాగా తిరుపతి జిల్లాకు సంబంధించి తిరుపతి నగరంలో 13 కేంద్రాల్లో 5,055మంది అభ్యర్థులు హాజరయ్యారు. 746మంది గైర్హాజరయ్యారు. నిబంధనల మేరకు అన్ని పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.



ఆదివారం అపోలో ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న డిప్యూటీ సిఎం పవన్

# నడుము నొప్పికి వైద్యపరీక్షలు చేయించుకున్న పవన్

## నేడు అసెంబ్లీకి హాజరు కానున్న డిప్యూటీ సిఎం

**విజయవాడ,ఫిబ్రవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** నడుము నొప్పితో కొన్నాళ్లుగా ఇబ్బంది పడుతున్న డిప్యూట సిఎం పవన్ కల్యాణ్ వైద్య పరీక్షలు చేయించుకున్నారు? హైదారాబాద్ అపోలో ఆసుపత్రిలో చేరి ప్రత్యేకంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఆయనకు అక్కడ స్కానింగ్, తత్సంబంధిత పరీక్షలు నిర్వహించారు. రిపోర్ట్స్ పరిశీలించిన వైద్యులు పలు సూచనలు చేశారు. మరికొన్ని వైద్య పరీక్షలు అవసరం ఉంది. ఈ నెలాఖరునగానీ, మార్చి మొదటి వారంలోగానీ మిగిలిన వైద్య పరీక్షలు చేయించుకొంటారు. 24వ తేదీ నుంచి మొదలయ్యే బడ్జెట్ సమావేశాలకు పవన్ కల్యాణ్ హాజరవుతారు. పవన్ తీవ్ర నడుము నొప్పితో ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల ఆయనకు కొంత ఉపశమనం కలిగినప్పటికి తిరిగి సమస్య ఇబ్బందికరంగా మారడంతో వైద్య పరీక్షలు చేయించుకున్నారు.దీని వలన తాను ఎన్డీఎ సమావేశాలకు హజరు కాలేక పోతున్నానని ఇటీవల ఢిల్లీలో మీడియా సమావేశంలోను పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.

# అసెంబ్లీ భద్రతకు అత్యంత ప్రాధాన్యం

>> ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తాతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకరు అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ గవర్నర్ గారి ప్రసంగం జరిగే రోజు ఉదయం 9.30 గంటలకు సభ్యులందరూ సభలో హాజరు కావాల్సి ఉంటుందన్నారు. బడ్జెట్ సమావేశాలకు ఎమ్మెల్యేలు, అధికారుల వ్యక్తిగత సహాయకులకు పాసులు జారీ చేయబడవన్నారు. అందువల్ల వారికి ప్రవేశం ఉండదు. సభ్యులు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రిని కలిసే సందర్శకులు, ప్రతినిధులు శాసనసభ ప్రాంగణంలో అనుమతించరన్నారు. వారు ముఖ్యమంత్రిని ఆయన కార్యాలయంలోనే భేటీ కావాలి. శాసనసభ భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పోలీసు శాఖకు సహకరించాలని అందరినీ కోరారు. సమావేశాల సమయంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియా పాయింట్, కొత్తగా నిర్మిస్తున్న క్యాంటీన్‌ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్వయంగా పరిశీలించి తగు సూచనలు చేశారు ఈ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, శాసనసభ కార్యదర్శి జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవం ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కమిటీ చైర్మన్‌గా జాయింట్ కలెక్టర్

>> చారంతో ప్రతిపాదనలు తయారవుతున్నాయి. వాటిలో భూముల బదలాయింపు నిషిద్ధ చట్టం కింద తహసీల్దార్ ఇచ్చే ఉత్తర్వులపై బాధితులు ఆర్డీఓకు అప్పీలు చేస్తున్నారు. ఇక్కడ ఇచ్చే ఆర్డర్లపై జిల్లా కలెక్టర్లకు 3 నెలల్లోగా అప్పీల్ చేయాలి .హైకోర్టు సూచనలు అనుసరించి కలెక్టర్లకు బదులు అప్పీల్ స్వీకరణ బాధ్యతలను జెసిలకు అప్పగించాలి. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిని ఖాళీ చేయించే అధికారాన్ని జిల్లా కలెక్టర్ల నుంచి జెసిలు/ ఆర్డీఓలకు ఇవ్వాలి. వెబ్‌ల్యాండ్‌లో ఉన్న తప్పులను ప్రస్తుత విధానంలో జెసి మాత్రమే సరిదిద్దేందుకు అవకాశం ఉంది. ఈ అధికారాన్ని సబ్-కలెక్టర్ / ఆర్డీఓకు అప్పగించాలి. ప్రజా విజ్ఞప్తులు త్వరగా పరిష్కరించేందుకు వీలుగా ఆయా శాఖల వారీగా కొన్ని మార్పులు రాబోతున్నాయి.

# రైతు సాధికార సంస్థ ఒప్పందం

>> సాయంలో ఏపీని ప్రపంచ అగ్రగామిగా నిలిపేందుకు ఇది సహాయపడుతుందని వ్యవసాయ శాఖ ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ అన్నారు. వ్యవసాయ విస్తరణ బలోపేతంలో భాగంగా ట్రేసబులిటీ సర్టిఫికేట్ తదితర విధానాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రద్ధ చూపిస్తున్నారు. మానవ ఆరోగ్యం ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే ప్రకృతి వ్యవసాయంలో భాగస్వామికావడం సంతోషంగా ఉంది అని పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్ సీఈవో క్రేగ్ కోగోట్ ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సిఇఒ కీత్ అగోడా పెగాసస్ క్యాపిటల్ సలహాదారు జీనా మెక్‌కార్తీ తెలిపారు.

# ప్రజల గొంతును అసెంబ్లీలో వినిపిద్దాం

>> ఉండాన్నారు.. ప్రజల సమస్యలను, ఆకాంక్షలను, ఆశలను, సంక్షేమాన్ని, చట్టసభల్లో వినిపించేలా పార్టీ తరఫున ఎన్నికైన ప్రతి శాసనసభ్యుడు, శాసనమండలి సభ్యులు చర్చల్లో పాల్గొనాలి అన్నారు. ఆదివారం సాయంత్రం తరువాత జనసేన కార్యాలయంలో ఆయన పార్టీ శాసనసభా పక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పవన్ పవన్ కల్యాణ్ పార్టీ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. శాసనసభ సంప్రదాయాన్ని, మర్యాదను కాపాడుతూ హుందాగా ముందుకు వెళ్దామని చెప్పారు. చట్ట సభలలో ఎంత విలువైన చర్చలు జరిగేవో ఒకసారి అందరూ పరిశీలించాలని సూచించారు. ఎప్పటికప్పుడు సమస్యలపై పూర్తి అవగాహన పెంచుకొని చర్చల్లో పాల్గోవాలని సూచించారు. బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి మొదలవుతున్న తరుణంలో జనసేన పార్టీ శాసనసభాపక్ష సమావేశం ఆదివారం సాయంత్రం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగింది. ముందుగా పార్టీ పిఏసి ఛైర్మన్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్వాగత ఉపన్యాసం చేస్తూ.. బడ్జెట్ సమావేశాల్లో పార్టీ విధివిధానాలు అనుసరించి చర్చల్లో బలంగా పాల్గొనాలన్నారు. పవన్ కల్యాణ్ దిశానిర్దేశంలో ముందుకు వెళ్లాలని సూచించారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రిగా పవన్ కల్యాణ్ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అంకిత భావంతో పని చేస్తున్నారు అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం మనందరం కట్టుబడి ఉండాలని తెలిపారు. ఆ స్ఫూర్తి మనం పాల్గొనే చర్చల్లో కనిపించాలి అన్నారు. సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ శాసనసభ్యులు మాట్లాడే ప్రతిపదం ఎంతో ప్రభావవంతమైనదన్నారు.. చట్టసభల్లో మాట్లాడే భాష విషయంలో, వాడే పదాల విషయంలో సభ్యులు జాగ్రత్తగా ఉండాలి. ఏ మాత్రం అభ్యంతరకర పదజాలం వాడవద్దు. హుందా అయిన భాష, గౌరవంతమైన పదాలను నాతో సహా ప్రతి ఒక్కరూ వినియోగించాలి. చట్టసభల్లో మనం మాట్లాడే ప్రతి విషయాన్ని ప్రజలంతా చూస్తున్నారని, వారి ఎదురుగా మనం మాట్లాడుతున్నామనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.గతంలో చట్టసభలో వైకాంగ్రెస్ పార్టీ దిగజారుడు భాష వాడింది. ఆ తరహా భాష వద్దు. ఆ పార్టీవి బురద రాజకీయాలన్నారు. ఆ పార్టీ ప్రభుత్వ హయాంలో అసెంబ్లీలో వైకాంగ్రెస్ ప్రజాప్రతినిధులు అప్పట్లో వాడిన భాష, వ్యవహరించిన విధానం ప్రజలంతా గమనించారు. వారు పూర్తిగా బురదలో కూరుకుపోయారు. వారి బురద మనకు అంటించాలని చూస్తారు. వారు రెచ్చగొట్టినా రెచ్చిపోకుండా హుందాగా వ్యవహరించాలన్నారు. వైకాంగ్రెస్ ప్రజాప్రతినిధులు బూతులు, అసభ్య పదజాలంతో ఈ బడ్జెట్ సమావేశాల్లో రెచ్చగొట్టినా సంయమనం పాటించండి. వావాళ్లు దిగజారుడు వ్యాఖ్యలు చేసినా పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. వారు ఏదో అన్నారని మీరు దిగజారి ఇష్టానుసారం భాషను వాడొద్దు. స్పందించే సందర్భంలో హుందాగా సమాధానం ఇవ్వండి. చట్టసభల్లో మాట్లాడే ప్రతి మాటను జనసేన ప్రజాప్రతినిధులు ఆచితూచి వాడాలి. మనలో ఎక్కువ మంది, నాతో సహా తొలిసారి ఎన్నికైనవారుఉన్నారు. భాషవిషయంలో ఎంత జాగ్రత్తగా ఉండాలో నాదెండ్ల మనోహర్ కొణతాల రామకృష్ణ, మండలి బుద్ధ ప్రసాద్. పిడుగు హరిప్రసాద్‌లు ఎప్పటికప్పుడు మన సభ్యులకు చెప్పాలన్నారు.

# టన్నెల్‌లో..టెన్షన్

>>ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలతో పాటు నేవీ బృందాలను కూడా సంప్రదించారు. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్బీసీ) సొరంగ మార్గంలో పైకప్పు కూలిన ఘటనలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు ఆపరేటర్లు, నలుగురు కార్మికులు టన్నెల్లో చిక్కుకున్న విషయం తెలిసిందే. వారిని కాపాడేందుకు ఎన్డీఆర్‌ఎఫ్, సైనిక బృందాలు లోపలికి వెళ్లాయి. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. సహాయక చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్డీఆర్‌ఎఫ్, సైనిక బృందాలతో పాటు మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా లోకో ట్రైన్‌లో సొరంగంలోకి వెళ్లారు. సొరంగం లోపలికి ఆక్సిజన్ పంపుతున్నామని, వాటర్ తోడేసే పనులు నిరంతరం సాగుతున్నాయని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. రెస్క్యూ టీమ్‌లు రాత్రి నుంచి అక్కడే పని చేస్తున్నాయని చెప్పారు. కూలిన మట్టి, నీరు చేరడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోందని, వాటిని తొలగించే పనిలో సహాయక బృందాలు శ్రమిస్తున్నాయని మంత్రి జూపల్లి ఇప్పటికే టన్నెల్ బోర్ మిషన్ (టిబిఎం) వరకూ సహాయక బృందాలు చేరుకున్నాయని, కార్మికులను రక్షిస్తామని మంత్రి జూపల్లి ధీమా వ్యక్తం చేశారు.

**రంగంలోకి 322 మంది ప్రత్యేక బృందాలు..**

ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో 13వ కిలోమీటర్ వద్ద నీరు, మట్టి నీరు పెద్ద ఎత్తున పేర్కొన్నట్లు అధికారులు గుర్తించారు. సుమారు 12 మీటర్ల వ్యాసార్థంలో 200 మీటర్ల పొడవున మట్టి పేరుపై ఉన్నట్లు అంచనా వేశారు. శనివారం రాత్రి లోపలికి వెళ్లిన సిబ్బంది పరిస్థితినే ఉన్నతాధికారులకు వివరించారు. దీంతో ఆదివారం ఉదయం సామాగ్రితో పాటు రెస్క్యూ సిబ్బంది కూడా టన్నెల్లోకి వెళ్లారు. సుమారు 11 కిలోమీటర్ల వరకు లోకో ట్రైన్‌లో వెళ్లిన ఎన్డీఏ ఆర్‌ఎఫ్ బృందాలు అక్కడి నుంచి మూడు అడుగుల నీటిలో ముందుకు సాగారు. టన్నెల్లో బోరింగ్ మిషన్ వద్దకు చేరుకుని బోరింగ్ మిషన్ కొంత దెబ్బతిన్నదని రెండు వైపులా పూర్తిగా బురద మట్టి నిండిపోయి ఉన్నట్లు అధికారులు తెలియపరిచారు. సహాయక చర్యల్లో మొత్తం 332 మంది అధికారులు రెస్క్యూ బృందం లోపలికి వెళ్లారు. అందులో 130 మంది ఎన్‌డిఆర్‌ఎఫ్ 24 మంది హైడ్రాస్ సిబ్బంది 24 మంది ఆర్మీ బృందం 24 మంది సింగరేణి క్యాలరీస్ రెస్క్యూ టీమ్ 120 మంది ఎన్డిఆర్‌ఎఫ్ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు. సొరంగంలో 14వ కిలోమీటర్ వద్ద పైకప్పు కూలడంతో బృందాలు సుమారు పదమూడున్నర కిలోమీటర్ల వరకు వెళ్లగలిగారు.

**7గంటలు సొరంగంలోనే మంత్రి జూపల్లి..**

ఎస్ఎల్బీసీ సొరంగంలోకి ఎన్డీఆర్‌ఎఫ్, రెస్క్యూ బృందాలతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు వెళ్లారు. ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్, సైనిక బృందాలతో కలిసి లోకో ట్రైన్‌లో టన్నెల్‌లోకి వెళ్లి సాయంత్రం వరకు టన్నెల్‌లోనే పరిస్థితిని సమీక్షించారు. మధ్యాహ్నం 1 గంట నుంచి ఆరు గంటలుగా సొరంగంలోనే ఉన్నారు. ప్రమాద స్థలం దగ్గర నుంచి ఇంజనీరింగ్ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులతో ఇంటర్ కాం ఫోన్ లో మాట్లాడారు. స్వయంగా సహాయక చర్యల్లో పాలుపంచుకున్నారు. సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు లోపల జరుగుతున్న పనులను మంత్రి దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రమాదం జరిగిన తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంజనీరింగ్, సహాయక బృందాలకు మంత్రి దిశానిర్దేశం చేశారు. బయట నుంచి ప్రమాదస్థలికి సొరంగంలో మధ్య దూరం 13.5 కి.మీ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పర్యవేక్షించిన రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంట వద్ద ఎస్ఎల్బిసి వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించిన రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# ఇక వేగంగా ఓఆర్ఆర్ పనులు

>> సంబంధించిన యజమానులకు ఆన్‌లైన్ ద్వారా చెల్లిస్తారు. తర్వాత భూములను సంబంధిత జెసిలు తమ ఆధీనంలోకి తీసుకొని, ఎన్‌హెచ్‌ఎఐ పేరిట మ్యుటేషన్ చేస్తారు. భూసేకరణ ప్రక్రియ జరుగుతుండగానే డిపిఆర్ సిద్ధం చేస్తూ, మరోవైపు వివిధ అనుమతులను ఎన్‌హెచ్‌ఏఐ ఇంజినీర్లు తీసుకోనున్నారు. ఓఆర్ఆర్ ఎలైన్‌మెంట్‌కు 500 మీటర్ల పరిధిలో భూ వినియోగ మార్పిడి, భూముల క్రయవిక్రయాలను స్తంభింపజేయాలని కమిటీ రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది. లేకపోతే భూసేకరణ వ్యయం పెరిగిపోయే అవకాశం ఉందని పేర్కొంది. ఓఆర్ఆర్‌కు ఇరువైపులా సర్వీస్ రోడ్లు నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించగా దీనిపైనా ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీలో చర్చించారు. ఓఆర్ఆర్‌ల నిర్మాణంలో ఎక్కడా సర్వీస్ రోడ్లు నిర్మించట్లేదని, అయితే రింగ్‌రోడ్‌కు లోపలివైపు మాత్రమే సర్వీస్ రోడ్ల నిర్మాణానికి పరిశీలించాలని కమిటీ సూచించింది. ఓఆర్ఆర్ నిర్మాణానికి 150 మీటర్ల వెడల్పుతో భూసేకరణ చేయాలని రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదించింది. భవిష్యత్‌లో ఓఆర్ఆర్ వెంబడి రైల్వేలైన్ నిర్మాణం, ఇతరత్రా వాటికి భూమి అవసరమని పేర్కొంది. 6 వరుసల రోడ్డుకి 70 మీటర్ల వెడల్పుతో భూసేకరణ సరిపోతుందని, భవిష్యత్తులో 8 వరుసల విస్తరణకూ వీలుంటుందని కమిటీ తెలిపింది. జాతీయ రహదారుల చట్టం1956 ప్రకారం భూసేకరణ చేయనున్నందున, ఇతర అవసరాలకు ఆ భూమిని వినియోగించకూడదని పేర్కొంది. రాష్ట్రప్రభుత్వం రైల్వేశాఖతో సంప్రదించి అదనపు భూసేకరణపై దృష్టి పెట్టొచ్చని సూచించింది.



ఆదివారం దుబాయ్ స్టేడియంలో మంత్రి నారా లోకేష్

# భారత్ జట్టును అభినందించిన మంత్రి లోకేష్

**గుంటూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** దుబాయ్‌లోని ఇంటర్‌నేషల్ క్రికేట్‌స్టేడియంలో ఆదివారం జరిగిన పాకిస్తాన్, ఇండియా క్రికేట్ మ్యాచ్‌ను విక్షించేందుకు వెళ్లినన రాష్ట్రవిద్యా, ఐట శాఖమంత్రి నారా లోకేష్ పలువురు ప్రముఖులు కలిసారు.పాకిస్తాన్‌పై ఘనవిజయం సాధించిన ఇండియాటీమ్ సభ్యులను అభినందిచారు.ఇండియా బౌలింగ్, బ్యాటింగ్‌లో ప్రత్యర్థిజట్టు పాకిస్తాన్‌ను కట్టడి చేసి చరిత్ర సృష్టించిందన్నారు. చాంపియన్‌ట్రోఫిలో భారత్ విజయం సాధించిన సందర్భంగా మంత్రి నారాలోకేష్ ఐసిసిఛైర్మన్ జైషాతో పలు అంశాలు చర్చించారు

## వారం - వర్జ్యం

తేది : 24-02-2025, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
ఏకాదశి మ.1.46
పూర్వాషాఢ సా.6.58
వర్జ్యం రా.2.49-4.23
దు.మ.12.52-1.39, 2) మ.3.13-4.00
శుభసమయం: ఉ.5.30-6.40
సా.5.00-6.00
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. ఉద్యోగాలలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**వృషభం :** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఖర్చులు పెరుగుతాయి.

**మిథునం:** దూరప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. చోర భయం, విలువైన వస్తువులు జాగ్రత్త.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. బయటా అనుకూలం.

**సింహం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. విలువైన వస్తువులు జాగ్రత్త.

**కన్య :** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. అనుకోని ఖర్చులు ఎదురైన అధిగమిస్తారు.

**తుల :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం సంతోషం కలుగుతుంది. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**మకరం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. రుణబాధలు తప్పవు. వాహనసౌఖ్యం.

**కుంభం:** రుణబాధలు ఎదురై చికాకులు పెడతాయి. ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**మీనం :** పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఉద్యోగాలలో స్వల్ప మార్పులు ఉంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# యువ విద్యార్థులను స్పేస్ వైపు నడిపించడమే యువికా లక్ష్యం

**ఇస్రో విస్తృతంగా దేశ వ్యాప్త ప్రచారం**

**నేటి నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు**

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాం యువికాపై ఇస్రో విస్తృత ప్రచారం చేస్తోంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చేపట్టిన ఈ కార్యక్రమంలో ఈ ఏడాది జనవరి 1 నాటికి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులను యువికా కోసం ఆహ్వానిస్తోంది. పాఠశాల పిల్లలను అంతరిక్ష విజ్ఞానం వైపు మళ్లించడానికి యువికా ఒక అవకాశం కల్పిస్తోంది. ప్రాథమిక జ్ఞానాన్ని అందించినప్పుడే యువ విద్యార్థులకు అభివృద్ధి చెందుతున్న అంతరిక్ష పరిజ్ఞానం గురించి తెలుసుకునే అవకాశం ఉంటుందని ఇస్రో శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం వలన మరింతమంది విద్యార్థులను సైన్స్ టెక్నాలజీ, ఇంజినీరింగ్ మరియు మేథమ్యాటిక్స్ ఆధారిత పరిశోధన కొన సాగించేలా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రోత్సహిస్తోంది. ఈ కార్యక్రమానికి సంబంధించి ఇస్రో విడుదల చేసిన ప్రకటనలో ఫిబ్రవరి 24న రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుంది. మార్చి 23తో రిజిస్ట్రేషన్ ముగిసిన తర్వాత ఏప్రిల్ 7న మొదటి ఎంపిక జాబితా విడుదలవుతుంది. మే 18న సంబంధిత ఇస్రో కేంద్రాల్లో ఎంపిక చేయబడిన విద్యార్థులచే విద్యార్థి రిజిస్టర్డ్ ఈమెయిల్ ద్వారా తెలియజేస్తారు. అసలుసిసలైన యువికా కార్యక్రమం మే 19న మొదలై 30 వరకు కొనసాగుతుంది. మే 31న సంబంధిత కేంద్రం నుంచి ఎంపిక చేయబడిన విద్యార్థులకు పంపించే ప్రక్రియ జరుగుతుంది. యువికా 2025లో పాల్గొనే వారి ఎంపిక పరిమితుల ఆధారంగా నిర్వహిస్తారు. 8వ తరగతి పరీక్షల్లో 50 శాతం మార్కులు, ఆన్‌లైన్ క్విజ్‌లలో 10 శాతం పనితీరు కనబరచాల్సి ఉంటుంది. సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనడం గత మూడేళ్లలో జిల్లా, రాష్ట్రం, అంతకంటే ఎక్కువస్థాయిలో 1 నుంచి 3 ర్యాంకులు సాధించి ఉండాలి. గత మూడేళ్లలో స్కౌట్ మరియు గైడ్స్, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ సభ్యులకు కూడా 5 శాతం అవకాశం ఉంటుంది. 15 శాతం పంచాయతీల ప్రాంతంలో ఉన్న గ్రామీణ పాఠశాలలో చదువుకున్న వారికి అవకాశం కల్పిస్తున్నారు. ప్రతి రాష్ట్రం నుంచి కనీస భాగస్వామ్యం ఉండాలని ఇస్రో భావిస్తోంది. దేశంలోని ఇస్రో ఏడు కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శనివారం ఇస్రో అధికారులు పేర్కొన్నారు. అందులో డెహ్రాడూన్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ (ఐఐఆర్ఎస్), తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి), శ్రీహరికోటలోని సతీష్‌థవన్ స్పేస్ సెంటర్ (ఎస్‌డిఎస్‌సి), బెంగళూరులోని యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్ (యుఆర్ఎస్‌సి), అహ్మదాబాద్‌లోని స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ఎస్ఎసి), హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సి), షిల్లాంగ్‌లోని నార్త్ ఈస్టర్న్ స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ఎన్ఇఎస్ఎసి) లలో యువికా విద్యార్థుల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఇస్రో ఈ విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గలవారు వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని, తమ పరిమితులకు లోబడి విద్యార్థులను ఎంపిక చేస్తామని తెలిపారు.




యువికా కార్యక్రమంపై ఇస్రో రూపొందించిన చిత్రం

## సిఎం చంద్రబాబు సిపిఆర్వోగా ఆలూరి రమేష్



**విజయవాడ. ఫిబ్రవరి23,ప్రభాత వార్తప్రతినిధి:** ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తన వద్ద 4 ఏళ్లుగా పిఆర్వోగా పనిచేస్తున్న జర్నలిస్టు ఆలూరి రమేష్ తనకు చీఫ్ పిఆర్వోగా ఖరారు చేసినట్లు సమాచారం.ఆ మేరకు ఉత్తర్వులు జారీ కానున్నట్లు సీఎంవో వర్గాల సమాచారం. రమేష్ ప్రస్తుతం చంద్రబాబు వద్ద మీడియా వ్యవహారాలు చూస్తున్నారు. అయితే ఇకపై సిపిఆర్వో ఉత్తర్వుల ద్వారా అధికారంగా పనిచేయనున్నారు. 2002 ఒక దిన పత్రిక జర్నలిజం స్కూల్ తొలి బ్యాచ్ ద్వారా రమేష్ మీడియాలోకి వచ్చారు. ఆ పత్రిక రీ ఓపెన్ సమయంలో విజయవాడ ఆఫీస్‌లో ట్రైనీ సబ్‌ఎడిటర్‌గా జాయిన్ అయ్యారు. తరువాత గుంటూరు, హైదరాబాద్‌లో రిపోర్టర్‌గా పనిచేశారు. రాష్ట్ర విభజన తరువాత 2015లో విజయవాడ వచ్చిన ఆయన నాలుగేళ్లక్రితం చంద్రబాబు వద్ద పిఆర్వోగా చేరారు. చంద్రబాబు సిఎం అయిన తరువాత తొలి రోజు నుంచి ముఖ్యమంత్రి మీడియా వ్యవహారాలను రమేష్ చూసారు. కూటమి ప్రభుత్వంలోకి తీసుకునేందుకు చంద్రబాబు నిర్ణయించారు. ఈ మేరకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారన్నది సీఎంఓవర్గాల సమాచారం. రెండు మూడురోజుల్లో ఉత్తర్వులు వస్తాయని సమాచారం.

## రైల్వేలో కొనసాగుతున్న సిబిఐ దాడులు

**ముగ్గురు రైల్వే సిబ్బంది,నకిలీ అభ్యర్థి సహా పలువురిపై కేసు నమోదు**

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** కేంద్ర అవినీతి నిరోధక సంస్థ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(సిబిఐ) అవినీతిపై ఎప్పటికప్పుడు తన పంజా విసురుతుంది. దాడుల పరంపరలో కొనసాగింపుగా మొన్న గుంతకల్లు,విశాఖపట్నం, నిన్న వడోదర,నేడు జాబల్ పూర్ రైల్వే డివిజన్‌లలో అవినీతి/అక్రమాలకు సంబంధించిన ఆరోపణలపై డిఆర్ఎంలు,పలువురు అధికారులతో సహా క్షేత్రస్థాయి సిబ్బంది సైతం సిబిఐ వలలో చిక్కుకొని బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. తాజాగా వెస్ట్ సెంట్రల్ రైల్వే రాజస్థాన్‌లోని కోటలో పనిచేస్తున్న గూడ్స్ ట్రైన్ మేనేజర్,సిడబ్ల్యుఎం కార్యాలయంలో టెక్నీషియన్-02,రైల్వే విద్యుత్ టిఆర్‌డి విభాగంలో సహాయకుడిగా(కళాసీ హెల్పర్)గా పని చేస్తున్న సిబ్బందితో పాటు మోసపూరిత మార్గాల ద్వారా రైల్వే డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగంలో చేరేందుకు మధ్యవర్తుల ద్వారా రూ.15లక్షలు చెల్లించి నకిలీ అభ్యర్థితో పరీక్ష వ్రాయిస్తున్నారన్న ఆరోపణలు, ఫిర్యాదులు రావడంతో రంగప్రవేశం చేసిన సిబిఐ ఒఅభ్యర్థికి బదులు నకిలీ అభ్యర్థి పరీక్షకు హాజరు కావడాన్ని గుర్తించి రైల్వే రిక్రూట్‌మెంట్ నిర్వహించిన ఈ వ్రాతపరీక్ష మొత్తం వ్యవహారంలో పరీక్ష వ్రాసిన నకిలీ అభ్యర్థిఫోటోలు, కీలకమైన పత్రాలు స్వాధీనం చేసుకోవడంతో పాటు అతని వేలుముద్రలను సేకరించి కేసు నమోదు చేసుకుని విచారణ ముమ్మరం చేసింది. విచారణలో భాగంగా రాజస్థాన్‌లోని కోట, సవాయి మధోపూర్ జిల్లాలోని నిందితుల నివాసాల్లో సోదాలు నిర్వహిస్తుంది.

## రైతాంగాన్ని ఏడిపిస్తోన్న ఎర్రబంగారం: వైఎస్ షర్మిల

**ౖవిజయవాడ.ఫిబ్రవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రైతాంగాన్ని ఎర్రబంగారం ఏడిపిస్తోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. మిర్చిపంట నష్టాల ఘాటుకు రైతన్న ఉక్కి రిబిక్కిరి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడికి పెట్టిన పైసలు రాక రైతు కన్నీళ్లు పెడుతున్నారని చెప్పారు. క్వింటాకు రూ. 15 వేలనష్టంతో అమ్ముకుంటుంటే అండగా నిల వాల్సిన కూటమి ప్రభుత్వం మిర్చి రైతుల కళ్ల లో కారంకొడుతుందని ఆరోపించారు. ఆదివారం విజయవాడలోని కాంగ్రెస్‌కార్యాలయం నుంచి షర్మిలమీడియాకు ఒక ప్రకటనవిడుదల చేసారు.మిర్చి రైతులకు రూ.11 వేల మద్దతు ధర ఇచ్చి ఉద్ధరించినట్లు .. కూటమి ప్రభుత్వం గప్పాలు కొడుతుందని వైఎస్ షర్మిల ఆరోపించారు.

# నేటి నుంచి వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** రానున్న వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ నేటి నుంచి వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 08583 వేసవి ప్రత్యేక రైలు ఈ నెల 24,మార్చి 3,10,17,24,31,ఏప్రిల్ 7,14,21,28వ తేదీల్లో ప్రతి సోమవారాల్లో విశాఖపట్నం నుంచి సాయంత్రం 7-10గంటలకు బయలుదేరి,దువ్వాడ 7-48/50, అనకాపల్లి 7-55/56,యలమంచిలి రాత్రి 8-10/12,అన్నవరం 8-39/40, సామర్లకోట 9-04/05,రాజమండ్రి 9-53/55, తాడేపల్లిగూడెం 10-29/30, ఏలూరు 11-08/10, విజయవాడ అర్ధరాత్రి 12-50/1-00,తెనాలి 1-28/30, చీరాల 2-08/10, ఒంగోలు 2-53/55, నెల్లూరు 4-03/05,గూడూరు 5-35/37, శ్రీకాళహస్తి 6-28/30,రేణిగుంట 6-58/7-00,తిరుపతికి మంగళవారం ఉదయం 9-15గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08584 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 25,మార్చి 4,11,18,25,ఏప్రిల్ 1,8,15,22,29వ తేదీల్లో ప్రతి మంగళవారాల్లో రాత్రి 9-55గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి,రేణిగుంట 10-13/15, శ్రీకాళహస్తి 10-35/36,గూడూరు 11-23/25,నెల్లూరు 11-53/55, ఒంగోలు 1-23/25,చీరాల 1-59/2-00, తెనాలి 2-48/50,విజయవాడ తెల్లవారుజామున 3-10/20,ఏలూరు 4-28/30, తాడేపల్లి గూడెం 5-04/05, రాజమండ్రి 5-43/45,సామర్లకోట 6-28/30, అన్నవరం 6-53/55,యలమంచిలి 7-38/40 ,అనకాపల్లి 8-28/30,దువ్వాడ 9-38/40, విశాఖపట్నంకు బుధవారం ఉదయం 10-15 గంటలకు చేరుకుంటుంది.

## బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటాం:పేరం శివనాగేశ్వరరావు గౌడ్



**విజయవాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాలకు తాము అండగా వుంటామని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా నేషనల్ సెక్రటరీ పేరం శివనాగేశ్వరరావు గౌడ్ అన్నారు. ఆదివారం విజయవాడ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ నిరంతరం ప్రజల్లో తిరుగుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళతామన్నారు. రామిశెట్టి రమేష్‌ను ఆర్‌పిఐ (అథవాలే) ఏపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, పలువురు కార్యకర్తలకు అనేక గౌరవ పదువుల్లో నియమిస్తూ కేంద్రమంత్రి రామదాస్ అథవాలే జారీ చేసిన నియామక పత్రాలను పేరం నాగేశ్వరరావు వారికి అందించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభాకర్‌బాబుపై క్రమశిక్షణ చర్యలు



**విజయవాడ,ఫిబ్రవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల డీఎస్పీగా పనిచేసిన టిటి ప్రభాకర్ బాబు పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రమశిక్షణా చర్యలకు ఉత్తర్వులు జారీ చేసింది. 2019 ఆగష్టు నుండి 2020 నవంబర్ వరకు తిరుమల డీఎస్పీగా సేవలందించిన ప్రభాకర్ బాబు, తన విధుల్లో అనేక వివాదాస్పద చర్యలకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. ప్రభాకర్ బాబు, తిరుమలలోని కాటేజీల మధ్య తనకు కేటాయించిన వసతిగృహంలో కోడి పుంజులను పెంచినట్లు గుర్తించారు. ఈ కోడి పుంజుల అరుపులు మరియు విసర్జితాలతో భక్తులకు ఇబ్బందులు కలగడంతో, ఆయనపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అదనంగా, కోళ్ళకు స్నానాలు చేయించి, దాణా పెట్టేందుకు కానిస్టేబుళ్లను వినియోగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. పాల బిల్లు అడిగినందుకు వాహనంపై 2 వేల జరిమానా విధించారు. తన నివాసానికి పాలు సరఫరా చేసే వ్యక్తికి 9 నెలల పాటు బిల్లు చెల్లించకపోవడం, అడిగి నందుకు అతని వాహనంపై 2,000 రూపాయల జరిమానా వేయించడం వంటి చర్యలు కూడా ఆయనపై ఆరోపణలుగా ఉన్నాయి. కానిస్టేబుళ్లతో కోళ్లకు దాణా చేయించినట్టు ఆరోపణ ఉంది. హోం గార్డుపై అక్రమ కేసు పెట్టారని ప్రభాకర్ పై ఆరోపణలు ఉన్నాయి. 15 రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశం.

## ఖజానా శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి

**అప్టస జిల్లా అధ్యక్షులు కాకాని నాగేశ్వరరావు**

**విజయవాడ,ఫిబ్రవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** అపరిష్కృతంగా ఉన్న ఖజానా విభాగం ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ అండ్ ఎకౌంట్స్ సర్వీస్ అసోసియేషన్ (అప్టస)ఎన్టీఆర్ జిల్లా సంఘ నూతన కార్యవర్గం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని ఆ సంఘ నూతన అధ్యక్షులు కాకాని నాగేశ్వ రరావు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఖజానా శాఖ ఉద్యోగుల సం ఘం ఎన్నికలు ఆదివారం గవర్నర్ పేట లోని ఖజానా శాఖ కార్యాలయంలో ఎన్నికల అధికారి షేక్ హసీనా బేగం నిర్వహించారు. జిల్లా కార్య వర్గంలోని 11 పదవులు ఒక్కొక్క పదవికి ఒక్కొక్కరే నామినేషన్ దాఖలు చేసినందున కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు ఆమె తెలిపారు.



అప్టస ఎన్టీఆర్ జిల్లా నూతన కార్యవర్గం

## ఆనందోత్సాహాల మధ్య పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




రైల్వే ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల 1998-99బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఏకైక దక్షిణ మధ్య రైల్వే ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఆనందోత్సహాల మధ్య ఘనంగా జరిగింది. స్థానిక రైల్వే ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 1998-99విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు, 26సం॥లకు తమకు క్రమశిక్షణ, విద్యాబుద్ధులు నేర్పి తమ ఉన్నతికి మూల కారకులైన నాటి,నేటి ప్రధానోపాధ్యాయులు కంథారే, మధుసూధనరావు,నాటి ఉపాధ్యాయ బృందం రాజారెడ్డి,రమణరావు, రవీంద్రనాథ్, మొహమ్మద్ రఫీక్,సాదిక్,సుధాకర్,సునీల పాల్, గజేంద్రబాబు,సాయిలను భక్తిభావంతో ఘనంగా సత్కరించి ఆశీస్సులు పొందారు. అల నాటి తమ చిన్ననాటి స్నేహితులను కలుసుకొని అలనాటి తమ తీపి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పాఠశాలలో ప్రధానోపాధ్యా యులుగా పనిచేసిన కంథారే హాయంలో పాఠశాలలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం మెరుగ్గా ఉండేదని విద్యార్థులు హర్షధ్వానాల మధ్య వెల్లడించారు. అనంతరం ఆయన రైల్వే జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్‌గా రావడం ఆధ్వర్యంలోనే తాము ఇంటర్మీడియట్ పూర్తిగావించా మన్నామని పలువురు విద్యార్థులు గుర్తు చేసు కున్నారు.

## బిసిలకు రు.20వేలకోట్లు కేటాయించాలి

**విజయవాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఆంధ్ర ప్రదేశ్‌లో బిసిలకు రాష్ట్రప్రభుత్వం రు.20వేల కోట్లు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి సంఘం అధ్యక్షుడు డా ఎన్ మారేష్ డిమాండ్ చేశారు. విజయవాడలో బిసి సంఘ రాష్ట్ర కార్యా లయంలో ఆదివారం జరిగిన బిసి కుల సం ఘాల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ప్రసంగిస్తూ అసెంబ్లీ బడ్జెట్లో రు.20 వేలకోట్లు కేటాయించడంతో పాటు బ్యాంకులతో సంబంధం లేకుండా రుణాలివ్వాలని, రాష్ట్ర వ్యాప్తంగా బిసి గురుకులాల సం ఖ్యను 200కు పెంచాలని, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, బిసిలకు చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహ మందించాలని డిమాండ్ చేశారు. బిసి కులవృ త్తులను ఆదు కోటానికి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని, బిసి మహిళలకు స్వయంఉపాధి రుణాలివ్వాలని, విశ్వవిద్యాల యాల్లో పరిశోధక విద్యార్థులకు రీసెర్చ్‌ఫెలోషిప్ అందించాలని కోరారు. కార్యక్ర మంలో పలువురు బిసి సంఘాల నేతలు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం



## నాలాయిర దివ్యప్రబంధ గోష్టి గానంతో అనంతాళ్వారు అవతారమహోత్సవం

**తిరుమల, ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** వైష్ణవ భక్తాగ్రేసురుడు, ఆళ్వారులలో ప్రముఖుడు అనంతాళ్వారు 971వ అవతారోత్సవం తిరుమలలోని అనంతాళ్వారుతోటలో ఆదివారం ఘనంగా జరిగింది. అనంతాళ్వారు వంశీకులు నాలాయిర దివ్యప్రబంధ గోష్టిగానం నిర్వహించారు. పెద్ద జీయర్‌స్వామి అనుగ్రహభాషణం చేశారు. టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టుద్వారా 108 వైష్ణవ దివ్యదేశాల నుండి ప్రముఖులను ఆహ్వానించి తమ ఉపన్యాసాల ద్వారా అనంతా ళ్వార్ వైభవాన్ని అత్యంత అద్భుతంగా తెలియజేశారు.

అనంతరం తిరుమల విశిష్టత, గునపం ప్రాధాన్యత వివరాలు వివరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు, అనంతా ళ్వార్ వంశస్తులు వేంకటేకృష్ణస్వామి, భరద్వాజస్వామి జీయర్లు పాల్గొన్నారు.

## అధికార నందిపై సోమస్కందమూర్తి



**తిరుమల, ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆదివారం రాత్రి అధికారనంది వాహనంపై సోమస్కంధమూర్తిగా కపిలేశ్వరుడు భక్తులకు అభయమిచ్చాడు. కపిలేశ్వరస్వామి వాహనసేవలలో అధికారనంది వాహనం ప్రముఖం. ఈ అధికార నందికి కైలానంది అని పేరు. కైలాసంలో మెడలో మువ్వలదండలతో, కాళ్ళకు గజ్జెలతో,భక్తులకు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. ఉదయం బ్రహ్మోత్సవాల్లో సోమస్కంధమూర్తిగా కామాక్షి అమ్మవారితో కలసి తిరుచ్చివాహనంపై ఊరేగారు. ఉదయం నిత్యకైంకార్యలు పూర్తిచేసుకున్న తరువాత స్వామివారు ఆలయ పురవీధుల్లో ఊరేగడంతో భక్తులు కర్పూర హారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం సోమస్కంధమూర్తి, కామాక్షి అమ్మవారికి వేడుకగా విశేష స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఈ వాహనసేవలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## శ్రీవారి సన్నిధిలో సేవకుడిగా పనిచేయడం అదృష్టం

**టిటిడి బోర్డు ఎక్స్‌అఫిషియో సభ్యుడిగా వినయ్‌చంద్ ప్రమాణం**

**తిరుమల, ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి భక్తులకు సేవకుడిగా సేవచేసే అవకాశం కలగడం తన అదృష్టంగా భావి స్తున్నట్లు రాష్ట్రదేవాదాయశాఖ కార్యదర్శి,టిటిడి బోర్డు ఎక్స్‌అఫిషియో సభ్యుడు వాడరేవు వినయ్‌చంద్ తెలిపారు. ఎక్స్‌అఫిషియోసభ్యుడుగా నియమితులైన ఆయన ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం ఆలయంలోనికి చేరుకున్న వినయ్‌చంద్ చేత టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రమాణస్వీకారం చేయించారు. లక్షలాదిమంది భక్తులకు సేవలందించే విషయంలో టిటిడి పాలకమండలి, అధికారులతో కలసి పనిచేస్తానన్నారు. ఆలయంలో ఉదయం ప్రమాణం చేసిన వినయ్‌చంద్ అనంతరం కుటుంబసమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు. ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆయనకు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఒలు భాస్కర్,ప్రశాంతి, విఎస్ఒ సురేంద్ర పాల్గొన్నారు.

## సీమలో నేటి నుంచి రైలు మార్గం పనులు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** రాయలసీమలోని నైరుతి రైల్వే బెంగళూరు డివిజన్‌లో జరుగుతున్న రైలు మార్గం పనుల కారణంగా బెంగళూరు- గుంతకల్లు- బెంగళూరు ప్రధాన రైలు మార్గానికి అంతరాయం ఏర్పడింది. నైరుతి రైల్వే బెంగళూరు రైల్వే డివిజన్‌లోని యలహంక-ధర్మవరం సెక్షన్,పెనుకొండ- మక్కాజీపల్లి స్టేషన్ల మధ్య 15కి.మీలలో యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన రెండో దశ ప్రీ-నాన్ ఇంటర్ లాకింగ్,ఇంటర్ లాకింగ్ సాంకేతిక పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే రైలు సర్వీసుల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. దీంతో గుంతకల్లు- హిందూపురం-గుంతకల్లు మధ్య తిరిగే నెం బర్77213/14 డెమో పాసింజర్ రైలు సర్వీ సులను ఈ నెల 25నుంచి 27వరకు మూడు రోజుల పాటు రద్దు చేయగా బెంగళూరు- ధర్మవరం-బెంగళూరు మధ్య తిరిగే నెంబర్06595/96 ప్రత్యేక మెమో పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 15నుంచి 18వరకు నాలుగురోజుల పాటు హిందూపురం- ధర్మవరంల మధ్య పాక్షికంగా రద్దు

**శ్రీ నందేశ్వరస్వామి దేవాలయం**

బండినారవ (గ్రా), పోరుమామిళ్ల (మం), కడప జిల్లా.

e-Procurement Tender
NIT NO.P/COE/136/2024-6,
Dt.28/01/2025

దేవాలయ పునఃనిర్మాణము చేయుట కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement. gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

ఇట్లు
ధర్మకర్త

pnb Housing Finance Limited Ghar Ki Baat

**అనుబంధం-IV-A- ఇ-వేలం- స్థిరాస్తి/లు యొక్క బహిరంగ అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ద్వారా చదువబడు రూల్ 8(6) నిర్దేశిత ఇ-వేలం-స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన

సమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22, K.G. మార్గ్, న్యూఢిల్లీ-110001, ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com.

బ్రాంచి కార్యాలయం : ప్లాట్ నెం. 39-3, 2వ అంతస్తు, MG రోడ్, కళాంజలి షోరూమ్ దగ్గర, విజయవాడ-520010, బ్రాంచి కార్యాలయం : జిబి ప్లేస్, 31-4-363, 1వ అంతస్తు, అరండల్‌పేట్, 4వ లేన్, గుంటూరు-522002

| రుణం నెం. రుణగ్రహీత పేరు/ సహ-రుణగ్రహీత / హామీదారు /చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ చేయబడ్డ మొత్తం & తేది (B) | స్వాధీనత తరహా (C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరములు (D) | రిజర్వు ధర (RP) (E) | EMD (RP యొక్క 10%)(F) | బిడ్ సమర్పణకు చివరి తేది (G) | బిడ్ ఇంక్రిమెంట్ రేట్ (H) | ఇన్‌స్పెక్షన్ తేది మరియు సమయం (I) | వేలం తేది మరియు సమయం (J) | తెలియని అభ్యంతరాలు/ క్లెయిములు ఉన్నట్లయితే (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/VJWD/1218/627390 బానావతు అశోక్ కుమార్/ బానావతు ప్రీతి B.O: విజయవాడ | రూ. 36,90,904.13 & 24-04-2023 | భౌతికం | ఇండియా, ఆంధ్రప్రదేశ్ 522001, గుంటూరు, విఘ్నేశ్వర టవర్స్, ఫ్లాట్ నం. GF1. | రూ. 21,49,000 | రూ. 2,14,900 | 11.03.2025 | రూ. 10,000 | 04.03.2025 ఉ.10.00గం.ల నుండి సా.5.00 గం. | 12.03.2025 మ.2.00గం.ల నుండి మ.3.00 గం. | * లేవు/ తెలియవు |
| HOU/GNTR/0223/1078328 బిస్వాస్ శంకర్/బిస్వాస్ మినాతి B.O: గుంటూరు | రూ. 19,26,176.00 & 07-02-2024 | భౌతికం | ఆంధ్రప్రదేశ్-522508, గుంటూరు, పెదకాకాని మండలం, కొప్పురావూరు గ్రామ పంచాయత్, కొప్పురావూరు, మెయిన్ రోడ్, పెంతెకొస్తు ఫెలోషిప్ ప్రార్థనా మందిరం దగ్గర గుంటూరు, పెదకాకాని, Asst No: 1133 ఇం.నం.6-99/16, ఫ్లాట్ నం: 13, ఇం.నం. 73/B. | రూ. 16,46,000 | రూ. 1,64,600 | 11.03.2025 | రూ. 10,000 | 04.03.2025 ఉ.10.00గం.ల నుండి సా.5.00 గం. | 12.03.2025 మ.2.00గం.ల నుండి మ.3.00 గం. | * లేవు/ తెలియవు |

* దీనికి తదుపరి వడ్డీ, @ 18% P.A వర్తించే తగు వ్యయములు, ఖర్చులు మొదలైనవి చెల్లింపు తేదీ వరకు మరియు/లేదా రియలైజేషన్ వరకు. **PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి యొక్క ఎరుక మరియు సమాచారం మేరకు పైన తెలుపబడిన స్థిరాస్తి పై కాలమ్ నెం. కె యందు తెలుపబడినవి తప్పించి మరేటువంటి ఇతర అభ్యంతరములు/క్లెయిమ్‌లు గానీ లేవు.

... వెబ్‌సైట్: www.bankeauctions.com ... PNBHFL యొక్క అధీకృత అధికారి అయిన Mr. ... మొబైల్ నం.9703801419/7428193765, ఇ-మెయిల్: auction@pnbhousing.com లేదా www.pnbhousing.com ను సంప్రదించగలరు.

ప్రదేశము: విజయవాడ, గుంటూరు తేదీ:- 22.02.2025

సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

గొప్ప మనస్సుగలవారు ఆశయాల గురించి చర్చిస్తారు. మామూలు మనస్సున్నవారు సంఘటనలను గురించి చర్చిస్తారు. సంకుచిత మనస్కులు మనుషుల వ్యక్తిగత జీవితాలు, లోటుపాట్లు గురించి చర్చిస్తారు.

-ఐ.జాన్సన్

# కొండెక్కిన పసిడి!


దేశంలో పసిడిధరలు రానురాను పెరుగుతున్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితి, భౌగోళిక ఉద్రిక్తతలకు తోడు అమెరికాకు రెండోసారి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న వైఖరి ఇందుకు తోడవుతున్నాయి. కేవలం భారత్‌లోనే కాదు అంతర్జాతీయంగా కూడా ఇదే పరిస్థితి ఎదురవుతోంది. మరోవైపు డాలరు రోజురోజుకూ బలపడుతుండటం, భారత్ రూపాయి క్షీణత కూడా పసిడి ధరల్లో భారీ తేడాలను సూచిస్తోంది. ఈవారాంతంలోనే బంగారం ధరలు కొండెక్కి కూర్చున్నాయి. 100 గ్రాముల 22 క్యారెట్ల బంగారం రెండువేల రూపాయలు పెరిగిందంటే పసిడికి ఎంత గిరాకీ పెరిగిందో అర్థం అవుతోంది. బులియన్ చరిత్రలోనే ఎన్నడూలేని విధంగా బంగారం ధరలు ఇకపై లక్షరూపాయలు దాటినా ఆశ్చర్యంలేదు. ఇప్పటికే కిలో వెండి లక్షరూపాయలు దాటేసింది. కమోడిటీ ఫ్యూచర్స్‌లో కూడా ధరలు అదేవిధంగా పరుగులు పెడుతున్నాయి. వీటంతటికీ కారణాలు ఏమిటి? ఎందుకిలా పసిడి పరుగులు పెడుతోంది. సామాన్య మధ్యతరగతి ప్రజలు కొనలేని పరిస్థితులు ఎందుకు ఎదురవుతున్నాయి. ఎగువ మధ్యతరగతికి ఇబ్బందులు లేకపోయినా పండుగలు, శుభకార్యాలు, వివాహాది వేళల్లో బంగారం ధరలు మరింతగా పెరుగుతున్నాయి. వీటంతటికీ కారణం ఏమిటని ఆరా తీస్తే బంగారంపై పెట్టుబడులుపెట్టేందుకు ఇన్వెస్టర్లు మరింతగా ముందుకువస్తున్నారు. ఎందుకంటే అమెరికాలో ట్రంప్ విధించిన సుంకాలే అని చెపుతున్నారు. ప్రపంచదేశాల్లో తమ ఎగుమతులపై సుంకాలు విధించే దేశాలకు అదేస్థాయిలో భారీగా సుంకాలు వడ్డిస్తామని ట్రంప్ ప్రకటించారు. నిజానికి ట్రంప్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ప్రపంచ వ్యాప్తంగా ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులు విత్‌డ్రా పెరిగిపోయింది. ఇన్వెస్టర్లు సురక్షిత మార్గాలవైపు తమతమ సొమ్ములు మళ్లిస్తున్నారు. సహజంగా కేంద్ర బ్యాంకులు వడ్డీరేట్లను పెంచితే ట్రేడర్లు తమ పెట్టుబడులు కరెన్సీ మార్కెట్లవైపు మళ్లిస్తారు. అలాగే వడ్డీరేట్లు తగ్గినపక్షంలో ఈక్విటీ మార్కెట్లలో అప్రమత్తంగా పెట్టుబడులుపెడుతూ లాభాలు స్వీకరిస్తుంటారు. ట్రంప్ అధ్యక్ష పదవిలోకి వచ్చినతర్వాత ఎప్పుడైతే వాణిజ్యయుద్ధాలకు తెరతీసారో ఈక్విటీ మార్కెట్లపై ఆ ప్రభావంపడింది. ఒక్కసారిగా అమెరికా, యూరోప్, ఆసియా మార్కెట్లు కుప్పకూలాయి. ఒక్కరోజులోనే లక్షలకోట్లు ఇన్వెస్టర్లకు నష్టాలు ఎదురయ్యాయి. ఈక్రమంలో పెట్టుబడులకు సురక్షితమైన స్థావరంగా బంగారాన్ని ఎంచుకుంటున్నారు. పసిడిలో పెట్టుబడులు పెట్టడం ద్వారా లాభాల స్వీకరణ అటుంచి తమ సొమ్ముకు పూర్తిస్థాయి భద్రత లభిస్తుందన్నది ఇన్వెస్టర్ల విశ్వాసం. అందువల్లనే ఇప్పుడు మొత్తం పెట్టుబడులన్నిం టినీ బంగారం వైపు మళ్లించారు. మరోవైపు డాలరుతో రూపాయి మారకం విలువలు కూడా క్షీణించాయి. ప్రస్తుతం 87-88 మధ్యలో ఊగిసలాడుతోంది. ఇక కరెన్సీ సంగతి పక్క నపెడితే ట్రంప్ చేపట్టిన ఈ సుంకాల ప్రహసనం వల్లనే ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం కూడా పెరుగుతుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. దీనితో స్టాక్ మార్కెట్లలో ఏర్పడిన నష్టాన్ని భర్తీచేసుకోడానికి ఇన్వెస్టర్లు సురక్షితంగా భావిస్తున్న బంగారంపై పెట్టుబడులు కుమ్మరిస్తున్నారు. వీటికితోడు ప్రపంచవ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయి. బంగారం నిల్వలను స్థిరంగా కొనసాగించే ప్రయత్నంలో ఈకొనుగోళ్లు చేస్తున్నాయి. ఏతావాతా ఈకొనుగోళ్లు, ఈక్విటీల ప్రభావం ఇప్పుడు రిటైల్ మార్కెట్లపై పడుతోంది. మరోపక్క డాలర్ పటిష్టం అవుతుండటం, వివిధ దేశాల కరెన్సీలు బలహీనపడటం వంటివి ప్రత్యక్షంగానే ఇన్వెస్టర్లందరికీ కనిపిస్తున్నాయి. అందువల్లనే బంగారం తమకు సురక్షిత పెట్టుబడుల ధామంగా భావిస్తూ మొత్తం పెట్టుబడులను పసిడిరంగంవైపు మళ్లించారు. అయితే ఇది ఎంతోకాలం ఉండదని తిరిగి మళ్లీధరలు తగ్గుతాయని విశ్లేషకులు చెపుతున్నా సమీప భవిష్యత్తులో ఎక్కడా బంగారం ధరలు తగ్గుతాయన్న అంచనాలు లేవు. ఒకేసారి పెట్టుబడులు పెట్టకుండా రేటు దిగివచ్చినపుడల్లా కొద్దికొద్దిగా కొనుగోలుచేస్తూ తమ పెట్టుబడులను భద్రపరుచుకునే వ్యూహాలు అనుసరిస్తారు. ఈ వైఖరివల్ల ఎటొచ్చీ రిటైల్ కొనుగోలు దారులకే ఎక్కువ భారం అవుతుంది. దీర్ఘకాలికంగా బంగారంలో పెట్టుబడులు పెట్టాలనుకుంటే గోల్డ్ ఇటిఎఫ్, సావరిన్ గోల్డ్‌ఫండ్, గోల్డ్‌బాండ్ వంటివాటిలో పెట్టుబడులు పెడుతున్నారు. తొలిసారిగా అమెరికా దిగ్గజ బ్యాంకులు హెచ్ఎస్‌బిసి, జెపి మోర్గాన్ వంటివి బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ నుంచి తమ పసిడి నిల్వలను వెనక్కి తీసుకున్నాయి. ప్రపంచవ్యాప్తంగా బ్యాంకులు సైతం తమ పసిడి నిల్వల సంరక్షణతోపాటు మరింత పెంచుకుంటున్నాయి. ఈధోరణులే ఇప్పుడు పసిడి ప్రపంచ మార్కెట్లపైనా పడుతోంది. భవిష్యత్తులో పసిడి ధర అమెరికా కమోడిటీ మార్కెట్లలో ఔన్స్ ఒక్కింటికి మూడువేల డాలర్లకు చేరినా ఆశ్చర్యం లేదనిపిస్తోంది. ఫలితంగా ఈప్రభావం భారత్ బులియన్ మార్కెట్లపైనా పడుతుంది. ఇకరానున్న కాలంలో సామాన్యుడు పసిడి కొనలేనిస్థాయికి కమోడిటీ ధరలు పెరిగినా ఆశ్చర్యపోనవసరం లేదు. సమీప భవిష్యత్తులో మనం ఆ రోజులుకూడా చూస్తామని ప్రస్తుత ధరవరలు సూచిస్తున్నాయి. మొత్తంమీద ట్రంప్ పుణ్యమా అని సుంకాల వార్ ప్రభావం బులియన్ మార్కెట్లపై చూపించింది. భవిష్యత్తులో కూడా ఇదే వైఖరి కొనసాగితే పసిడి, వెండిధరలు సామాన్యుడు కొనలేనిస్థితికి వెళతాయని చెప్పేందుకు సందేహించనవసరంలేదనిపిస్తోంది.

మంచి కార్యం తలపెట్టిన వాడికి దృఢచిత్తము, సింహ బలం వాటంతట అవే సమకూరుతాయి.



థామస్ ఫుల్లర్

జీవితానికి విశ్వాసం పునాదిలా ఉండాలి. విశ్వాసం లేకుండా ఏ పని చేసినా వ్యర్థమే.



ఖలీల్‌జిబ్రాన్

## ప్రజావాక్కు



### కుక్కల దాడులతో ప్రజలు భయభ్రాంతులు

శ్రీకాకుళంనగరంలోని ఆదిత్యనగర్ కాలనీ, అరసవల్లి ప్రాంతంలో సంచార కుక్కల బెడద రోజురోజుకు తీవ్రమవుతోంది. ప్రజలు భయంతో బహిరంగ ప్రదేశాల్లో సంచరించలేని పరిస్థితి ఏర్పడింది. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు రహదారిపైవెళ్లడం కూడా ప్రమాదకరంగా మారింది. ఎందుకంటే వీధికుక్కలు ఆకస్మికంగా దాడి చేస్తుండటంతో అనేకమంది గాయపడుతున్నారు. ఇటీవలే రేబిస్ సోకినకుక్కలు పలువురిపైదాడిచేసి, తీవ్రగాయా లేర్పరిచాయి. ఈకారణంగా ప్రజల్లోభయం పెరుగుతోంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టాలని, వీధికుక్కలను పట్టివేసి టీకాలు వేయించాలని, రోగగ్రస్తమైన కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలనిప్రజలు అధికారులను కోరుతున్నారు. ఈ సమస్యను తక్షణమేపరిష్కరించకపోతే, పరిస్థితి మరింత విషమించి ప్రజల ఆరోగ్యానికి, భద్రతకు ముప్పుగా మారనుంది.

-పి.రాజు, శ్రీకాకుళం జిల్లా

### చెత్తా చెదారంతో అసౌకర్యం

రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం వల్ల శుభ్రత కోల్పోతుంది. దీనిప్రభావంగా రోగాలు వ్యాపిస్తాయి, ప్రజలకు అనారోగ్య సమస్యలు వస్తాయి. స్వచ్ఛ భారత్ అభియాన్ వంటి కార్యక్రమాలు ఉన్నా, ప్రజలు బాధ్యతగా వ్యవహరించకపోతే అవి ప్రయోజనకరంగా ఉండవు.

-సింగు లక్ష్మీనారాయణ, దామెరకుంట, భూపాలపల్లి

### ఆరోగ్యశ్రీ పై అశ్రద్ధ ఎందుకు?

పేదలకు ఉచితంగా వైద్యంఅందించే ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ పథకం అమలు చేయడం జరిగింది. ఇందులో ఎందరో సామాన్య ప్రజల పేద మధ్య తరగతి ప్రజలకు ఉపకారం లభించింది. కానీ నేడు ప్రభుత్వ నిర్లక్ష్యానికి కనుమరుగు కానుంది. బిల్లుల చెల్లింపు విషయంలో ఆలస్యం జరుగుతుందనే సాకుతో ప్రయివేటు ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ సి నిలిపి వేయాలని నిర్ణయించారు. ఇది ముమ్మాటికీ శోచనీయం. పేదలకు కేవలం కార్డు ద్వారా అన్నీ రకాల వైద్య సేవలు అందించారు. ప్రభుత్వం తక్షణం చెల్లించాల్సిన బకాయిలు చెలించాలి. అలాగే ఇష్టానుసారంగా బిల్లులు వేస్తున్న ఆసుపత్రులపై గట్టి చర్యలు తీసుకోవాలి.

- కె.నాగరాజు, హైదరాబాద్

### పౌరసేవ ప్రతి పౌరుడి బాధ్యత

పౌర సేవ అనేది ఒక సమాజంలోని వ్యక్తులు పాటించాల్సిన నైతిక, సామాజిక బాధ్యతల సమాహారం. ఇది వ్యక్తిగత స్థాయిలో మాత్రమే కాకుండా, సమాజం మొత్తం సుభిక్షంగా, శుభ్రంగా, శాంతియుతంగా ఉండేలా చేసే అత్యవసరమైన ప్రవర్తన. కానీ, దురదృష్టవశాత్తు, మన దేశంలో పౌరసేవ పెద్దగా ప్రోత్సహించబడలేదు. ఫలితంగా, వీధుల్లో చెత్త వేయడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, ప్రజా ఆస్తులను ధ్వంసం చేయడం, ఇతరులను గౌరవించకుండా ప్రవర్తించడం వంటి సమస్యలు విస్తృతంగా కనిపిస్తాయి. మార్పుకు ప్రయత్నించాలి. ప్రతి పౌరుడు కృషిచేయాలి.

-సింగు.లక్ష్మీనారాయణ, చింతకుంట, కరీంనగర్

### విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందించాలి

ప్రభుత్వ విద్యా సంస్థలలో తప్పనిసరిగా విద్యార్థులకు తగిన క్రీడాసామాగ్రి సరఫరాచేయాలి. కోకో, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, క్రికెట్, రన్నింగ్, లాంగ్ జంప్, హై జంప్, చెస్, క్యారమ్స్, జావెలిన్ త్రోవంటి క్రీడలలో విద్యార్థులకు క్రీడా సామాగ్రి అవసరం. మరి ముఖ్యంగా స్పోర్ట్స్ స్కూల్, సైనిక్ స్కూల్, వంటి విద్యా సంస్థలలో మరికొన్ని క్రీడా సామాగ్రి అవసరం. ప్రతి విద్యా సంస్థలలో ఫిజికల్ డైరెక్టర్ . పి ఈ టి ల ద్వారా విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి కలిగించే వారిని మండల స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, వంటి పోటీలకు ప్రోత్సహించాలి. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ వార్షిక బడ్జెట్లలో క్రీడలకు తగిన బడ్జెట్ కేటాయించాలి. ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. ఆరోగ్యమే మహాభాగ్యం కనుక క్రీడల వలన శారీరక బలం కలుగుతుంది. క్రీడలతోపాటుగా విద్యార్థులకు వ్యాయమం చేయించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### అవినీతిని కట్టడి చేయాలి

భారత దేశంలో అవినీతి రూపుమాపటం కోసం ఏర్పడిన మొట్టమొదటి అవినీతి నిరోధక సంస్థ లోక్పాల్. రాష్ట్రాలలో లోకాయుక్త ఐదేండ్లక్రితం ఇదితన కార్యకలపాలను ప్రారంభించింది. లోక్పాల్ గత ఐదేండ్లకు సంబంధించిన సమాచారం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నది. దీంతో లోక్పాల్, లోకాయుక్త పనితీరుపై అవినీతి అరికట్టడికి సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. లోక్‌పాల్, లోకాయుక్తను బలోపేతం చేసి అవినీతిని కట్టడి చేయాలి. అవినీతి అంతానికి అందరూ సహకరించాలి.

-ఎం. అశోక్‌కుమార్, కరీనంగర్‌జిల్లా

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# టోల్‌గేట్లతో ప్రజల నిలువుదోపిడీ!

టోల్టాక్స్ ధరలు సింపుల్గా కాకుండావందల రూపాయాలలో వుండటమే కాకుండా దూరప్రాంతాలకు ప్రయాణించాల్సి వస్తున్నప్పుడు వేలరూపాయలు చెల్లించా ల్సి వస్తోంది. ప్రత్యక్షంగా పన్నులు టారీ యజమానులు చెల్లిస్తున్నట్టు కనిపిస్తున్నప్పటికీ పరోక్షంగా రావాణా ఖర్చుల భారం సరుకుల ధరలపై పడటం వల్ల సామాన్య ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇదే సమయంలో అఖిల భారత లారీ యజమానుల సంఘంవారు టోల్‌గేట్లు ఎత్తివేయాలని, కోరుతున్నారు. ఈ కారణంగా సరుకుల చేరవేతలో సమ యం చాలా కలసివస్తుందని వారు అంటున్నారు, లారీ యజమానులు ఎటువంటి రాయితీ కోరడం లేదు, టోల్గేట్ల ద్వారా ఎంత ఆదాయం వస్తోందో అంటే మొత్తంలో డీసెల్/ పెట్రోల్ ధరలు పెంచి, టోల్గేట్ల తొలగించాలని కోరుతున్న ప్పటికీ కేంద్రప్రభుత్వం మాత్రంటోల్గేట్లను యధావిధిగా కొన సాగించడంలో మర్మమేమిటో కూడా అర్థంకావడం లేదు.



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ పాత్రికేయులు

టోల్ గేట్ల ధరలకు అంతూపంతు లేకుండా వుంది. ఫాస్ట్ అకౌంట్లో తగినంత డిపాజిట్ లేకపోతే వాహనాలకు రెట్టింపు రుసుము వసూలు చేయాలంటూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం చూస్తుంటే టోల్ గేట్ల రూపంలో జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ ప్రజలను నిలువుదోపిడీ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లుగా వుంది. ప్రజలకు ఏ మాత్రం ప్రయోజనం లేని ఫాస్ట్‌టాగ్ విధానం వల్ల కేంద్ర ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయల ఆదాయం పొందుతోంది. 2024 సంవత్సరంలో కేంద్రప్రభుత్వానికి 68,037,60 కోట్ల రూపాయల ఆదాయం లభించింది. 2023వ సంవత్సరంతో పోల్చుకొంటే 9.2 శాతం ఎక్కువ. ప్రస్తుతం రోజుకి సగటున 191.14కోట్లరూపాయల ఆదాయం లభిస్తోంది. నిబంధనల ప్రకారం టోలెగేట్ టోల్గేట్ మధ్య కనీసం 50కి.మీ. దూరం వుండాలి. కానీ అనేకప్రాంతాలలో ఈనిబంధన పాటించడం లేదు. ఉదాహరణకి విజయవాడ హైదరాబాద్ హైవేలో కేవలం 60 కి.మీ. దూరంలో రెండు టోల్‌గేట్లు ద్వారా డబ్బు వసూలు చేస్తున్నారు. విజయవాడ నుంచి కేవలం 32 కి.మీ.దూరంలోనే కీసర వద్ద టోల్‌గేట్ వుంది. ఇక్కడ నాలుగు చక్రాల(కారు) వాహనం వెళ్లడానికి 70రూపాయలు, రావడానికి 70 రూపాయల వంతున, ఇక గూడ్స్ /లారీల ఇరుసులను బట్టి 245 నుంచి 520 రూపాయల వంతున వసూలు చేస్తున్నారు. కీసరనుంచి మరో 30కి.మీ. దూరంలో చిల్లకల్లు వద్ద మరో టోల్ గేట్ వుంది. ఇక్కడ కారుకు ఒకవైపు వెళ్లడానికి 105 (వచ్చిపోవడానికి రూ. 160) వంతున, లారీలకు 620 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా దేశవ్యాప్తంగా అక్రమంగా 22టోల్ గేట్లు ద్వారా డబ్బు వసూలు చేస్తున్నారు. అదనంగా వున్న టోల్గేట్లను తొలగిస్తామని జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ గడచిన మూడు సంవత్సరాలుగా చెబుతూనే వుంది, కానీ ఆచరణలో మాత్రం అమలు కావడంలేదు. ఈ దోపిడీ చాలదన్నట్టుగా ఫాస్ట్ అకౌంట్లో తగినంత డిపాజిట్ లేకపోతే వాహనాలకు రెట్టింపు రుసుము వసూలు చేయాలంటూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అకౌంట్లో కనీసం 100 రూపాయాలు వుండాలన్న నిబంధన వల్ల ప్రస్తుతం ఫాస్ట్ టాగ్లను నిర్వహిస్తున్న ఎయిర్‌టెల్, జియోలతోపాటు వివిధ ప్రైవేటు బ్యాంక్లకు ఉచితంగా వందల కోట్ల రూపాయలు లభిస్తాయి. 2023-24 సంవత్సరపు లెక్కల ప్రకారం భారత దేశంలో దాదాపు 50 కోట్లకుపైగా నాలుగు చక్రాల వాహనాలు వున్నాయి. ఈ వాహన యజమానులు ఒక్కొక్కరు తమ అకౌంట్లో కనీసం 100 రూపాయలు డిపా జిట్ చేసినా ఆయా బ్యాంక్లు, ఎయిర్ టెల్ వంటి సంస్థల వద్ద ఎవరికీ ఎటువంటి వడ్డీ చెల్లించాల్సిన అవసరం లేని 5000 కోట్ల రూపాయల ప్రజల డబ్బు నిల్వ వుండిపోతోం ది. ఇక తగిన డిపాజిట్ లేకపోతే టోల్ రుసుము రెట్టింపు వసూలు చేయడం వల్ల కేంద్రప్రభుత్వానికి ఆదాయం లభి స్తుంది. ఇవికాక దేశవ్యాప్తంగా 2022 నాటికి దాదాపు 50 లక్షల లారీలు/గూడ్స్ వాహనాలు వున్నాయి. వీటి ద్వారా లభించే ఆదాయం అదనం. ఇంత ఖర్చు చేసినా వాహనదారులకు మాత్రం టోల్‌గేట్ల వద్ద వేచివుండే పరిస్థితి మెరుగుపడలేదు. టోల్‌గేట్ నిర్వహకులు నాసిరకం సెన్సార్లు వినియోగించడంవల్ల, తరచూ పనిచేయకపో వడంతో పెద్దఎత్తున వేచి వుండాల్సి వస్తోంది. పండుగల సమయంలో అయితే గంటల కొద్ది వాహనాలు వరుసలో నిలిచిపోతున్నాయి.



టోల్ గేట్ల వద్ద వాహనాలు మూడు నిమిషాలకు మించి నిలిచి వుండే పక్షంలో టోల్‌ఛార్జీ చెల్లించాల్సిన అవసరం లేదని చెబుతారు. కానీ ఆచరణలో అమలు కావడం లేదు. పండుగల సమయంలో టోల్‌గేట్ల వద్ద గంట సేపు వేచివున్నప్పటికీ టాక్స్ వసూలు చేస్తూనే వున్నారు. టోల్ టాక్స్ విధానం అమల్లోకి వచ్చిన సందర్భంలో దేశవ్యాప్తంగా లారీ యజమానులు ఆందోళనవ్యక్తం చేయగా, కొత్తగా నిర్మించిన రహదారులలో రహదారుల నిర్మాణం కోసం చేసిన అప్పు తీరేంత వరకు అంటే 10-15 ఏళ్లు మాత్రమే వసూలు చేస్తామని ఆ తర్వాతటోల్టాక్స్ వుండదని కేంద్రప్రభుత్వం నచ్చచెప్పింది. కాని, వాస్తవంలో 15 ఏళ్లు దాటిన తర్వాత కూడా వసూలు చేస్తూనే వున్నారు. టోల్టాక్స్ కేంద్రప్రభుత్వానికి మంచి ఆదాయ వనరుగా మారడం టోల్ ఆదాయంపై మరింత ఆశపెరిగింది. ఇదే సమయంలో రెండేళ్ల క్రితం వరకు నాలుగు లైన్లు అంతకు మించి లైన్లు వున్న రహదారులకు మాత్రమే టోల్గేట్లు ఏర్పాటు చేసి రుసుము వసూలు చేసేవారు. కాని తాజాగా కేవలం రెండు లైన్ల రహదారులకు కూడా టోల్ గేట్లు ఏర్పాటు చేస్తున్నారు. యూరోపియన్ దేశాలలో టోల్ రహదారులు, సాధారణ రహదారులు కూడా వుంటాయి. వాహనదారులు సాధారణ రహదారులపై ప్రయాణం చేస్తే టోల్‌టాక్స్ చెల్లించాల్సిన పనిలేదు. మన దేశంలో మనకు ఇష్టం వున్నాలేక పోయినా టోల్‌టాక్స్ రహదారులపై మాత్రమే ప్రయాణం చేయాలి. నిజానికి వాహనాలు కొనుగోలు చేసే సమయంలో28శాతం జీఎస్టితోపాటు రోడ్‌టాక్స్ కూడా వసూలుచేస్తారు. ఆయా రాష్ట్రాల పరిస్థితులను బట్టి వాహనం ఖరీదులో 12 నుంచి 17 శాతం వరకు వసూలు చేస్తున్నారు. అంటే 20 లక్షల రూపాయల వాహనం కొంటే 2.40నుంచి3.40 లక్షల వరకు రోడ్డు టాక్స్ వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా ఒక వాహనం వుండగా మరో వాహనం కొనుగోలు చేస్తే అదనంగా రెండు శాతం వసూలు చేస్తారు. అంటే ఇప్పటికే మనకు స్కూటర్ వుండి, కొత్తగా కారుకొనుగోలు చేస్తే లక్షకి 2శాతం వంతున 20వేల రూపాయలు అదనంగా వసూలు చేస్తారు. మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే జాతీయ రహదారుల అభివృద్ధికిగాను కేంద్రప్రభుత్వం ప్రత్యేకంగా ఇప్పటికే పెట్రోలియం ఉత్పత్తులపై రోడ్ డెవలప్మెంట్ సెస్సు విధిస్తోంది. ప్రస్తుతం ప్రజలు ప్రతి లీటర్ డీసెల్/ పెట్రోల్ ధరలో 7రూపాయలను జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వానికి చెల్లిస్తున్నాం. ఈ టాక్స్ ద్వారా 2022 23 సంవత్సరంలో దాదాపు 22 వేల కోట్ల రూపాయాలు వసూలుచేసింది. నిబంధనల ప్రకారం ఈనిధులను రహదారులు అభివృద్ధికి వినియోగించాల్సి వుంది. అయితే ఇందుకు విరుద్ధంగా ఈ నిధులను ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు. మొత్తంగా గమనిస్తే ఒక వాహనదారుడి నుంచి రోడ్‌టాక్స్ పేరిట తొలుత రోడ్డు టాక్స్, ఆ తర్వాత డిసెల్/ పెట్రోల్ ద్వారా రోడ్‌సెస్ వసూలు చేయడంతో పాటుమరల జాతీయ రహదారిపైకి వస్తే టోల్‌టాక్స్ అంటూ మొత్తం మూడు రకాలు ప్రజల పన్నులను వసూలు చేస్తున్నాయి. టోల్టాక్స్, జీఎస్టిది, రోడ్‌టాక్స్ వంటి పన్నుల ప్రస్తావన వచ్చినప్పుడు వాహనాలనేవి ధనవంతులకు సంబంధించిన అంశమని, వీటితో సామాన్యులకు వచ్చిన ఇబ్బంది ఏమిటి? అంటూ అధికారంలో వున్న నాయకులు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. టోల్టాక్స్ ధరలు సింపుల్గా కాకుండావందల రూపాయాలలో వుండటమే కాకుండా దూరప్రాంతాలకు ప్రయాణించాల్సి వస్తున్నప్పుడు వేలరూపాయలు చెల్లించాల్సి వస్తోంది. ప్రత్యక్షంగా పన్నులు టారీ యజమానులు చెల్లిస్తున్నట్టు కనిపిస్తున్నప్పటికీ పరోక్షంగా రావాణా ఖర్చుల భారం సరుకుల ధరలపై పడటం వల్ల సామాన్య ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇదే సమయంలో అఖిల భారత లారీ యజమానుల సంఘంవారు టోల్‌గేట్లు ఎత్తివేయాలని, కోరుతున్నారు. ఈ కారణంగా సరుకుల చేరవేతలో సమయం చాలా కలసివస్తుందని వారు అంటున్నారు, లారీ యజమానులు ఎటువంటి రాయితీ కోరడం లేదు, టోల్గేట్ల ద్వారా ఎంత ఆదాయం వస్తోందో అంటే మొత్తంలో డీసెల్/ పెట్రోల్ ధరలు పెంచి, టోల్గేట్ల తొలగించాలని కోరుతున్నప్పటికీ కేంద్రప్రభుత్వం మాత్రంటోల్గేట్లను యధావిధిగా కొనసాగించడంలో మర్మమేమిటో కూడా అర్థంకావడం లేదు. ●

# ప్రాణాలను కబళిస్తున్న కలుషిత నీరు

బి. మధు

బయట హోటళ్లలోనో లేక రోడ్డు ప్రక్కన వున్న బండి కొట్టు వాళ్ల దగ్గరనో నీరుత్రాగడం వల్ల అవి పొరపాటున కలుషితమై వుంటే మాత్రం కోరికోరి సీజనల్ వ్యాధులను మనం కొని తెచ్చుకున్నట్లే. ఎందుకంటే కలుషితమైన నీరు సేవనం వలన మానవాళి విలువైన ప్రాణాలకు సైతం పెనుముప్పు వాటిల్లే ప్రమాదం ఎల్లవేళలా పొంచి ఉంటుంది. ముఖ్యంగా కలుషితమైన నీరు తీసుకోవడం మూలాన మానవాళి అతిసార, న్యూమోనియా, చికెన్ పాక్స్ వంటి వ్యాధుల బారినపడి అనేక రకాల ఇబ్బందులకు, ఇక్కట్లకు, అనారోగ్య సమస్యలకు గురి అవుతున్నారు అనే మాట సత్య దూరంకాదు. అయితే మానవాళి ఇలాంటి సీజనల్ వ్యాధుల బారినపడి అనవసరమైన ఇబ్బందులపాలు కాకుండా ఉండాలంటే మాత్రం కాచి వడబోసి చల్లార్చిన నీరే ప్రజలకు శ్రీరామరక్ష వంటిది. అంతేకాదు మనం బయటకు ఎక్కడికి వెళ్లినా మన గృహం నుంచే స్వచ్ఛమైన ఫిల్టర్ అయిన బాటిల్ నీళ్లను తీసుకెళ్లడం ఎంతైనా ఆరోగ్యకరమైన విషయం. ఎందుకంటే చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకునే కన్నా ముందు జాగ్రత్తగా మనం మంచి పరిశుభ్రమైన నీరును ఎప్పుడు అందుబాటులో పెట్టుకుంటే అది మన ఇంటికి ఒంటికి ఎంతో మంచిది. అంతేగాకుండా కలుషితమైన నీరు సేవించడం అనేది మనల్ని ఎంతటి ప్రమాదకరస్థితిలోకి నెట్టివేస్తుంది. అంటే డయేరియా వంటి వ్యాధులు సంక్రమించి ఒక్కొక్కసారి వాంతులు, విరేచనాలు సైతం సంభవించి మానవాళి వున్న ఫలంగా ప్రమాదపు టంచుల్లోకి వెళ్లడమే కాదు ఒక్కొక్కసారి మన కాలం కర్మం సరిగా లేకపోతే మరణాలు సైతం సంభవిస్తూ వుంటాయి.



కాబట్టి నిత్యం మనం స్వచ్ఛమైన నీరు త్రాగడం వంటి ఓ మంచి చిట్కాను పాటించడం వలన మన ఆరోగ్యం మరో పది కాలాల పాటు వర్ధిల్లడంతో పాటు మనకు ఎలాంటి అనారోగ్యకరమైన సమస్యలు తలెత్తకుండా మన జీవితాలు సాఫీగా సాగేందుకు ఎంతగానో ఆ స్వచ్ఛమైన నీళ్ల దోహదం చేస్తాయి అనే మాట సత్యదూరం కాదు. అన్నింటికి మించి బయట దొరికే చిరుతిండ్ల మూలాన మన ఆరోగ్యానికి ఎక్కువగా చేటు తెస్తున్నది మాత్రం పానీపూరి కోసం వాడుతున్న నీరు కలుషితం అవుతుండటమే అనే మాట అక్షర సత్యం. ఈ విషయంలో మాత్రం అత్యంత అప్రమత్తంగా, జాగ్రత్తగా వ్యవహరించి వీలైనంతవరకు రోడ్లప్రక్కన బండ్లలో దొరికే చిరుతిండ్లకు ప్రజలంతా దూరంగా ఉండటమే ఎంతో సురక్షితం. ఏదిఏమైన తెలిసో తెలియకో బయటకు వెళ్ళినప్పుడు కలుషితమైన నీరు సేవించడం వలన అది మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపి మనకు ఎనలేని హాని చేకూర్చవచ్చు. ఒక్కొక్కసారి అది మనపై దీర్ఘకాలికంగా కూడా చాలా తీవ్ర స్థాయిలో ప్రభావం చూపి మొదటికే మోసం చేకూర్చవచ్చు. ఏమైనా ఆరోగ్యమే మహాభాగ్యం అని మనపెద్దలు సెలవు ఇచ్చినట్లుగా మన ఆరోగ్యాన్ని పదికాలల పాటు కాపాడుకోవడం అనేది మన చేతుల్లోనే వుంది. అలాకాకుండా విచ్చలవిడిగా బయట హోటళ్లలోనో, మరే ఇతర ప్రాంతాలలోనో దొరికే నీటిని త్రాగితే మాత్రం చేజేతులారా మన ఆరోగ్యాన్ని భ్రష్టు పట్టించుకున్న వారమవుతాం. అధోగతి పాలు అయ్యే దారుణ పరిస్థితిని మనం కల్పించుకున్న వారమవుతాం. కాబట్టి వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని మనం ఎల్లవేళలా స్వచ్ఛమైన, పరిశుభ్రమైన, కాచి వడబోసిన నీటిని సేవిస్తే మాత్రం మనం ఓ మంచి ఆరోగ్యవంతులుగా, ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా అత్యంత సురక్షితంగా సుదీర్ఘకాలం పాటు మన జీవిత నౌకను అత్యంత దిగ్విజయంగా ముందుకు తీసు కెళ్లిన వారమవుతాం. ●

# దేశ అభివృద్ధికి కులగణన అవసరం

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

డెబ్బైఐదు వసంతాల స్వతంత్రభారతావనిలో సామ్యవాదతరహా సమాజస్థాపన గాలిలో దీపం లాగా కూడా లేకుండా ఆరిపోయి అందున సగటు మనిషిగా కూడా జీవనం సాగించలేని పరిస్థితుల్లో అశేష ప్రజానీకం నేడు దేశంలో ఉండగా నేడు కులగణలతో పేదలను లెక్కించాలని కూడా లేకుండా విభజించి పాలించు అను వలస నినాదంతో నేటి మనపాలకులు కులాల లెక్కల విధానాలు ఉండడం ఈ దేశానికి పట్టిన దౌర్భాగ్యం. గత 75 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో మన పాలకుల చేతిలో ఉన్న దేశంలో నేడు ఉన్నత ఆదాయ వర్గాల ఒకే ఒక శాతం చేతులో 40శాతం సంపద కేంద్రీకరణ జరిగింది. వారి దగ్గర ఉన్న సంపద విలువ 54 మిలియన్ల రూపాయలు. పదివేల మంది ధనికుల దగ్గర సగటున 22.6 బిలియన్లు కూడబెట్టుకోగలిగినారు. ఇది సగటు భారతీయుని ఆదాయము కన్నా ఎక్కువ. ఈవిధంగా దేశంలో సంపద ఆదాయ అసమానతలున్నాయి. ఇది మన పాలకుల ఆర్థిక విధానాలఫలితం. ఇక ప్రజలకు ఉచితలే గతి అయినాయి. అయితే ఉచితాలు ఇస్తే పని చేయరంటూ ఇంకొక విచిత్ర వాదన దేశంలో ప్రారంభమైనది. పని ఉంటే కదా పనిచేసేది. తమ బిడ్డలకు ఉద్యోగాలు లేక తమకు ఉపాధి లేక బ్రతికేందుకు అవమానంతో ఉచితాల కోసం ఎగబ్రాకే పరిస్థితులు ప్రజలకు కల్పించింది ఎవరు? పాలించుచున్నది మనమే కదా విదేశీయులు ఎప్పుడో వెళ్లిపోయారు కదా? ఆ తర్వాతనే కదా జరిగిన ఆర్థిక వృద్ధి కొంత మంది చేతుల్లోకి పోయింది. ఉత్పత్తి ప్రక్రియకు దూరంగా ప్రజలను ఎందుకు నెట్టివేసిశారు? ఈ దేశసంపద ఎందుకు అందరిదీ కాకుండా పోయింది? బీదలు ఒకవైపు బిలియనీర్లు మరోకవైపు. దేశంలో పాలకులకు కనపడటం లేదా? సమస్య ఇదైతే కులాల మధ్యచిచ్చా? స్వాతంత్రం వచ్చి 78సంవత్సరాలు అవుతున్నా ఏమి సాధించాం? నేడు ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య అంతరాలు పెరిగాయి. రాజ్యాంగాన్ని గురించి మనం సరిగ్గా ఆలోచిస్తున్నామా ప్రజల ఆకాంక్షల కోరికలను ఒక రాజకీయ ప్రక్రియ ద్వారా సంవిధానం చేయాలి కదా. నేడు ప్రజా అవసరాల రీత్యా ప్రభుత్వాలు నడుస్తున్నాయా? అదేవిధంగా పాలిస్తున్నారా? బ్రతుకు తెరువు కోసం ఇంకా వలస పక్షుల వలె ప్రయాణమెందుకు? బ్రిటిష్ రాజ్యాధికారాన్ని పారదోలి ప్రజాస్వామ్య దేశంగా భారత్ అవతరించాలని ఆనాడు కోరుకున్న కలలు చెదిరిపోతున్నాయి. దేశంలో డెమోక్రసీ ప్లూటోగ్రఫీగా మారింది. దేశపాలన అవినీతిపరులు కోటీశ్వరులు, మహా కోటీశ్వరులు ప్రధాన పాత్రపోషిస్తున్నారు. నేర చరిత్ర కలవారు కోటీశ్వరుల పాలనతో భారత్ అల్లాడిపోతున్నది. ప్రజల ఆదాయాలు జాతీయఆదాయంలో వారి వాటా క్రమంగా తగ్గిపోతున్నాయి. మధ్యతరగతి పేదలు కొనే వస్తుసేవలపై పన్ను



లు పెరిగిపోతూ కార్పొరేటర్లు కట్టే పన్నులు మాత్రం తగ్గిపోతున్నాయి. బిలినియర్ల రాజ్యంలో పేదలకు ఉచితాలే గతా? పాలకుల ఆర్థిక విధానాల వలన ఆదాయ అసమానతలు పెరిగి పేదలు నిరుపేదలుగా అయ్యారు. 1990ల మధ్య కాలంలో దేశంలో ఇద్దరే ఇద్దరు ఉన్న బిలేనీర్లు ప్రస్తుతం 334మందికి చేరారు. ఆనాడు ఆ ఇద్దరుబిలినీయర్ల ఆస్తులు విలువ 3.2 బిలియన్ డాలర్లు మాత్రమే. నేడు ఉన్న334 మంది బిలినియర్ల దగ్గర 954 బిలియన్ డాలర్లు ఈ విధంగా దేశ సంపద కొంతమంది చేతుల్లోకిపోవడం వలన ఆదాయ అసమానతలు పెరిగి మానవాభివృద్ధి వెనుకబడి పోయింది. ఆర్థిక అభివృద్ధి అందరికీ సంబంధించినదిగా ఉండాలి. అది మానవాభివృద్ధిగా ఉండాలని మహాత్మాగాంధీ అభిప్రాయం నేడు ప్రపంచ దేశాలు జరుగుతున్న అభివృద్ధి కొందరిదిగానే ఉంటూ ఆయా దేశాల్లో ఉన్న వనరులను అప్పనంగా పాలకుల నుంచి పెట్టుబడిదారులు పొందుతూ మిలియనీర్లు బిలినియర్లుగా మారుతూ అరకొర ఉద్యోగ అవకాశాలు కల్పించి అశేష ప్రజానీకాన్ని పేదరికంలో ఉంచుతూ జరిగే అభివృద్ధి అందరి వృద్ధికాదు. ఎకానమిక్‌సర్వే నివేదిక ప్రకారం మన దేశంలో 78.5 లక్షలు ఉద్యోగాలు 2030 వరకు ప్రతి సంవత్సరం వ్యవసాయేతర రంగాల్లో కల్పించాల్సి ఉంటుంది. ఇంత మేర ఉద్యోగ కల్పన మన అపరకుబేరులు కల్పించగలరా? 2024 హురున్ రిచ్‌లిస్టులో వెల్లడించినట్టు ఇండియాలో మొత్తం 334 మంది బిలీనియర్లు ఉన్నారు. గత ఏడాదితో పోలిస్తే 75మంది పెరిగారు. ప్రస్తుతం 1500మందికి పైగా వ్యక్తుల్లో వెయ్యి కోట్లు పైగా నికర విలువను కలిగి ఉన్నారు. ఇది ఏడేళ్ల క్రితంతో పోలిస్తే గణనీయంగా 50శాతం వృద్ధి చెందింది. దేశంలో ఇంతమంది సంపద కలిగిన వ్యక్తులుండడం మంచిదే గాని యువకులు నిరుద్యోగంతో ఉండగా 80కోట్ల మందికి పైగా ప్రజలు ఉచితంగా రేషన్ బియ్యం తీసుకుంటున్నారు. సగానికి పైగా జనాభా 57శాతం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యువజన పథకం కింద 81.35 కోట్ల మందికి ఐదు కిలోలు బియ్యం ఉచితంగా కల్పించే పరిస్థితి ఎందుకు ఏర్పడిందో అర్థం కాదు? ఉద్యోగితను ఉపాధి కల్పించకుండా ఆదాయ కల్పన చేయకుండా ప్రభుత్వాలు పాలనసాగిస్తున్నాయి. దేశ భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసేదే కులగణననా? దీని ద్వారా ఏ కులం వారు అభివృద్ధి ప్రక్రియలో మమేకం కాలేకపోయారు. ఉపాధి ఉద్యోగ అవకాశాలు పొందలేకపోయారు. ఇది దేశ అభివృద్ధికి తోడ్పడుతుంది. ప్రభుత్వం 50శాతం రిజర్వేషన్ పరిమితిని ఎత్తివేసి పేదలను వెనుకబడిన కులాలను వృద్ధి ప్రక్రియలు మమేకం చేయాలి. కులగణనకు పేదరిక కోణం నుంచి చూడాలి. అప్పుడు ఎవరికి ఏమి అభ్యంతరం ఉండదు. కులగణన వలన అందరి అభివృద్ధికి మార్గం ఏర్పడుతుంది. నిరుపేద వర్గాలకు వారి జనాభా దామాషా ప్రకారం సంపద ఉద్యోగం రాజకీయ అవకాశాల్లో వారి వాటా వారికి దక్కినప్పుడు దేశ అభివృద్ధి అందరిదిగా ఉంటుంది. దీని కోసమే కులగణన జరగాలి. అప్పుడే సామాజిక న్యాయం జరుగుతుంది. ●

## రికవరీ చేసిన సెల్‌ఫోనులను భాదితులకు అందించిన సిపి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు మొబైల్ ఫోన్ల రికవరీ డ్రైవ్‌లో భాగంగా రికవరీ చేసిన 372 మొబైల్ ఫోన్లను కమాండ్ కంట్రోల్ రూంలో ఆదివారం సిపి రాజశేఖరబాబు తన చేతుల మీదుగా ఫిర్యాదుదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక ఆధారంగా ఫోన్లను గుర్తించి రికవరీ చేశామని,గతంలో కూడ ఇదే విధంగా భారీగా ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఫోన్ పోయిన వెంటనే పోలీసులకు సమాచారం ఇస్తే గుర్తించే అవకాశం ఉంటుందని, మేము ఏ ఫోన్ ఎక్కడ ఉందో సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించామని పేర్కొన్నారు. నేడు ఫోన్ లోనే ప్రతి మనిషి జీవితం ఉంటుందని,బ్యాంకు లావాదేవీలు,ప్రభుత్వ గుర్తింపు కార్డుల ఫోన్‌తోనే ముడిపడి ఉన్నాయన్నారు. మరికొన్ని ఫోన్లను గుర్తించాల్సి ఉందని,త్వరలో వాటిని



కూడ స్వాధీనం చేసుకుంటామని ఆయన తెలిపారు.ఇటీవల ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ బాగా ఎక్కువయ్యాయనిప్రజలు ఆశతో వెళ్ళి మీరు కూడ ఇరుక్కుపోవద్దని ఆయన హితవు పలికారు. మీరు తెలిసి వేసే పది రూపాయలకు ముప్పై రెట్లు నమ్మకం కల్పిస్తారని, ఆ తర్వాత వేలు,లక్షల్లో మీ ఎకౌంట్ ద్వారా దోచేస్తారన్నారు. మొదట వేసిన ముప్పై రెట్లు వేరొకరి డబ్బులని దాని వలన మీరు కూడ ముద్దాయి అవుతారని ఆయన వివరించారు. ప్రజలు జబుంది మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రోడ్ సేఫ్టీ,సైబర్ సేఫ్టీ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ అలవరుచుకోవాలని, సురక్ష కమిటీలు బాగా పనిచేస్తున్నాయన్నారు. కృష్ణలంక సిపి నాగరాజు ఆధ్వర్యంలో కెమెరాలు పెట్టి,సురక్ష కమిటీల ద్వారా కేసులు ఛేదించామన్నారు. విజయవాడ వ్యాప్తంగా 1260 కెమెరాలు పెట్టామని, మార్చిలో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. అపార్ట్‌మెంట్ వద్ద లోపల,బయట సిసి కెమెరాలు ఉండాలని, బైక్ దొంగిలిస్తే వెంటనే తెలిసేలా సాంకేతికతను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,హెల్మెట్,సీటు బెల్ట్ ధరించి వాహనాలు నడపాలని, మీ కుటుంబాలకు మీరే ఆసరా,అండ,దండ అని గుర్తుంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా సైబర్ క్రైం అధికారులను,సిబ్బందిని ఆయన అభినందించారు. సదరు మొబైల్ ఫోన్లను తమిళనాడు,తెలంగాణ,కేరళ,ఇతర రాష్ట్రాల నుండి రికవరీ చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదుదారులందరి ఎంఐఇలను సర్వీస్ ప్రొవైడర్లకు పంపించడం జరుగుతుందన్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు అద్భుతమైన టెక్నాలజీ తయారు చేసారని, సిఇఐఆర్ ద్వారా ఫోన్లను రికవరీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి, నగరంలో సైబర్ నేరాలు జరుగకుండా నిరోధించడం జరుగుతోందన్నారు. 1930 ఉపయోగాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని,అందరూ వారి సేవలను వినియోగించుకోవాలన్నారు. ప్రస్తుత కాలంలో మొబైల్ మన జీవితంలో చాలా ముఖ్యం అయ్యిందని,కావున ఈ మొబైల్ రికవరీ మీకు స్వాగతం కల్పిస్తుందని తెలిపారు. ఇప్పటి వరకు మూడు విడతలుగా ఎన్టీఆర్ జిల్లా సైబర్ క్రైం పోలీసులు మొత్తం 2,205 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి, ప్రజలకు అందచేసారన్నారు. కార్యక్రమంలో డిసిపిలు గౌతమి సాలి,కె.తిరుమలేశ్వరరెడ్డి,కెజివి సరిత,ఎడిసిపి ఉదయరాణి, ఎం.కృష్ణమూర్తి నాయుడు,ఎసివి ప్రసాద్,ఏడిసిపి జి.రామకృష్ణ,సైబర్ క్రైం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


# అమరావతి వార్త

### తిరునాళ్లకు ముస్తాబైన

## సత్రశాల శైవక్షేత్రం

**రెంటచింతల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** భక్త జనావళి హరిహర మహాదేవ... ఓం నమఃశివాయ స్మరణలతో శివరాత్రిని భక్తి తన్మయత్వంతో జరుపుకునే సమయం ఆసన్నమైంది. హిందువుల పండుగలలో మహాశివరాత్రి ఎంతో ప్రాముఖ్యమైంది. ముక్కంటిగా భక్తకోటితో నిరంతరం పూజలందుకుంటున్న అభిషేక ప్రియుడి నామస్మరణతో మహాశివరాత్రి పండుగను జరుపుకోవడానికి భక్తులు





సిద్ధమయ్యారు. ఉపవాస దీక్షలతో రాత్రంతా జాగరణ చేసి స్వామివారిని దర్శించుకునేందుకు సిద్ధమవుతున్నారు. శివరాత్రి పర్వదినాన వేడుకలకు మండలంలోని శైవక్షేత్రం సత్రశాలలోని గంగా భ్రమరాంబికా సమేత పురాతన శివాలయం ముస్తాబై ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతోంది. ఆలయానికి రంగులు వేయడంతో ఆలయ గోపురాలు, ప్రాంగణం శోభ సంతరించుకుంది. తెల్లవారుజాము నుంచే భక్తుల రద్దీ పెరగనున్న నేపథ్యంలో ఆలయ నిర్వాహకులు పగడ్బందీ ఏర్పాట్లు చేశారు. వేడుకల్లో ప్రధానమైన అభిషేకాల్లో పాల్గొనేందుకు తరలివచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా క్యూలైన్లు, బారికేడ్లు, చలువ పందిళ్లు, ఇతరత్రా ఏర్పాట్లను పూర్తి చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సౌకర్యం కల్పించారు. ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడిపేందుకు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు అమలు చేసేందుకు పోలీసులు ప్రణాళిక రూపొందించారు. ఇప్పటికే ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో పలు పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కాగా ఆదివారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి క్షేత్రస్థాయి పర్యటన చేసి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు అధికారులతో కలిసి స్వామి దర్శనానికి క్షేత్రానికి వచ్చే భక్తుల వసతి, మౌలిక సదుపాయాల కల్పన ఏర్పాట్లను పరిశీలించారు. పవిత్ర కృష్ణానదీ తీరాన పుణ్యస్నానాలు ఆచరించే స్నాన ఘట్టాలను పరిశీలించి స్నాన సమయంలో భక్తులు జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. పరిశీలనలో ఎమ్మెల్యే వెంట ఆలయ ఈఓ రామిరెడ్డి, అబ్బిరెడ్డి, రామకృష్ణ, వెంకట్రామిరెడ్డి, మల్లయ్య, సిద్ధయ్య, ఇన్నారెడ్డి, గొట్టం శ్రీనివాసంరెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు.



### తిరుణాళ్ల మహోత్సవాలకు ముస్తాబైన

## కూడలి సంగమేశ్వర ఆలయం

**నందిగామ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరుగాంచి నందిగామ మండలం



దాములూరు కూడలి శ్రీ పార్వతీ సహిత సంగమేశ్వర స్వామి దేవాలయం మహాశివరాత్రి తిరుణాల మహోత్సవాలకు విద్యుత్ దీపాలతో రంగులతో సర్వాంగ సుందరంగా స్వామి దేవాయంలో ఈ నెల 25 వ తేదీ నుంచి నాలుగు రోజులపాటు జరిగే తిరణాలకు ఉభయ తెలుగు రాష్ట్రాలలోని పలు ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భక్త సులభుడైన కోర్కెలు తీర్చే సంగమేశ్వర స్వామి దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకుంటారు. మహాశివరాత్రి పర్వదినాన కూడలి వైరా సంఘం వద్ద తెల్లవారుజాము నుండి భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుంటారు సంగం ప్రాంతంలో పితృదేవతలకు పిండ ప్రదానం తో పాటు పలు సామాజిక వర్గాల వారు జంగమయ్యకు పూజలు చేస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఈవో నారాయణ నరసింహమూర్తి ఉత్సవ కమిటీ సభ్యుడు గింజుపల్లి శ్రీనివాసరావు పర్యవేక్షణలో తిరణాలకు వచ్చే భక్తులకు తొట్టి స్నానాలు జల్లుస్నానాలు తో పాటు దుస్తులు మార్చుకునేందుకు శిబిరాలు ఏర్పాట్లు స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేశారు 25వ తేదీ మంగళవారం గణపతి పూజ స్వామి వారిని పెళ్లి కుమారుడు చేయటం పుణ్యాహవాచనం మండపారాధన అంకురారోపణ అగ్ని ప్రతిష్టాపన ధ్వజారోహణం, 26 తేదీ బుధవారం మహాశివరాత్రి పర్వదినాన స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకాలు మూలమంత్ర హోమాది క్రతువులు ఎదురుకోలోత్సవం, ఈ లింగోద్భవ సమయంలో ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ వేదికపై పార్వతీ సహిత సంగమేశ్వర స్వామి దివ్య కళ్యాణం 27వ తేదీగురువారం స్వామివారికి రుద్రాభిషేకం రుద్ర హోమం పంచసూక్త హోమాలు, బలిహరణ, 28వ తేదీ శుక్రవారం స్వామివారికి విశేష అర్చనలు రుద్రహోమం పార్వతి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ కుంకుమార్చనలు మూలమంత్ర హోమాది క్రతువులు వసంతోత్సవం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో నారాయణ నరసింహమూర్తి తెలిపారు. ప్రతిరోజు రాత్రి ఆలయ ప్రాంగణంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూచిపూడి భరతనాట్యం జానపద నృత్య ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## సమాజ పరిశుభ్రతే జీవితంగా బతికిన మహనీయుడు సంత్ గాడ్గేబాబా : ఎమ్మెల్యే మాధవి

**గుంటూరు క్రైమ్,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** సమాజాన్ని పరిశుభ్రంగా ఉంచడం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు సంత్ గాడ్గే బాబా అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ



ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.ఆదివారం సంఘ సంస్కర్త సంత్ గాడ్గే బాబా జయంతి సందర్భంగా స్థానిక సాయిబాబా రోడ్డులోని అడ్వకేట్ తుమ్మలపూడి శ్రీధర్ నివాసంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవి ముఖ్యఅతిధిగా విచ్చేసి గాడ్గే బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి,ఆయన జీవిత చరిత్రను వివరిస్తూ రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలోనే గ్రామాల పరిశుభ్రత కోసం పరితపించిన త్యాగజీవి సంత్ గాడ్గే బాబా అని, అంటరానితనాన్ని నిర్మూలించడం కోసం, మూఢనమ్మకాల నుంచి సమాజాన్ని మేల్కొల్పిన యోధుడు సంత్ గాడ్గె బాబా అని ఎమ్మెల్యే కొనియాడారు.ప్రతిరోజు ఏదో ఒక ఊరు వెళ్ళి ఊరంతా శుభ్రం చేసేవారని,బిడ్డపుడితే జంతుబలి ఇచ్చే ఆచారాన్ని మహారాష్ట్ర నుంచి తరిమివేసిన చైతన్యశీలి గాడ్గేబాబా అని,గ్రామీణ ప్రజల చైతన్యం కోసం బాబా చేసిన కృషి నాటినుండి నేటితరం వరకుస్పూర్తిదాయకమని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో కొమ్మినేని కోటేశ్వరరావు, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్,వడ్లమూడి వెంకటేశ్వరరావు, రాచకొండ నాగేశ్వరరావు, గుర్రపుశాల రామకృష్ణ, నరసింహారావు, లక్ష్మయ్య,వేయంపాటి విజయ లక్ష్మీ,లక్ష్మీ కుమారి,బి.శ్రీనివాసరావు, పరమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక అంశాలపై అవగాహన అవసరం

### -గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు తూర్పు,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** చిన్న వయసులోనే పిల్లలకు ఆధ్యాత్మిక అంశాలతోపాటు ఖురాన్ చెప్పిన దయ, కరుణ, ప్రేమతత్వాన్ని నేర్పించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. గుంటూరులోని అంజుమన్ హైస్కూల్





ప్రాంగణంలో అంజామన్ఎఇస్లామియా కమిటీ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ విశిష్టత గురించి విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అంజుమన్ ఇస్లామియా అధ్యక్షుడు, ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఆచరించే విధానాలు, వాటి వెనుక ఉన్న శాస్త్రీయ అంశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పండుగల ప్రాశస్త్యాన్ని ఇనుమడింపజేసేలా వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సంక్రాంతి సంబరాలు, క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించామని, ఇప్పుడు రంజాన్ పండుగ సందర్భంగా ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. ఖురాన్ బోధనల ప్రకారం ప్రతి ఒక్కరూ దయ, కరుణ, ప్రేమతత్వం కలిగి ఉండాలని చెప్పారు. పవిత్ర ఖురాన్ బోధనల్లో దానధర్మాలు, ఐక్యత వంటి గొప్ప లక్షణాలను ఆచరించాలని అన్నారు. ఓర్పు, స్వీయ నియంత్రణ ఆధ్యాత్మిక అంశాల ద్వారా నేర్చుకోవాలన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన పోటీ పరీక్షలు పాల్గొన్న విద్యార్థులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అభినందించారు. కార్యక్రమంలో అంజుమన్ ఎఇస్లామియా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**అమృతలూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మహాశివరాత్రి సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రముఖ ప్రసిద్ధ శైవక్షేత్రమైన గోవాడ శ్రీ బాలకోటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సతవాలు 5రోజుల పాటు అంగరంగ వైభవం నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఇఓ బి.అశోక్‌కుమార్ తెలిపారు.. మహాశివరాత్రికి శ్రీబాలకోటేశ్వర స్వామి దర్శనార్ధం చుట్టు ప్రక్కల గ్రామలతో పాటు ఇతర రాష్ట్రల నుండి లక్షలాది మంది భక్తులు గోవాడ వస్తారని తెలిపారు. శివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యర్థం చేస్తున్న ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నాయి. శ్రీబాల కోటేశ్వరస్వామి దేవస్థానాన్ని రంగురంగుల, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు ఇనుప బారికేడ్‌లతో క్యూలైన్‌లు ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రత నుండి కాపాడేందుకు భక్తుల కోసం ఆలయం చుట్టూ చలువ పందిళ్ల ఏర్పాటు చేశారు. భక్తుల రక్షణ కోసం ఆలయ ప్రాంగణంలో సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. భక్తుల దాహార్థిని తీర్చేందుకు ఆలయ ప్రాంగణం వద్ద మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటు చేస్తున్నారు. మహాశివరాత్రికి జరిగే 5రోజుల తిరునాళ్ల ఉత్సవాలు ఈ నెల 24 నుండి 28వ తేది వరకు జరుగుతాయని దేవస్థానం ఇఓ బి.అశోక్‌కుమార్ తెలిపారు. 24వ తేది ఏకాదశి రోజున శ్రీ స్వామి వారికి అభిషేకము, హుండీలు గ్రామోత్సవతో మహాశివరాత్రి మహోత్సవాలు ప్రారంభమౌతాయని తెలిపారు. గ్రామస్తులు, భక్తుల పశువులు, వాహనాలు ఆలయము చుట్టూ పదక్షణలు చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకొంటారు. శివరాత్రి సందర్భంగా 25వ తేది ధర్మాదాయ శాఖ వారిచే ఎంతో ప్రతిష్టాత్మక ముగా ఏర్పాటు చేసిన రంగురంగుల విద్యుత్ ప్రభకు శిఖర గొడుగును గోవాడ గ్రామము నుండి మేళతాళాలతో తీసుకువచ్చి ప్రభకు శిఖర గొడుగును అలంకరించి ప్రభను నిలువపెట్టి సంబరము







చేస్తారు. 25వ తేది అర్ధరాత్రి 12గంటలకు వేద పండితులు, ఋత్వికులు, అర్చక స్వాములు, గ్రామస్తులు, భక్తులు అధికారులు మేళ తాళాలతో ఆలయము చుట్టూ 3ప్రదక్షణాలు చేసి మొదట అభిషేకము ప్రారంభిస్తారు. అప్పటి నుండి భక్తుల కోరిక మేరకు 26 వ తేది ఉదయం 7.30గంటల వరకు దేవస్థానం గర్భాలయములో అభిషేకాలు నిర్వహిస్తారు. గర్భాలయ అభిషేకం టిక్కెటు ధర రూ.2వేలు, ఉదయం 8నుండి రాత్రి 10గంటల వరకు. ఉచిత, విఐపి దర్శనము, ప్రత్యేక దర్శనములు నిర్వహిస్తారు. ఇదే రోజు ఉదయం 8 నుండి సాయంత్రం 4గంటల వరకు ప్రత్యేక అభిషేక మండపము నందు అభిషేకాలు జరుగును. దీని టిక్కెటు ధర రూ.200లు రాత్రి 10గంటలకు లింగోద్భవ కాల అభిషేకము ప్రారంబి స్తారు. మహాశివ రాత్రి రోజు నిరంత రము శ్రీ స్వామి వారి ఉచిత దర్శనము కొన సాగుతుందని ఇఓ అశోక్‌కుమార్ చెప్పారు. 26వ తేది ఉదయం 6 గంటల నుండి వేద పండితులు ఋత్వి కులు, అర్చక స్వాముల సమక్షంలో ప్రారంభించబడిన దర్శనములు, అభిషేకములు రాతి 9గంటల వరకు కొనసాగుతుంది అనంతరము రాత్రి 10.30గంటలకు లింగోద్భవకాల అబిషేకము ప్రారంభిస్తారు. రాహుకేతు మండపములో అభిషేకము టిక్కెట్టు ధర రూ.500. శివరాత్రికి భక్తుల సౌకర్యార్థం పొన్నూరు, తెనాలి, గుంటూరు, బాపట్ల, రేపల్లె ఆర్‌టిసి డిపోల నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా గోవాడ గ్రామ పంచాయతీ వారు ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇస్తారు. గోవాడలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు శ్రీ బాలకోటేశ్వరస్వామిని దర్శించుకొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఇఓ అశోక్‌కుమార్ కోరుతున్నారు.



ఇఓ అశోక్‌కుమార్,

## కోటప్పకొండలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

**నరసరావుపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండలో శానిటేషన్ మెరుగుదలకు గత వారం పది రోజులుగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 26వతేదీన జరిగే కోటప్పకొండ తిరునాళ్ళ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి స్థాయిలో చేపట్టడం జరిగిందన్నారు. 20 లక్షల మంది భక్తులు హాజరయ్యే తిరునాళ్ళ కార్యక్రమానికి ఎక్కడా ఎటువంటి లోపాలు లేకుండా ఏర్పాట్లను చేశామన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా భక్తుల పుణ్యస్నానాల ఆచరణ కొరకు కెనాల్స్ వద్ద సౌకర్యాలు కల్పించామన్నారు. పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా ప్రత్యేక శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలుగుదేశంపార్టీ నాయకులతో పాటు బిజెపి, జనసేన నాయకులు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో పాల్గొన్నారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.



## ముక్త్యాల కృష్ణానది ఒడ్డునగల ప్రాచీన శిలాశివాలయంలో శాస్త్రోక్తంగా సంప్రోక్షణ

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త : శివరాత్రి పర్వదిన వేడుకలు ఈనెల26 నుండి ప్రారంభం కానుండగా దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొంది, కాశీలో గంగానది ఉత్తరవాహిణిగా ప్రవహిస్తున్న రీతిలో పవిత్ర కృష్ణానది ఉత్తరవాహిణిగా పురాణకాలం నుండి విఖ్యాతి గడించిన జగ్గయ్యపేట మండలం ముక్త్యాల గ్రామంలో ఆలయాల శుద్ధి కార్యక్రమాలను పూర్తిచేశారు. ఈక్రమంలో భాగంగా కృష్ణానది ఒడ్డునగల వెయ్యేండ్ల నాటి ప్రాచీన శిలా శివాలయంలో ఆదివారం దేవాదాయశాఖ అధికార యంత్రాంగం శాస్త్రోక్తంగా సంప్రోక్షణ నిర్వహించింది. ఆలయ కార్యనిర్వహణాధికారి సురేష్‌బాబు, కెసిపి సంస్థల ప్రతినిదులు రామ్‌ప్రసాదు, అర్చకులు శివయ్య తదితర గ్రామ భక్తులు, పురోహితులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారికి పలురకాల అభిషేకాలు, పుష్పార్చన నిర్వహించారు.

**కన్నుల పండువగా శ్రీనివాసుని కళ్యాణం:** జగ్గయ్యపే పట్టణ శివారులోని విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ (విఎస్‌పి) టౌన్‌షిప్‌లోగల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో శ్రీభూదేవి సమేత శ్రీనివాసుని కళ్యాణ వేడుక కన్నుం పండువగా జరిగింది. వార్షికోత్సవంలో భాగంగా శనివారం రాత్రి నిర్వహించిన ఈకళ్యాణంలో స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. విఎస్‌పి పూర్వ ఉద్యోగి విజయవాడకు చెందిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ బి భీమరాజు-వెంకట సూర్య



నాగదుర్గ దంపతులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు టిఎల్ఎన్ ఆచార్యులు, తిరునగరి సంపత్, జానికీరామ్ యాగ్నిక నిర్వహణలో స్వామివారి కళ్యాణమహోత్సవం నిర్వహించారు. స్టీల్‌ప్లాంట్ ఇన్‌ఛార్జి నాగరాజు, జెఎల్ఎం డాక్టర్ కుసుమ నరేష్, పూర్వ ఉద్యోగులు ఆంజనేయులు, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సినీ సౌరభాలు

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై మహతీ స్వరసుధ రజతోత్సవ వేడుకల సందర్భంగాద ఆదివారం ద్వితీయ కార్యక్రమంలో జరిగిన సినీ సౌరభాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.తొలుత చార్టర్డ్ అకౌంటెంట్ జి సాయిబాబు,సాహితీ ప్రియులు పచ్చి పులుసు సూర్యనారాయణ,కె.శ్రీధర్ బాబు,బొబ్బిళ్ళ వెంకటేశ్వరరావు,మన్నవ సుబ్బారావు,ఆలయ కమిటీ సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.గాయని గాయకులు పత్రి నిర్మల,జి.హరికృష్ణ,డాక్టర్ ఏ.వీర రాఘవ,ఎస్‌కె రసూల్‌బాబు, బి.కృష్ణప్రసాద్,కీబోర్డు కె.రవి, ఎస్‌కె వలీ,సిహెచ్ రాజ్యలక్ష్మీ,ఎంఎం ప్రసన్న లక్ష్మీ,ఎండి జరీనా,జి.సువర్ణ విద్య,వి.రాజేశ్వరీ దేవి,సిహెచ్ సుధా శ్రీనివాస్,బి.ప్రద్యుమ్న,సత్యోద్భవి లు తమ గాత్రధారణలో అలనాటి మేటి చిత్రాల్లోని పలు మధుర గీతాలను శ్రావ్యంగా ఆలాపించారు.కీబోర్డుపై రవిబాబు,తబలపై ఎస్.వెంకట్,ప్యాడ్స్‌పై టి.ఈశ్వర్ వాయిద్య సహకారం అందించారు.కె.మదన్మోహన్ రావు కార్యక్రమాన్ని ప్రర్యవేక్షించారు.



## శ్రీ రామేశ్వరాలయంలో ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవాలు

**తెనాలి, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త :** పరశురామ ప్రతిష్టితమైన శ్రీ పర్వత వర్ధనీ సమేత శ్రీ రామేశ్వర స్వామి వారి ఆలయంలో పంచాహ్నిక దీక్షగా ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవాలు స్థానిక గంగానమ్మపేటలో వేంచేసియున్న శ్రీ రామేశ్వర స్వామి సన్నిధానంలో ఆదివారం మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభ సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో విశేషంగా అభిషేక పూజలు నిర్వహించారు. కోలాట భజనలతో ఆధ్యాత్మిక సేవలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈఓ వి.వి.రమణకుమారి ఉత్సవ నిర్వహణను మీడియాకు వివరించారు. అర్చక స్వామి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదిన ప్రాధాన్యతా క్రమంలో నిర్వహించే విశేష పూజలు అభిషేకరముల సమయంలో స్వామి వారిని స్వయంగా దర్శించుకునే భక్తులకు గ్రహదోషాలు తొలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక స్వాములు, భక్తులు విశేషంగా పాల్గొన్నారు.



## పరమ శివుని భక్తుల కోసం కోటప్పకొండ చిత్రం : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** పరమ శివుని భక్తుల కోసమే కోటప్పకొండ చిత్రాన్ని రూపొందించడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఆదివారం అనుపమ ఆర్ట్స్ పతాకంపై సినీ దర్శకులు



దిలీప్ రాజా నిర్మాతగా చిత్రీకరించిన కోటప్పకొండ ఓటిటి చిత్రం ప్రివ్యూ షోను నరసరావుపేటలో ఎమ్మెల్యే అరవింద్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కోటప్పకొండ చిత్రంలో మహిమాన్విత పుణ్యక్షేత్రం స్థల పురాణాన్ని, త్రికోటేశ్వరస్వామి మహిమలను చూపించడం జరిగిందన్నారు. దర్శకులు నరేష్ ఢోజీ, మణివరణ్, నటీ నటుల వద్ద నుండి అద్భుతంగా నటనలను తీసుకున్నారని అభినందించారు. కోటప్పకొండ యధార్థ చరిత్రలో గతంలో ఎవరూ తెరకు ఎక్కించలేదన్నారు. ఇది తొలి ప్రయత్నం అన్నారు. శివరాత్రి జాగరణకు 20 లక్షల మంది భక్తులు తరలిరావడం జరుగుతుందన్నారు. దర్శకులు మణివరణ్, నిర్మాత దిలీప్‌రాజా మాట్లాడుతూ నటుడు, జానపద హీరో నరసింహరాజు పరమశివునిగా అద్భుతంగా నటించారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు నటీనటులైన బస్తాప్ కోటేశ్వరరావు, మాణిక్‌రెడ్డి, యర్రబాబు, అమర్నాధ్, సునీత, సత్యదేవ స్వామి, తపస్విన్, స్తాలిలను సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రామకృష్ణ కొండలరావు బహుదూర్, కడియాల రమేష్, నల్లపాటి రాము తదితరులు పాల్గొన్నారు.

## మాచర్లలో వైభవంగా గాయత్రి మహాయజ్ఞం

**మాచర్ల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** మానవాళి సన్మార్గం వైపు పయనించాలనే ఆకాంక్షతో అఖిల విశ్వ గాయత్రి పరివార్ శ్రాంతి కుంజ్ హరిద్వార్ మాచర్ల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ గాయత్రి మహాయజ్ఞ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీగాయత్రి కలశ శోభాయాత్ర శుక్రవారం స్థానిక కోదండ



రామాలయం నుంచి లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవస్థానం వరకు కలశయాత్ర వైభవంగా జరిగింది. ఆలయంలో మహిళా భక్తులు పెద్దఎత్తున కలశాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 108 జ్యాగాయత్రి మహాయజ్ఞం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆలయంలో గాయత్రి దీప మహాయజ్ఞం జరిపారు. మాచర్ల మండలం జమ్మలమడక గ్రామ సమీపంలోని కురుమామిళ్ళమ్మ దేవాలయ ఆవరణ ప్రాంగణంలో శ్రీగాయత్రి యజ్ఞం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు పెద్దఎత్తున అన్నదానం చేపట్టారు. యజ్ఞ కార్యక్రమాన్ని తిలకించేందుకు పరిసర గ్రామాల భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో ఖండే శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణంలోని కాకతీయ కళ్యాణ మండపంలో వంకాయలపాటి చంద్రశేఖర్ దశదిన కార్యక్రమంలో ఆదివారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ వారు సమాజానికి చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో కన్నా వెంట వివిధ హోదాలలో ఉన్న పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు పాల్గొన్నారు.



## చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి : తహశీల్దార్ ధనలక్ష్మి

**పెదకూరపాడు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** చదువుతో పాటు క్రీడలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని తహశీల్దార్ నీలి ధనలక్ష్మి అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో జిల్లాస్థాయిలో జరిగిన వాలీబాల్, కబడ్డీ, మహిళలు, పురుషులకు వేరు వేరుగా జరిగిన వంద మీటర్ల పరుగుపందెం, షాట్‌పుట్ పోటీలు ముగిసినట్లు జనచైతన్య సమితి కార్యదర్శి తుళ్ళూరి సాంబశివరావు ఆదివారం



తెలిపారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వశాఖ, నెహ్రూయువకేంద్ర గుంటూరు సౌజన్యంతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో పెదకూరపాడులోని జిఆర్‌సిఆర్‌కే శ్రీ చైతన్య స్పోర్ట్స్ అకాడమి క్రీడా ప్రాంగణంలో జరిగిన పోటీలలో విజేతల వివరాలను వివరించారు. విజేతలకు ఈ సందర్భంగా జరిగిన షీల్డ్, ప్రశంసాపత్రాల పంపిణీలో తహశీల్దార్ ధనలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వాలీబాల్ పోటీలలో పెదకూరపాడుకు చెందిన జిఆర్‌సిఆర్‌కే శ్రీ చైతన్య స్పోర్ట్స్ అకాడమి టీం ప్రథమ స్థానంలో విజేతగా నిలవగా మేడికొండూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన టీం ద్వితీయ స్థానంలో విజేతగా నిలిచినట్లు వివరించారు. కబడ్డీ పోటీలలో పెదకూరపాడుకు చెందిన టీం ప్రథమ స్థానంలో జిఆర్‌సిఆర్‌కే శ్రీ చైతన్య స్పోర్ట్స్ అకాడమి టీం ద్వితీయ స్థానంలో విజేతగా నిలిచారు. వంద మీటర్ల మహిళల పరుగు పందెంలో హాసిని ప్రథమ స్థానంలో వార్షిక ద్వితీయ స్థానంలో విజేతగా నిలిచారు. షాట్‌పుట్ లో జ్యోతి ప్రథమస్థానంలో కావ్య, ద్వితీయస్థానంలో, దీక్షిత తృతీయ స్థానంలో విజేతగా నిలిచారు. పురుషుల విభాగంలో 100 మీటర్ల పరుగుపందెంలో సూర్య ప్రథమస్థానంలో, అశోక్ ద్వితీయ స్థానంలో, బాలాజీ తృతీయ స్థానంలో విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. షాట్ పుట్ పోటీలలో వెంకట్ ప్రథమస్థానంలో, సూర్య ద్వితీయ స్థానంలో, బ్రహ్మం తృతీయ స్థానంలో విజేతలుగా నిలిచారని సాంబశివరావు వివరించారు. విజేతలకు తహశీల్దార్ నీలి ధనలక్ష్మి, గుత్తా రాము, నెహ్రూ యువకేంద్ర ప్రశంసాపత్రాలతో పాటు షీల్డ్‌లను విజేతలకు బహూకరించారు. ఈ కార్యక్రమంలో జిఆర్‌సిఆర్‌కే శ్రీచైతన్య స్పోర్ట్స్ అకాడమి డైరెక్టర్ గుత్తా రాము, పెదకూరపాడు శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ గుత్తా కవిత, పెదకూరపాడు విఆర్‌ఓ శ్రీలక్ష్మి, బలుసుపాడు విఆర్‌ఓ శ్రీకాంత్, లింగంగుంట్ల విఆర్‌ఓ షేక్.జాన్‌సైదా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అంకమ్మతల్లి 56వ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**రాజుపాలెం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాజుపాలెంలో వేంచేసియున్న శ్రీ అంకమ్మతల్లి 56వ వార్షికోత్సవ తిరునాళ్ళను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తిరునాళ్ళ సందర్భంగా అమ్మవారికి వివిధ రకాల విశేష





పూజలు, అలంకరణలను నిర్వహించారు. రాజుపాలెంతో పాటు పరిసర గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకొని పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముందుగా ఆయనకు ఆలయ అర్చకులు, గ్రామ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి కరుణతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రైతన్నలు పాడి పంటలు బాగా పండి ఆనందంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలియజేశారు. తిరునాళ్ళ సందర్భంగా ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు తోట నరసయ్య, పల్లపాటి పెద్దిరాజు, గంగిరెడ్డిపాలెం సర్పంచ్ ఆసుల జగన్, పసుపులేటి వెంకటస్వామి, గ్రంధి సదాశివరావు, కనదం శ్రీనివాసరావు, పగడాల శ్రీనివాసరావు, పులిబండ్ల సాంబశివరావు, నారపుశెట్టి కోటేశ్వరరావు, నారపుశెట్టి అంకమ్మరావు, పెద్దింటి శ్రీనివాసరావు, వాస వెంకటేశ్వర్లు, చౌక్కా శ్రీనివాసరావు, చౌక్కా గాలయ్య, గుర్రాల జగన్మోహన్‌రావు, కేదారి రమేష్, చౌక్కా రాంబాబు, తమటం వీరయ్య, జంగం రాజా, పెమ్మా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అపహరణకు గురౌతున్న మంచినీటి పంపులు

**పిట్టలవానిపాలెం, ఫిబ్రవరి23,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పిట్టలవానిపాలెం గ్రామపంచాయతీ శివారు మన్నెంవారిపాలెం దగ్గర ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కన ప్రజలకు ఎన్నో ఏళ్ల నుండి దాహార్తి తీరుస్తూ, మంచినీరు అందిస్తున్న 3 పంపులను కొందరు దొంగలు శుక్రవారం రాత్రి అపహరించారు.ప్రజా బాహుళ్యానికి, గ్రామానికి దగ్గరలో పిట్టలవానిపాలెం కొత్తపాలెం ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కన ఉన్న ఈ మంచినీటి పంపు లను రాత్రివేళలో దొంగిలించిన దొంగలపై గ్రామపంచాయతీ సిబ్బంది వెంటనే చందోలు పోలీస్ స్టేషన్ లో కేసుపెట్టి, వారి ఆచూకీ కనిపెట్టవలసిందిగా ప్రజలు కోరుచున్నారు. లేనిచో ఈ వేసవికాలములో ఐరన్ పంపులు అపహరణకు గురైయేఅవకాశం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పోలీస్‌శాఖ స్పందించి దొంగలను పట్టుకుని, కఠినంగా శిక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## అంబేడ్కర్ వారసులుగా యువత ఎదగాలని

### -అంబేడ్కర్ చైర్ ముగింపు సభలో ఆచార్య నాలాది శామ్యూల్ వెల్లడి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** ఏ దేశంలో నైన మత విభేదాలు ఉన్నట్లయితే ఆ దేశం అభివృద్ధికి దూరంగా ఉండడంతో పాటు దేశ నిర్మాణం కూడా జరగదని ఏఎన్‌యు లోని సెంటర్ ఫర్ డాక్టర్ అంబేడ్కర్ చైర్ పూర్వ విభాగాధిపతి ఆచార్య నాలాది శామ్యూల్ అన్నారు.విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులుగా అంబేడ్కర్ విజన్ ఆన్ ఇంటర్‌ప్లే ఆఫ్ సోషియో పొలిటికల్ ఎకనామిక్ ఫ్యాక్టర్స్ ఇన్ ఇండియా అనే యూజిసి జాతీయ సదస్సు ముగిసింది. ముగింపు కార్యక్రమంలో పరిశోధకులను,అధ్యాపకులను ఉద్దేశించి ఆచార్య శామ్యూల్ ముఖ్యఅతిధి సందేశం ఇచ్చారు.ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చాలా దేశాలు అభివృద్ధికి నోచుకోని స్థితిలో ఉన్నాయంటే అక్కడ అంబేడ్కర్ వంటి మహానుభావులు రాసిన రాజ్యాంగం లేకపోవడమే కారణమన్నారు.మతాన్ని రాజకీయాలకు అతీతంగా ఉంచాలి కానీ రాజకీయాలకు అనుకూలంగా వాడుకోవద్దని సూచించారు.నేటి యువత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకొని ఆయన వారసులుగా ఎదగాలని,బడుగు బలహీన వర్గాలు 85శాతం ఉన్న దేశంలో మనం ఉన్నామని వారందరూ ఏకతాటిపైకి వచ్చి అంబేడ్కర్ ఆశించిన విధంగా దేశాన్ని ముందుకు నడిపించాలని కోరారు.అంబేడ్కర్ చైర్ విభాగాధిపతి ఆచార్య వై.అశోక్‌కుమార్ మాట్లాడుతూ సదస్సుకు 40పరిశోధన పత్రాలు వచ్చాయని ఆ పరిశోధన పత్రాల్లో సూచించిన విధంగా ముఖ్యమైన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వివరించారు.ఈ సదస్సులో భారతి దాసన్ యూనివర్సిటీ కి చెందిన ప్రొఫెసర్ వెంకటాచలం మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి,అంబేడ్కర్ కు దేశం ఎప్పుడు రుణపడి ఉంటుందన్నారు.డాక్టర్ మద్దు అంకయ్య మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను అమలు పరచాలంటే ప్రతి ఒక్కరూ సమానత్వ భావన చూపాలన్నారు.డాక్టర్ భవాని,డాక్టర్ లావణ్య మాట్లాడుతూ అంబేడ్కర్ చూపిన మార్గంలో నడవబట్టే తాను ఉన్నతస్థితిలో నిలిచినట్లు వివరించారు.బాబు జగ్జీవన్ రామ్ చైర్ డైరెక్టర్ ఆచార్య పిజే రత్నాకర్ మాట్లాడుతూ అంబేడ్కర్‌ను నాలెడ్జ్ శిఖరంగా అభివర్ణిస్తారని కానీ మనదేశంలో ఆయనకు ఎంతవరకు ప్రాధాన్యత ఇస్తున్నామో గుర్తు చేసుకోవాలన్నారు.అంబేడ్కర్ చైర్ అసిస్టెంట్ ప్రొఫెసర్,సదస్సు కోశాధికారి డాక్టర్ కె.అబ్రహం లింకన్ మాట్లాడుతూ దేశంలో సమానత్వం పరిఢవిల్లాలని అంబేడ్కర్ ఓటుహక్కును ప్రతి ఒక్కరికి అందించేలా చట్టం తీసుకువచ్చారని గుర్తుచేశారు.ఈ సదస్సులో విద్యా విభాగం అధ్యాపకులు డాక్టర్ ఎం.వసంత రావు ప్లీనరీ సెషన్ నిర్వహించారు.కార్యక్రమంలో విభాగం సిబ్బంది డాక్టర్ వి.శ్రీనివాస్,ఎన్. అబ్రహం,పరిశోధకులు జె.అనిల కుమార్,బి.కోటి యాదవ్,రంగనాథ్, రత్నశేఖర్, అనురాధ, అభిషేక్,బాజీ, రవివర్మ పాల్గొన్నారు.

## శ్రీయోగానంద లక్ష్మీనృశింహస్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేత

**నరసరావుపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** పట్టణంలోని కోట సెంటర్ సమీపంలో గల పులుపులవారివీధిలో వేంచేసియున్న వీరాంజనేయ సహిత శ్రీయోగానంద లక్ష్మీనృశింహస్వామి దేవాలయ రాతి నిర్మాణానికి ఆదివారం భక్తులు విరాళం అందజేశారు. కూనిశెట్టి లక్ష్మయ్య దేవాలయానికి తన సతీమణి స్వరాజ్యలక్ష్మి జ్ఞాపకార్థం రూ.లక్షా 1116లను అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో దాత లక్ష్మయ్యను ఘనంగా సత్కరించారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. స్వామివారి ఆశీస్సులు ఆ కుటుంబంపై సంపూర్ణంగా ఉండాలని ఆకాంక్షించారు.



## జనసేన నాయకులతో ఎమ్మెల్యే కన్నా సమావేశం

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** పట్టణంలోని కార్తీకేయ రెసిడెన్సీలో ఆదివారం జరిగిన జనసేన నియోజకవర్గ సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు - కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించిన విధంగానే ప్రజలు ఓటు వేయాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కోరారు. కార్యక్రమంలో జనసేన, టిడిపి నాయకులు, గ్రాడ్యుయేట్స్ పాల్గొన్నారు.

## చెత్త పన్నును రద్దు చేయటంతో ప్రజలలో హర్షం : పెంటేలబాలాజి

**చిలకలూరిపేట, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** నగర, పట్టణాలలో గత ప్రభుత్వం విధించిన చెత్త పన్నును కూటమి ప్రభుత్వం రద్దు చేయటం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని జనసేన పార్టీ సెంట్రల్ కో కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2024 డిసెంబర్ 31నుంచి చెత్త పన్ను రద్దు అమలులోకి వచ్చినట్లుగా పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రకటించింది అని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ నిర్ణయంతో అన్నినగర పురపాలక సంస్థలలోని ప్రజలకు పన్ను భారం తగ్గిందన్నారు. 2021 లో ప్రారంభించిన ఈ విధానంతో సుమారు రూ.187కోట్ల రూపాయలు వసూలు చేశారని బాలాజి తెలిపారు. వైసిపి ప్రభుత్వ పతనానికి చెత్త పన్ను విధింపు ఒక కారణమని బాలాజి అన్నారు.



## బిసి సంఘాల ఆధ్వర్యంలో సంత్ గాడ్గే బాబా జయంతి

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** బిసి సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్‌జిఓ సెంటర్‌లో పి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం సంత్ గాడ్గే బాబా 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గాడ్గే బాబా



చిత్రపటానికి సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిసి సంఘ నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురువు, స్వచ్ఛభారత్ పితామహుడు, పరిశుభ్రతే దైవమని భావించిన తొలి సంఘసంస్కర్త గాడ్గే బాబా అని కొనియాడారు. చీపురుతో వీధుల్ని, కీర్తనలతో మస్తిష్కాలనీ శుభ్రం చేసిన వాగ్గేయకారుడు సంత్ గాడ్గే బాబా అని గుర్తు చేశారు. సామాజిక న్యాయం కోసం పరితపించిన సాంఘిక విప్లవకారుడు , సమస్త ఛాందసాలనూ హేతువుతో ఖండించిన సాధువు అని అన్నారు. ప్రకృతిని కాపాడుకోవాలని చెప్పిన పర్యావరణ వాది, తన జీవితాన్ని సమాజానికి అర్పించిన సర్వసంగ పరిత్యాగి సంత్ గాడ్గే బాబా అని ఆయన జీవిత చరిత్ర నేటి రేపటి యువతరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు కుమ్మరి దస్తగిరి, చింకా అంకమ్మరావు, ఛావల వెంకటేశ్వర్లు, పిక్కిలి రత్తయ్య, బొంత కోటయ్య, అబ్బూరు కొండలు, పిక్కిలి శివ, యర్రగొర్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేయాలి

**గుంటూరు విద్య,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** షెడ్యూల్డ్ కులాల సామాజిక, సాంఘీక,ఆర్థికాభివృద్ధికి దోహదపడే ఎస్సీ కార్పొరేషన్‌కు తక్షణం నిధులను విడుదల చేయాలని సర్వాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కు విజ్ఞప్తి చేశారు. వైసీపీ హాయాంలో ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం అయిందని,ఎస్సీ ఉపకులాల వారికి కులవృత్తుల పరంగా ఎస్సీ కార్పొరేషన్‌కు నిధులు లేకపోవడంతో సామాజికాభివృద్ధి కుంటుపడిందన్నారు. నిధులు విడదల కాకపోవడం వలన ఎస్సీ ఉపకులాల వారికి స్వయం ఉపాధి పరంగా బ్యాంకులు రుణాలు మంజూరు చేయలేక పోయాయన్నారు.బ్యాంకులు ఎస్సీలకు రుణాలు అందించాలంటే మ్యాచింగ్ గ్రాంటు కూడా అవసరం అని,అలాంటి గ్రాంట్లు ప్రభుత్వం విడుదల చేయకపోతే బ్యాంకులు రుణాలు ఇవ్వని సరిస్థితులు ఉన్నాయన్నారు.ఇప్పటికైనా ఎస్సీ కార్పొరేషన్‌కు తగినన్ని నిధుల విడుదల చేసి ఎస్సీ యువత వారి కాళ్ళపై వారు నిలబడడానికి తగిన స్వయం ఉపాధి పథాకలకు రుణాలు అందించే విధంగా ఎస్సీ కార్పొరేషన్లు సిద్ధం చేయాలని కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నిధులు మంజూరు కు చర్యలు తీసుకోవాలని యేసుబాబు మాదిగ కోరారు.



## ఘనంగా రోటరీ దినోత్సవ వేడుకలు

**చిలకలూరిపేట, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** చిలకలూరిపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో ఉన్న రోటరీ కమ్యూనిటీ హాల్ నందు రోటరీ దినోత్సవ



వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న రోటరీ జిల్లా మాజీ గవర్నర్ జాస్తి రంగారావు మాట్లాడుతూ ప్రపంచ శాంతి, పరస్పర స్నేహం, సేవాభావాలతో 1905 సంవత్సరం ఫిబ్రవరి 23వ తేదీన పాల్‌హారీస్‌తన 4గురు స్నేహితులతో రోటరీ ఇంటర్‌నేషనల్ క్లబ్‌ను స్థాపించాడన్నారు. ఇప్పటివరకు 200ల దేశాలలో వేల క్లబ్‌లు, లక్షల సభ్యులు చేరి సేవారంగంలో ముందున్నారని అన్నారు. గల్లా సాంబశివరావు మాట్లాడుతూ పోలియో మహమ్మారిని ప్రపంచం నుండి పారద్రోలిన ఘనత రోటరీదేనని అన్నారు. అనంతరం సి.ఏ.యమ్.పి.ఆర్గనైజేషన్ సాంబశివనగర్ వారికి న్యూట్రిషన్‌లో భాగంగా 50 కేజీల కందిపప్పును అందజేశారు.కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఆళ్ళ వేమనరెడ్డి ఉప్పుటూరి ప్రసాద్ కాపు వెంకటరావు, యమ్. లక్ష్మినారాయణ, టి. వెంకటేశ్వరరావు, ముక్తార్ అహమ్మద్, కొల్లా శివప్రసాద్, ధూళిపాళ్ళ వెంకటరావు, గోగినేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ చర్చ పై మాజీమంత్రి అంబటికి సవాల్

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** మాజీమంత్రి అంబటి రాంబాబు బహిరంగ చర్చకు రావాలని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ భీమినేని వందనాదేవి సవాల్ విసిరారు.



ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. తమ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అంబటి రాంబాబుకు మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. శాసనసభ్యునిగా అనేక పర్యాయాలు కన్నా లక్ష్మీనారాయణ ప్రజలకు సేవలందించారని గుర్తు చేశారు. మంత్రిగా ఉన్న సమయంలో అంబటి రాంబాబు పాలన మొత్తం అవినీతిమయం అన్నారు. రైతులకు గత ప్రభుత్వ హయాంలో అన్యాయం జరిగిందన్నారు. ప్రజల గురించి మాట్లాడే అర్హత వైకాపాకు లేదని మహిళా నాయకులు భీమినేని వందనాదేవితో పాటు సుశీల, రాజేశ్వరి, ఆండాళ్ళు, సీతమ్మ, రజిని, సీతమ్మ, మల్లేశ్వరి పాల్గొన్నారు.

## అన్నమయ్య గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

**గుంటూరు విద్య,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** సెంట్రల్ ఎక్సైజ్ శాఖలో ఉద్యోగ విరమణ చేసి, గుంటూరులో అన్నమయ్య గ్రంధాలయాన్ని



నిర్వహిస్తున్న లంకా సూర్యనారాయణ కు మార్కెట్లోకి రాని రెండు సినిమా పుస్తకాలను సెంట్రల్ ఎక్సైజ్ పెన్షనర్ల సంఘం బహుకరించింది.ఆదివారం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని అన్నమయ్య గ్రంధాలయంలో జరిగిన కార్యక్రమంలో సెంట్రల్ ఎక్సైజ్ పెన్షనర్ల సంఘ నేత గుమ్మడి సీతారామయ్య చౌదరి ఆధ్వర్యంలో ఎన్టీఆర్,ఎల్ విజయలక్ష్మి లపై నూతనంగా ప్రచురించిన పుస్తకాలను గ్రంధాలయానికి అందజేశారు.ఈ సందర్భంగా పెనషనర్ల సంఘ నేతలు టి.వివేకానంద, జి.సీతారామయ్య చౌదరి మాట్లాడుతూ ఎన్టీఆర్ అరుదైన ఫోటోలు,నేటి తరానికి తెలియని ఎల్ విజయలక్ష్మి సినీ జీవిత గాధ ఈ పుస్తకాల ప్రత్యేకత అన్నారు.బహుభాషా నటిగా నాట్యతారగా పేరొందిన ఎల్.విజయలక్ష్మి గ్రీన్ కార్డు సాధించి ప్రస్తుతం వాషింగ్టన్ లో స్థిరపడ్డారన్నారు.ప్రజా వినియోగానికి గ్రంధాలయంలో ఈ పుస్తకాలు అవసరమని భావించామన్నారు.పుస్తక రూపకర్తలు చిన్ని శ్రీనున (రాజమండ్రి),కంపల్లె రవిచంద్రన్ (తిరుపతి) కోరిక మేరకు పుస్తక తొలి ప్రతులను గుంటూరులో పేరున్న అన్నమయ్య గ్రంధాలయానికి అందజేస్తున్నామన్నారు.అన్నమయ్య గ్రంధాలయ వ్యవస్థాపకులు లంకా సూర్యనారాయణ మాట్లాడుతూ గ్రంధాలయ అభివృద్ధికి విశ్రాంత ఉద్యోగులుచేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సెంట్రల్ ఎక్సైజ్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు టి.వివేకా నంద,గుమ్మడి సీతా రామయ్య చౌదరి,పి.వి.సత్యనారాయణ, పి.కోటేశ్వర రావు,లైబ్రేరియన్ సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## గొర్రే శివను పరామర్శించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

**నాదేండ్ల, ఫిబ్రవరి23,ప్రభాతవార్త:** సాతులూరు మాజీ ఎమ్.పి.టి.సి.సభ్యులు గొర్రె శివ అనారోగ్యంతో గుంటూరు వైద్యశాలలో చికిత్స పొందుతూ ఉండటంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ శుక్రవారం వైద్యశాలకు వెళ్ళి శివను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితులను గురించి అడిగి తెలుసుకుని శివకు ధైర్యం చెప్పారు.



## ఘనంగా శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

**నరసరావుపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** వినుకొండరోడ్డులో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయస్వామి 27వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు పరుచూరి ఉదయ్‌కిషోర్ ఆధ్వర్యంలో స్వామివారికి తెల్లవారుజాము నుండే ప్రత్యేక అలంకరణలు, ఆకుపూజలు ఘనంగా జరిగాయి. స్వామివారికి ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు పంచామృత స్నపన, సహస్ర తమలార్చన నిర్వహించారు. అదే విధంగా శ్రీనివాసకాలనీలో స్వామివారి ఉత్సవం విగ్రహంతో నగరోత్సవాన్ని నిర్వహించారు. పట్టణ, పరిసర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని పూజల అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. రాత్రి ఆలయ ఆవరణలో భజనలు, కోలాటాలు నిర్వహించారు.



## ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించిన తెదేపా నాయకులు

**చిలకలూరిపేట, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరుతూ టిడిపి నాయకులు పట్టణ వ్యాపార ప్రముఖులు ఆదివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పలు వ్యాపార సంస్థల నిర్వాహకులను కలిసి ఆలపాటిని గెలిపించాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. పట్టణంలోని మెయిన్ బజార్, చిన్న రథం సెంటర్, పొట్టిశ్రీరాములు వీధి, మద్ది మల్లయ్య వీధి తదితర ప్రాంతాలలో ఆలపాటికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కనమర్లపూడి రమేష్, కొత్తమాసు శ్రీనివాసరావు, అమరామణికుమార్, మేళ్ళ చెరువు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**నరసరావుపేట క్రైం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట గుర్తు తెలియని మృతదేహాన్ని ఆదివారం సాయంత్రం స్థానికులు గుర్తించారు. వన్‌టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌చరణ్ వివరాలను తెలియజేశారు. గుర్తు తెలియని మగ వ్యక్తి వయస్సు 32 - 35 సంవత్సరాలు ఉంటుందన్నారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదుట చనిపోయి ఉండటంతో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించామన్నారు. మృతుని ఆచూకి తెలిసినవారు స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సి.ఐ. విజయ్‌చరణ్ ఈ సందర్భంగా తెలియజేశారు.



## తిరునాళ్ళలో మంచి కళారూపాలను ప్రదర్శించండి : ఈదర గోపిచంద్

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** తిరునాళ్ళలో మంచి కళారూపాలను ప్రదర్శించాలని మంచి చిత్రాల అభిమాన సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఈదర గోపిచంద్ ఆదివారం విజ్ఞప్తి చేశారు. యువతను పాడు చేసే విధంగా దైవానికి అపచారంగా ప్రభలపై ప్రదర్శింపబడే అసభ్యకర డ్యాన్సులను అరికట్టాలన్నారు. గత ఐదారేళ్ళుగా సినీ ఆర్కెస్ట్రా పేరుతో అశ్లీల పాటలు, ఐటమ్ సాంగ్స్, దారుణమైన ధ్వని కాలుష్యంతో భక్తులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. శాస్త్రీయ నృత్యాలు, పద్య నాటకాలు, కోలాటాలు, ఏకపాత్ర అభినయాలు, హరికథ, బుర్రకథ ప్రదర్శించాలని ఈ సందర్భంగా ఈదర గోపిచంద్ కోరారు.

## వారబంధితో రైతాంగానికి తీవ్ర నష్టం

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** నాగార్జునసాగర్ పరిధిలో వారబంధి అమలుతో రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుందని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా రైతు విభాగం అధ్యక్షులు అన్నెం పున్నారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ ప్రస్తుతం సాగర్ ఆయకట్టు కింద వేల ఎకరాలు రెండవ పంటలో సాగవుతున్నాయన్నారు. మొక్కజొన్న, వరి, మినుము, పెసర సాగులో ఉందన్నారు. ఈ నెల 28 నుండి వారబంధి అమలు చేయడం వలన పంటకు నష్టం కలిగే ప్రమాదం ఉందన్నారు. డిసెంబర్ మొదటి వారంలో అధికారులు రైతులకు సాగునీటి పరిస్థితి తెలియజేస్తే రెండవ పంటకు సంబంధించి రైతులు తమ నిర్ణయాన్ని తీసుకొని ఉండేవారన్నారు. ఏప్రిల్ 30వతేదీ వరకు ఎటువంటి బంధీ లేకుండా సాగునీరు ఇవ్వాలన్నారు. రైతాంగానికి నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకోబోమని, వారి పక్షాన పోరాటం చేస్తామని జిల్లా వైఎస్సార్‌సీపీ రైతు విభాగం అధ్యక్షులు అన్నెం పున్నారెడ్డి హెచ్చరించారు.

## ఏపి మోడల్‌స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

**రొంపిచర్ల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** రొంపిచర్ల మండలం విప్పర్ల రెడ్డిపాలెం గ్రామంలో ఉన్న ఏపి మోడల్ స్కూల్ నందు 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలోకి ప్రవేశించే విద్యార్థులు ఈ నెల 25 నుండి 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవినాయక్ ఆదివారం తెలియజేశారు. విశాలమైన భవనాలు, సైన్స్ ల్యాబ్‌లు, డిజిటల్ లైబ్రరీ, విశాలమైన ఆట స్థలం, అనుభవం ఉన్న ఉపాధ్యాయ బృందం ఉన్నారన్నారు. అభ్యాసన కార్యక్రమాలు స్కౌట్స్ అండ్ గైడ్స్ వంటి సేవా కార్యక్రమాలలోనూ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదనపు సమాచారం కొరకు 9701030357 అనే నెంబర్‌కు ఫోన్ చేయాలని ప్రిన్సిపాల్ రవినాయక్ కోరారు.



# సీతారామస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ సీతారామస్వామి దేవస్థానంలో ఆదివారం దాసాంజనేయస్వామి హనుమాన్ ఛాలీసా 25వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. స్వామివారికి పంచామృత అభిషేకాలను నిర్వహించారు. ఆకు పూజ చేశారు. రాత్రి 1100 అరటి పండ్లతో ప్రత్యేక సహస్రనామార్చన జరిగింది. 108 మంది స్త్రీలచే 11 పర్యాయాలు హనుమాన్ ఛాలీసా పారాయణం నిర్వహించారు. వందల సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కొప్పురావూరి లక్ష్మణ్‌నారాయణ, మండవ సీతా రామాంజనేయులు, వారి సోదరులు పాల్గొని దాసాంజనేయస్వామి కార్యక్రమంలో పాల్గొన్న వారికి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

# ఎమ్మార్పిఎస్ తాడేపల్లి మండల అధ్యక్షునిగా వడ్డేశ్వరం తంబీబాబు నియామకం



**మంగళగిరి,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** పద్మశ్రీ గ్రహీత మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పిఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు సురేష్ మాదిగ ,నియోజకవర్గ ఇన్‌చార్జ్ కె.నాగేశ్వరరావు, బి.భాస్కర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పిఎస్ తాడేపల్లి మండల అధ్యక్షులుగా వడ్డేశ్వరం తంబిబాబును నియమించినట్లు ఎమ్మార్పిఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు అద్దేపల్లి నాగేశ్వరరావు ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా తాడేపల్లిలోని వారి కార్యాలయంలో తంబి బాబుకి నియామక పత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో ఇసుకపల్లి అనిల్,వడ్డేశ్వరం ప్రసాద్,ఇసుకపల్లి జోజిబాబు,వడ్డేశ్వరం పున్నయ్య,చిలక శ్రీనివాసరావు,వడ్డేశ్వరం నాగేశ్వరరావు,పినపాటి శ్రీకాంత్,శ్రీహరి,పినపాటి నాగేంద్రబాబు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కోదండ రామాలయ శంకుస్థాపన మహోత్సవం

**బాపట్ల, ఫిబ్రవరి23,ప్రభాతవార్త:** బాపట్ల పట్టణంలోని ఇమ్మడిశెట్టి వారిపాలెం లో



నూతనంగా నిర్మించనున్న శ్రీ కోదండ రామాలయం శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు.లక్ష్మీనరసింహస్వామి హోమం, వాస్తు హోమం, వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అర్చక స్వామి అన్నారు. శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ పెదకాపులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటి గెలుపు ఖాయం

### -తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి

**బాపట్ల,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపుఖాయం అని మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి అన్నారు.స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశానుసారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సంగుపాలెంలో ఆలపాటి రాజా విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 27న జరుగునున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మన కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు అమూల్యమైన ఓటు ప్రాధాన్యత 1 ని ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఎదురు బాక్సులో 1 అంకెను వేసి ఉమ్మడి కూటమి అభ్యర్థిని ఘన విజయంతో గెలిపంచాలన్నారు. ఆనాడు టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిస్టర్ గా ఆలపాటి రాజా ఉన్న సమయంలో సమైక్య ఆంధ్రాలో 220 ఇంజనీరింగ్ కాలేజీలను తెచ్చిన ఘనత ఆయనకు దక్కిందన్నారు , అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువత ఇంజనీరింగ్ చదవడానికి వేరే రాష్ట్రాలకు వెళ్ళవలసిన సందర్భంలో మన రాష్ట్రంలో డివిజన్ కు ఒక ఇంజనీరింగ్ కాలేజీని ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబుదని తెలిపారు. శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పిలుపుమేరకు ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి అయిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు బాపట్ల నుంచి అత్యధిక మెజార్టీ ఇవ్వవలెనని పట్టభద్రులను కోరారు.ఈ విజయంతో రాష్ట్రములో శాస్త్ర, సాంకేతిక, పరిశోధన రంగాలలో పెను మార్పులు చోటుచేసుకుని యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. పట్టభద్రులు తమ అమూల్యమైన ఓటు ప్రాధాన్యత 1 ని ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కడియాల ప్రసాద్,నరజాల శీను,మట్లపూడి నిఖిల్, పార్టీ అభిమానులు మరియు పట్టభద్రులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి గెలుపు ఆలపాటి గెలుపు : ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** ప్రగతిని చూసి ఓటు వేయాలని ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆదివారం మాచర్ల పట్టణంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా వనరులను క్రోడీకరిస్తూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు. పట్టభద్రుల నిరుద్యోగ సమస్య, నిరుద్యోగ భృతి, ఉద్యోగ కల్పనలో కృషి చేస్తున్నామన్నారు. ప్రతిఒక్కరికీ విద్యనందించేందుకు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు సరైనవన్నారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ ఎంతగానో కష్టపడుతున్నారన్నారు. డీఎస్సీ, ఏపీపీఎస్సీ, పోలీసు ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నామన్నారు. 6,33,568 కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడంలో సీఎం చంద్రబాబు, నారా లోకేష్ కీలకపాత్ర వహించారన్నారు. కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని ఆలపాటి రాజేంద్రప్రసాద్ కోరారు. ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయి ఆర్థిక వ్యవస్థలు నాశనమైపోయినా ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ నిర్మూలనకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో విద్యావ్యవస్థ బలోపేతం కాబోతుందన్నారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో ప్రజలు నష్టపోయారన్నారు. అందుకే ప్రజలు వైకాపాకు బుద్ధి చెప్పారన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని నియోజకవర్గంలోని పట్టభద్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వంగలూరి అంజయ్య, వజ్రానాయక్, మద్దిగుఆ వెంకటాచలరెడ్డి, కజ్జం సైదయ్య, జనసేన సమన్వయకర్త బూసా రామాంజనేయులు, కూనిశెట్టి వెంకటేశ్వర్లు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆలపాటి రాజేంద్రప్రసాదును అత్యధిక మెజారిటీతో గెలిపించాలి : వెల్లంపల్లి రవిశంకర్

చిలకలూరిపేట, ఫిబ్రవరి23, ప్రభాతవార్త: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు వెల్లంపల్లి రవిశంకర్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎంతో అనుభవం సమస్యల పట్ల అవగాహన ఉన్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు. చిలకలూరిపేట నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలోకి ముందుకు నడుపుతున్న మాజీ మంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం టిడిపి నాయకులు కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని రవిశంకర్ తెలిపారు.

# ప్రతివారు అంతర్జాలంలో తెలుగును విరివిగా వాడుతుండాలి

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** నాణ్యమైన చదువులకు మాతృభాషా మాధ్యమమే



కీలకమని ప్రపంచ వ్యాప్తంగా జరిగిన జరుగుతున్న పరిశోధనలు తెల్పిచెబుతున్న నేపధ్యంలో అమ్మభాషలో అక్షరన్యాసం ఎందుకు వెనకబడుతుందో అందరూ ఆలోచించాలని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ కార్యక్రమ సందర్భంగా జరిగిన మహిళల మాట-పాట కార్యక్రమంలో ప్రసంగించిన మహిళా మేధావులు, కవయిత్రులు, కళాకారిణిలు మాట్లాడుతూ అన్నారు. కార్యక్రమంలో ఫ్రీలాన్స్ జర్నలిస్టు,కవయిత్రి పింగళి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వ్యక్తుల అభివృద్ధి లోనూ,వ్యవస్థల పురోభివృద్ధి లోనూ భాషల పాత్ర చాలా కీలకమని కేవలం మాట్లాడుకోవడానికే మాత్రమే కాక విద్యను నేర్చుకోవడానికి, దాని ద్వారా సిరులైన అభివృద్ధిని సాధించటానికి మాతృభాష చాలా అవసరమన్నారు. కళాపోషకురాలు వి.వెంకా యమ్మ మాట్లాడుతూ ప్రతివారూ అంతర్జాలంలో తెలుగును విరివిగా వాడటమువలన దాని ఎంతగానోవాడితే అంత మెరుగైన ఫలితాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో గాయనీమణి సూర్యలక్ష్మి, వ్యవస్థాపకురాలు శోభ,రచయిత్రి టి.పద్మావతి తదితరులు ప్రసంగించారు.

# అందుబాటులోకి సఫారి ప్రీమియం ఎడిషన్


విజయవాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త : టాటా సఫారి వచ్చి 27 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా టాటా సఫారి నూతన ఎడిషన్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు టాటా మోటార్స్ ప్రతినిధులు వెల్లడించారు. ఆధునాతన సౌకర్యాలతో హ్యారియర్, సఫారి రెండింటికి బుకింగ్స్ అందుబాటులో వుంటాయన్నారు.

# గ్రూప్-2 రోస్టర్ తప్పులపై సుప్రీంకోర్టుకి వెళతాం

**గుంటూరు విద్య,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఫిబ్రవరి 23వ తేదిన నిర్వహించిన గ్రూప్-2 ప్రధాన పరీక్షలను ఒక బ్లాక్‌డేగా పరిగణిస్తున్నానని, నిరుద్యోగుల విషయంలో ఏపిపిఎస్‌సి, రాష్ట్రప్రభుత్వం కలిసి పక్కా ప్రణాళికతో గ్రూప్-2 ప్రధాన పరీక్షల నిర్వహణలో ఒక కొత్తనాటకానికి తెర తీశారని కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి,హైకోర్టు న్యాయవాది గుమ్మా శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గ్రూప్-2 ప్రాథమిక పరీక్ష ద్వారా 92,250మంది ప్రధాన పరీక్షలు రాసేందుకు అర్హత సాధించారు.ఏపి రాష్ట్రప్రభుత్వం 2023ఆగస్టులో జారీ చేసిన జీవోనెం.77కు విరుద్ధంగా రోస్టర్ పాయింట్లు కేటాయించారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-2 ప్రదాన పరీక్షల నిర్వాహణ వలన అభ్యర్థులకు నష్టం వస్తుందని ఏపిపిఎస్‌సీ కార్యదర్శికి నామమాత్రపు లేఖ రాసినట్లు నటించి ప్రధాన పరీక్షలు నిర్వహించేలా మోసపూరిత చర్యలకు పాల్పడిందని చెప్పారు. ఏపిపిఎస్‌సి మాత్రం పరీక్షల వాయిదా వేస్తే శాసనమండలి ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకి వస్తుందని తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయడం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు.గతంలో యూపిఎస్‌సీనే స్వయంగా ఎన్నికల కోడ్ సమయంలో సివిల్ సర్వీసెస్ పరీక్షలు వాయిదా వేసిందని తెలియజేశారు.ఏపిపిఎస్‌సి మొండి వైఖరిగా ప్రవర్తించి ప్రధాన పరీక్షకు హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారనే వంకర మాటలతో అభ్యర్థుల మానసిక,శారీరక,ఆర్థిక స్థితిపై తీవ్రమై ప్రభావం చేసిందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థులందరూ గ్రూప్-2 ప్రధాన పరీక్షల విషయంలో రాత్రి 9గంటల వరకు ఆందోళన చేస్తుంటే చివరి నిమిషంలో ఏపిపిఎస్‌సి పరీక్షలు యధాతథం అని చెప్పటం అభ్యర్థులను మానసికంగా ఇబ్బందికి గురిచేసిందని ఈవిధానం సరికాదని చెప్పారు.ఏపిపిఎస్‌సి చరిత్ర మొత్తం ఇలాంటి తప్పులుచేసి సుప్రీంకోర్టు ద్వారా నిర్వహించిన పరీక్షలు రద్దుచేసి మరలా పరీక్షలు నిర్వహించిన సందర్భాలు చాలా ఉన్నాయని చెప్పారు.ప్రభుత్వం అధికారంలోనికి రాగానే ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ ఇస్తామని,నిరుద్యోగ భృతి కల్పిస్తామని మరియు మెగా డిఎస్సీ ఇస్తామని తొలి సంతకం చేసి ఇప్పటికి నోటిఫికేషన్ ఇవ్వకుండా ఏదో ఒక కుంటి కారణం చెప్పి నిరుద్యోగులను మోసం చేశారని చెప్పారు. డిఎస్సీ,గ్రూప్-1,గ్రూప్-2 నోటిఫికేషన్లు వస్తాయని పోస్టుల సంఖ్య కూడా ఎక్కువగా ఉంటుందని మరియు వయోపరిమితి కూడా పెంచుతారని ఎదురుచూసి చాలా మంది అభ్యర్థులు వయోపరిమితి కోల్పోయారని చెప్పారు.వయోపరిమితి కోల్పోయిన వారికి కూడా రాబోయే నోటిఫికేషన్లలో ఒక అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.ఏపిపిఎస్‌సి ఉద్యోగాల భర్తీ విషయంలో చాలా లోపాలు మరియు అవకతవకలు ఉన్నాయని ఆరోపించారు. 2018గ్రూప్-1లో జవాబు పత్రాల మూల్యాంకనలో అవకతవకలపై కూడా విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఏపిపిఎస్‌సీ ని పూర్తిగా ప్రక్షాళన చేసి,రాజకీయ జోక్యం లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలను చాలా పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని,ప్రతి పోస్టు భర్తీచేసినప్పుడు అభ్యర్థి పరీక్ష సెంటర్ ఎక్కడ రాశారు.హాల్ టిక్కెట్ నంబర్,ప్రిలిమ్స్,మెయిన్స్ మార్కుల వివరాలు,ఏ కేటగిరిలో ఉద్యోగం వచ్చింది అనేది మొత్తం వివరాలు వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఆగమేఘాలతో జరిపిన ఫిబ్రవరి 23న గ్రూప్-2 ప్రధాన పరీక్షలు పక్కా ప్రణాళికతో రాష్ట్రప్రభుత్వం మరియు ఏపిపిఎస్‌సీ జరిపించారు.కాబట్టి అభ్యర్థులు ఎవరూ కూడా రోస్టర్ తప్పుల విషయంలో ఆందోళన చెందవద్దని,అభ్యర్థుల తరపున హైకోర్టు డివిజన్ బెంచ్ మరియు అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళ్ళి న్యాయపోరాటం చేసి,న్యాయపరమైన వివాదాలు రాకుండా అభ్యర్థులకు అండగా ఉండి న్యాయం చేస్తానని చెప్పారు.రాష్ట్రప్రభుత్వం మెడలు వంచైనా సరే ప్రతి ఏడాది జాబ్ కేలండర్,నిరుద్యోగ భృతి వచ్చేలా పోరాటం చేస్తానని చెప్పారు.

# ఘనంగా సిమ్స్ మైస్కూల్ వార్షికోత్సవం

**గుంటూరు విద్య,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** ఘనంగా సిమ్స్ మైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు సిమ్స్ కళాశాల ఎదురుగా ఉన్న మైదానంలో అంగరంగ వైభవంగా జరిగాయి.సిమ్స్ విద్యాసంస్థల డైరెక్టర్ భీమనాథం భరత్‌రెడ్డి నేతృత్వంలో ఈ వేడుకలు జరిగాయి.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బుల్లితెర ప్రముఖ యాంకర్ సినీనటి అనసూయ హాజరయ్యారు.ఈ నేపథ్యంలో అనసూయ



విద్యార్థులను,వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి సిమ్స్ మై స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు.దేశ భవిష్యత్తు రానున్న రోజుల్లో విద్యావంతుల భుజస్కంధాలపై ఉందని భావి భారత పౌరులను తీర్చిదిద్దటంలో సిమ్స్ మై స్కూల్ ప్రథమస్థానంలో నిలవడం అభినందనీయమన్నారు.సిమ్స్ విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ శివ శిరీష,డైరెక్టర్ భీమనాథం భరత్‌రెడ్డి మాట్లాడుతూ సిమ్స్ మై స్కూల్ యాజమాన్యం పై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను వారి పిల్లలకు ఉత్తమ క్రమశిక్షణ కలిగిన విద్యను అందిస్తూ నిజం చేస్తున్నామని పేర్కొన్నారు.కార్యక్రమానికి గౌరవాతిథులుగా గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు ఎండి నజీర్ అహ్మద్,సినీ నటులు రఘు,గగన్ విహారి,సినీ డైరెక్టర్ సిసి,గుంటూరు మాజీ డిప్యూటీ మేయర్ గౌస్,ఇర్రి సిద్ధార్థ,కిమ్స్ హాస్పటల్ డాక్టర్స్,సిమ్స్ మైస్కూల్ ప్రిన్సిపాల్స్,సిమ్స్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్ ప్రిన్సిపాల్స్,మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు,సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.వేడుకలు ఆసాంతం ఉత్సాహం ఉల్లాసం ఆనందోత్సాహాల మధ్య జరిగాయి.పిల్లల కేరింతలతో ఆహ్లాదకర వాతావరణంలో ముచ్చట గొలిపే చిన్నారుల మధ్య వేడుకలు అత్యంత ఆనందభరితంగా జరిగాయి.

# సృజనాత్మక పెంపుదలకు శిక్షణ



కొల్లూరు, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త) : శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని సూపర్‌వైజర్లు విజయలక్ష్మీ ఫజరున్నీసా అన్నారు. స్థానిక కొల్లూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో జరిగిన శిక్షణ తరగతులలో వారు మాట్లాడుతూ పిల్లల భావోద్వేగాలను గుర్తించి వారిని అభివృద్ధి పరుచుట బోధించే విధానాలను తెలియజేశారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లల పుట్టిన రోజునే వేడుకలు ఎలా చేయాలి మంచి అలవాటును ఎలా పెంపొందించాలి అవగాహన చేశారు. పిల్లలకు అనుకూలమైన బోధన అభ్యాసన సామాగ్రిని రూపొందించటం స్థానికంగా దొరికే వనరులను ఉపయోగించి కిట్ తయారు చేయుట బోధన అత్యవసర సామాగ్రి గురించి వివరించి వాటిలోని రకాలు ప్రయోజనాల గురించి వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెదేపా సీనియర్ నేత ఖాదర్ మృతి

**ఎ కొండూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు షేక్ ఖాదర్ తీవ్ర



అనారోగ్యం వల్ల ఆదివారం ఉదయం మృతి చెందారు. మండల తెదేపా ప్రెసిడెంట్ గడ్డి కృష్ణారెడ్డి గ్రామశాఖ అధ్యక్షుడు బెజవాడ శంకర్ మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఖాదర్ మృతదేహానికి పార్టీ జెండాను గౌరవ సూచకంగా కప్పి ఘనంగా నివాళులర్పించారు. ఖాదర్ భార్య ఇటీవల మృతి చెందారు. ఖాదర్ మృతి పార్టీకి మైనర్టీ వర్గాలకు తీరని లోటని ఖాదర్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని కృష్ణారెడ్డి శంకర్ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మేకల రామారావు (జాన్) టిడిపి మండల మైనార్టీ అధ్యక్షుడు ఎస్‌కె ఆదాం షరీఫ్ షేక్ సుభాని శ్రేణులు పర్సా వీరయ్య లాహోరి కృష్ణ పాల్గొని ఘన నివాళులర్పించారు.

# అనుమానస్పద స్థితిలో యువకుడి మృతి

**ఎ కొండూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామ పంచాయతీ శివారు లక్ష్మీపురం గ్రామానికి చెందిన కొండెబోయిన రాంబాబు-45 అనే యువకుడు స్థానికంగా ఉన్న మొక్కజొన్న చేలోని ఒక మామిడి చెట్టు వద్ద అనుమానస్పద స్థితిలో మృతి చెందాడని ఎస్సై చల్లా కృష్ణ తెలిపారు. ఎస్సై చల్లా కృష్ణ కథనం ప్రకారం మృతుడు రాంబాబు అప్పుల బాధ తాళలేక మధ్యానికి బానిసై ఇంటి నుండి 10రోజుల క్రితం వెళ్లిపోయి ఇంటి వెనుక పక్క ఉన్న మొక్కజొన్న చేలో మామిడి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లుగా నిర్ధారణ అవుతుందని ఎస్సై తెలిపారు. ఆదివారం ఎస్సై సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని కుళ్లిపోయిన రాంబాబు శవాన్ని డాక్టర్ ద్వారా అక్కడే శవపంచనామా పోస్టుమార్టమ్ నిర్వహించినట్లు ఎస్సై చల్లా కృష్ణ తెలిపారు. మృతుడి కుమారుడు కొండెబోయిన విష్ణువర్ధన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు మృతుడికి భార్య ఇద్దరు సంతానం ఉన్నారని ఎస్సై చల్లా కృష్ణ తెలిపారు.

# ఎమ్మెల్సీగా అవకాశమిస్తే పేదల తరపున పోరాడతా

విజయవాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త : తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే పేదల తరపున చట్టసభలో పోరాడి న్యాయం జరిగేలా చూస్తానని ఎమ్మెల్సీ ఎన్నికల స్వతంత్ర్య అభ్యర్థి అరిగెల రామకృష్ణ అన్నారు. ఆదివారం ఆయన మీడియా ద్వారా ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లకు తన సందేశమందిస్తూ ప్రస్తుతం బెజవాడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా వున్న తాను విద్యార్థిగా వున్నప్పుడే పలు పోరాటాలు చేశానని, విజయవాడ బుడమేరు వరదల సమయంలో సహాయక చర్యలు చేపట్టానని, పలు సేవా కార్యక్రమాల్లో విరివిగా పాల్గొన్న తనను గెలిపించాలన్నారు.

# అంధత్వాన్ని జయించిన మన్నవ సత్యనారాయణ ఎందరికో ఆదర్శం

### -మానవత ఛైర్మన్ కొలసాని రామ్‌చంద్

**తెనాలి, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త) :** సరేంద్రియానం నయనం ప్రధానం అనుకుంటాం కానీ, పుట్టుకతోనే అంధత్వాన్ని వెంట తెచ్చుకొని,



తన జీవన ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని, జీవితంలో ఉన్నతంగా ఎదిగిన మన్నవ సత్యన్నారాయణ మరి ఎందరికో ఆదర్శనమని, వారిని సత్కరించుకోవడం తమ సంస్థ అదృష్టమని మానవత స్వఛ్చంధ సంస్థ ఛైర్మన్ కొలసాని రామ్‌చంద్ అన్నారు. స్థానిక ప్రకాశం రోడ్డులోని ఏఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో, గ్రంథాలయ ప్రాంగంలో ఆదివారం మానవతా స్వచ్ఛంద సంస్థ కార్యవర్గం ఫిబ్రవరి మాస సమావేశాన్ని నిర్వహించారు. 150మందికిపైగా ఉన్న సభ్యులు పాల్గొన్న ఈ సమావేశంలో పుట్టుకతో అంధత్వాన్ని వెంట తెచ్చుకుని, తెలుగు బాషలో డాక్టరేట్ చేసి, ఆచార్య నాగార్జున యూనివర్శిటీలో తెలుగు విభాగం అధిపతిగా పనిచేసి మరెన్నో విజయాలతో ఆదర్శంగా నిలిచిన డాక్టర్ మన్నవ సత్యనారాయణ, మానవతా కార్యవర్గం ఘణంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ సమాజంలో తమకున్న అనుభవాలను పంచుకున్నారు. మానవతా సంస్థ తెనాలి ఛైర్మన్ కొలసాని రామ్‌చంద్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా చేపడుతన్న సేవలతో పాటుగా సమాజానికి ఆదర్శంగా నిలిచిన మహనీయులను సత్కరించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అంధత్వాన్ని జయించి విద్యలో ఉన్నతంగా రాణించడమే కాక అధ్యాపకుడిగా విద్యాబద్ధులు నేర్పిన సత్యనారాయణ వంటి మహనీయుని సత్కరించుకోవడం మానవతా సంస్థ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మానవతా సంస్థ అధ్యక్షులు ఓంకార్ ప్రసాద్ మాట్లాడుతూ మానవతా సంస్థ నెలవారి కార్యాచరణను వివరించారు. సంస్థ రీజనల్ ఛైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం ముఖ్య అతిధిగా పాల్గొని సంస్థను ప్రతిష్టాత్మకంగా ముందుకు నడిపిస్తున్న కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జెఇఇ మెయిన్స్‌లో జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చుకున్న గోనుగుంట్ల పవన్‌కుమార్‌కు వీరబ్రహ్మం దంపతులు ఐదు వేల రూపాయలు నగదు ప్రోత్సాహాన్ని అందజేశారు. కార్యక్రమంలో పి.వెంకట్, పి.వాసు, కళ్యాణి, ఎస్వి శర్మ, మువ్వ సత్యనారాయణ, పద్మావతి, ఎం.రవీంద్రనాథ్, వెంపటి సత్యనారాయణ, ముత్తేవి రవీంద్రనాథ్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన పంటలు

### -అమెరికాకు చెందిన సుప్రసిద్ద సంస్థ ప్రొడ్యూసర్ ట్రస్ట్ సీఈవో కీత్ అగోడా

కొల్లిపర,పిబ్రవరి 23 ప్రభాతవార్త: ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి పెట్టటం వల్ల నాణ్యమైన పంటలతో పాటు మంచి ధర కూడా దక్కే అవకాశం ఉందని అమెరికాకు చెందిన సుప్రసిద్ద సంస్థ ప్రొడ్యూసర్ ట్రస్ట్ సీఈవో కీత్ అగోడా అన్నారు.ఆదివారం మండల పరిధిలోని దావులూరుపాలెంలో ఏపి రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు పండించిన అరటి..పసుపు పంటలను అమెరికాకు చెందిన సుప్రసిద్ద సంస్థ ప్రొడ్యూసర్ ట్రస్ట్ సీఈవో కీత్ అగోడా,



వ్యవసాయ రంగంలో పేరొందిన ప్రముఖ యురోపియన్ ప్ర్యాట్నిక్ స్ర్వామీ పరిశీలించారు.రైతులు పండించిన పంటలు..అనుచరించే విధానం గురించి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.రాజకుమారి వారికి వివరించారు.సీఈవో కీత్ అగోడా,ప్రముఖ యురోపియన్ ప్ర్యాట్నిక్ స్ర్వామీలు రైతులను ప్రకృతి వ్యవసాయం అడిగి తెలుకున్నారు.పంటలను పూర్తి స్థాయిలో వివరించిన రైతులను అద్భుతమైన విధానం అని ప్రశంసించారు.కార్యక్రమంలో ఉద్యానవనశాఖ అదనపు డైరెక్టర్ డాక్టర్ హరినాధరెడ్డి,ప్రకృతి వ్యవసాయాధికారులు శ్రీలక్ష్మి,ఆదిలక్ష్మి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# షుగర్ వ్యాధి నియంత్రణపై అవగాహన అవసరం : డాక్టర్ శారద

**తెనాలి, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త :** సమయపాలనతో కూడిన ఆహారపు అలవాట్లతో వ్యాయామం చేస్తూ డాక్టర్లు సూచించిన మందులను సకాలంలో వేసుకుంటూ షుగర్ వ్యాధిని నియంత్రణలో ఉంచవచ్చని డాక్టర్ శారద పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని డాక్టర్‌శ ఆరద బిల్డింగ్ నందు షుగర్ వ్యాధి గస్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ప్రతి నెల చివరి ఆదివారం కార్యాచరణగా కొనసాగిస్తున్న



ఉచిత వైద్య శిబిరంలో వివిధ ప్రాంతాలకు చెందిన వ్యాధిగ్రస్తులు తెల్లవారు ఝూము నుండి వైద్య శిబిరానికి చేరుకున్నారు. రెండు సార్లు షుగర్ టెస్ట్‌లు నిర్వహించి, వ్యాధి పట్ల రోగులకు అవగాహన కల్పించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శారద మాట్లాడుతూ శారద సర్వీసెస్ సొసైటీ ద్వారా ఉచిత షుగర్ వ్యాధి వైద్య శిభిరాన్ని ప్రతినెల నిర్వహిస్తున్నామని, ఎంతో మంది షుగర్ వ్యాధిగ్రస్తులకు తమ వంతు మెరుగైన సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా మహిళల్లో క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాలకు తగు ప్రాధాన్యం ఇస్తున్న క్రమంలో 14సంవత్సరాల నుండి 45సంవత్సరాలు లోపు మహిళలు, హెచ్‌పివి, వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా క్యాన్సర్ వ్యాధి సోకే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ ప్రాణాలు కాపాడిన పోలీసు

**నందిగామ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** నందిగామ పాత బస్టాండ్ సమీపంలో ఆడితి రోడ్లో ఆర్‌టీసీ యూనిఫాంలో పడిపోయి ఉన్న గుర్తుతెలియని వ్యక్తి అపస్మరక స్థితిలోకి పడిపోయి ఉండగా అటుగా వెళుతున్న కొందరు వ్యక్తులు 100 కి కాల్ చేసి విషయం పోలీసు వారికి తెలియజేశారు. పోలీస్‌వారు వెంటనే స్పందించి డ్యూటీలో ఉన్న పీ సీలైన సంతోష్ పుల్లారావు అక్కడికి వెళ్లగా స్పృహ కోల్పోయి పడి ఉన్న వ్యక్తికి సంతోష్ అనే పోలీస్ వారు ప్రథమ చికిత్స తొలుత సి పి ఆర్ చేసుకుంటూ నందిగామ ఏరియా హాస్పిటల్‌కి



తీసుకుని వెళ్లడం జరిగినది. అనంతరం ప్రభుత్వవైద్యులు హాస్పటల్లో తక్షణమే వైద్య సేవలు అతనికి అందించుటతో ప్రమాదం తప్పిందని వైద్యులు పోలీలు వారు తెలియజేశారు స్పృహలోని వచ్చిన వ్యక్తి నేను ఏపిఎస్ ఆర్టీసీ డ్రైవర్ని అని ప్రథమ చికిత్స అందించి హాస్పిటల్ తీసుకువచ్చితన ప్రానాలు కాపాడిన పోలీసు వారికి ఆర్టీసీ డ్రైవర్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎదుటి వారి ప్రాణాలను కాపాడిన పోలీసు వారిని పలువురు ప్రజలు ప్రభుత్వ వైద్యులు అభినందించారు.

# కెజిబివి ప్రిన్సిపాల్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి : కలెక్టర్‌కు పేరెంట్స్ కమిటీ వినతులు

**ఎ కొండూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలకేంద్రంలోని ఎ కొండూరు కస్తూర్బా గాంధీ (కెజిబివి) ప్రిన్సిపాల్ ఎస్‌కె మీరున్నీసా బేగంను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ కెజిబివి పేరెంట్స్ కమిటీ ఆదివారం కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయం ఎదుట నిరసన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ గంటా ఉషారాణి ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ప్రిన్సిపాల్ మీరున్నీసా బేగం విద్యార్థినుల విద్యపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారిని చదువులో బాగా ప్రోత్సహిస్తూ ఒక తల్లిలా దగ్గరకు చేరుకుని ప్రేమగా చూసుకుని వారిపట్ల ఎంతో ఆప్యాయతగా వ్యవహరిస్తూ చదువులో ఉన్నతంగా రాణించేలా కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ మేడమ్‌ను బాలికా విద్యాలయంలో కొందరు వివిధ రకాలుగా మానసిక క్షోభకు గురిచేస్తూ ఇబ్బందులు గురి చేశారని 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ప్రిన్సిపాల్‌పై కక్ష సాధింపు చర్యలు తగవని అన్యాయంగా విధుల నుండి తొలగించిన ఎస్‌కె మీరున్నిసా బేగంను వెంటనే విధుల్లోకి తీసుకుని విద్యార్థినుల భవిష్యత్‌ను విద్యాలయ అభివృద్ధిని కాపాడాలని పేరెంట్స్ కమీటీ సభ్యులు గంటా ఉషారాణి తదితరులు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశకు విజ్ఞప్తి చేశారు.

# ఆర్‌పిఐ ఏపి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రామిశెట్టి రమేష్



విజయవాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :ఆర్‌పిఐ (అథవాలే) ఏపి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రామిశెట్టి రమేష్ ను పార్టీ నేత కేంద్ర మంత్రి రామ్‌దాస్ అథవాలే నియమిస్తూ ఉత్తర్వులిచ్చారు. ఆ ఉత్తర్వులను విజయవాడలో పార్టీ నేషనల్ సెక్రటరీ పేరం శివనాగేశ్వరరావు ఆదివారం రామిశెట్టి రమేష్‌కు అందించారు.

# దస్తావేజు లేఖరి రావూరి రాజారావు ఇక లేరు

తెనాలి, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త) : శతాధికవత్సరాలు నిండినా తన పనులు తాను చేసుకుంటూ నియబద్ధమైన ఆహారపు అలవాట్లతో జీవనం కొనసాగిస్తున్న ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన రావూరి రాజారావు ఇకలేరు. బాపట్ల జిల్లా చుండూరు మండలం ఎడ్లపల్లి గ్రామంలో 1920లో రైతు కుటుంబంలో జన్మించిన రాజారావు జీవన గమనంలో సైకిల్ సహరితో 46సంవత్సరాలు గ్రామంలో పోస్టు మేన్‌గా సేవలందించారు. ఆ తరువాత 76సంవత్సరాలుగా దస్వాఏజు లేఖరిగా తమ జీవితకాలం సేవలందించారు. 1940లో స్వరాజ్యలక్ష్మీతో వివాహం జరిగింది. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. 1985లో భార్య స్వరాజ్యలక్ష్మి కాలం చేయగా తన జీవన ప్రయాణంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా నియమ బద్ధమైన జీవనం సాగిస్తూ తానెంచుకున్న వృత్తిని, దైవంగా భావిస్తూ ఆదర్శ జీవనం గడిపిన రాజారావు, తెనాలి అమరావతి ప్లాట్స్‌లో కుమారుడు డాక్టర్ రావూరి కృష్ణమోహన్‌రావు నివాసంలో 105సంవత్సరాల వయస్సులో ఆదివారం తుదిశ్వాస విడిచారు. రాజారావు జీవనశైలి, ఒత్తిడి లేని జీవనం నియమబద్ధమైన ఆహారపు అలవాట్లతో ఆయన పరిపూర్ణ జీవితాన్ని ప్రశాంతంగా గడిపారని, ఆయనతో తమకున్న అనుభవాలను వివరిస్తూ తెనాలి పరిసర ప్రాంత శ్రేయోభిలాషులు రాజారావు భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.

# తమన్నా నాగ సాధువుగా 'ఓదెల 2'



**అశోక్ తేజ** దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రతి అప్‌డేట్‌తో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రను పోషిస్తుంది. ఈరోజు, ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో చిత్ర యూనిట్ బోట్‌లో ప్రయాణించి త్రివేణి సంగమం వద్ద నాగసాధువుల సమక్షంలో టీజర్‌ను గ్రాండ్ గా లాంచ్ చేశారు. చీకటి, కాంతి యొక్క పురాతన శక్తులు ఢీకొనే ప్రపంచం నేపథ్యంలో సెట్ చేయబడిన ఈ టీజర్, సూపర్ నేచురల్ రోలర్‌కోస్టర్ రైడ్‌గా అద్భుతమైన కథనాన్ని ప్రజెంట్ చేసింది. ఈ సినిమా ప్రధాన సంఘర్షణ ఒక రాక్షస శక్తి తిరిగి రావడం నుండి పుడుతుంది, దాని మరణానికి ప్రతీకారం తీర్చుకోవాలని, ప్రపంచాన్ని అల్లోకల్లోలం చేయాలని చేయాలని నిశ్చయించుకుంది. తమన్నా భాటియా పోషించిన దైవిక నాగ సాధువు పాత్ర చీకటిని ఎదుర్కోవడానికి, మంచిని రక్షించడానికి ముందుకు అడుగులు వేస్తుంది. అశోక్ తేజ నైపుణ్యం కలిగిన దర్శకత్వం, సంపత్ నంది పర్యవేక్షణలో, 'ఓదెల 2' ఒకగొప్ప సినిమాటిక్ విజన్‌గా అలరించబోతోంది. సినిమాటోగ్రాఫర్ సౌందర్ రాజన్ అద్భుతమైన విజువల్స్ ప్రేక్షకులను కథలో లీనమయ్యే అనుభవాన్ని కలిగించాయి. అజనీష్ లోక్‌నాథ్ అందించిన మ్యూజిక్ ఇంటన్సిటీని మరింత పెంచింది. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ నిర్మాణ విలువలు అత్యున్నత స్థాయిలో ఉంది. అద్భుతమైన విఎఫ్ఎక్స్ వర్క్ విజువల్‌ని మరింత గ్రాండియర్‌గా ప్రజెంట్ చేస్తోంది. రాజీవ్ నాయర్ ఆర్ట్ డైరెక్షన్ కూడా ప్రధానంగా ఆకట్టుకుంటుంది. టీజర్ కి హ్యూజ్ రెస్పాన్స్‌తో టాప్ ట్రెండింగ్ లో వుంది. నిర్మాతలు త్వరలో సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేస్తారు. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరోయిన్ తమన్నా భాటియా మాట్లాడుతూ, 'మహాకుంభమేళా జీవితంలో ఒక్కసారే వస్తుంది. 'ఓదెల 2' సినిమా కూడా జీవితంలో ఒకేసారి వచ్చే అవకాశం. సంపత్ విజన్‌ని డైరెక్టర్ అశోక్ అద్భుతంగా తెరపైకితీసుకొచ్చారు. త్రివేణి సంగమం మధ్యలో నిలుచుని ఈ టీజర్‌ని అందరికీ సమర్పిస్తున్నాం. అందరూ థియేటర్స్‌లో సినిమాచూస్తారని కోరుకుంటున్నాను అన్నారు.

మూవీ క్రియేటర్ సంపత్ నంది మాట్లాడుతూ, ప్రేక్షకులు, భక్తులు ఈ కార్యక్రమాన్ని లైవ్‌లో చూస్తున్నారు. పరమ శివుని ఆశీస్సులు కోసం ఇక్కడి వచ్చాం. సినిమాని కాశీలో లాంచ్ చేయడం, టీజర్‌ని కుంభమేళాలో లాంచ్ చేయడం.. ఇదంతా ఆ శివుని దీవెనగా భావిస్తున్నాను. ఓదెల 2తో ఆడియన్స్‌కి పెద్ద ఎక్స పీరియన్స్ ఇచ్చే అవకాశం ఇచ్చిన నిర్మాత మధుకి థాంక్ యూ. కథని కంటెంట్ నమ్మి చేస్తున్న సినిమా ఇది. వశిష్ట విశ్వరూపం ఇందులో చూస్తాం. 'ఓదెల2'తో తను బిగ్ డైరెక్టర్ అవుతారు. ఈ కథ తమన్నా కోసమే క్రియేట్ అయ్యింది. అమ్మోరు సినిమా చూసినప్పుడు సౌందర్య ని, అరుంధతి సినిమా చూసినప్పుడు అనుష్కని ఎంత ఆరాధించమో అంత ఇష్టంగా తమన్నా ఈ సినిమాతో ప్రేక్షకుల హృదయాలకు దగ్గర అవ్వాలని కోరుకుంటున్నాను అన్నారు.

యాక్టర్ వశిష్ట మాట్లాడుతూ, నాకు ఇది చాలా స్పెషల్ ఫిల్మ్. సంపత్‌కి రుణపడి వుంటాను. తమన్నాతో నటించడం గ్రేట్ ఎక్స్ పీరియన్స్, మధు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమా నిర్మించారు. ఈసినిమా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. డైరెక్టర్ అశోక్ తేజ మాట్లాడుతూ, నాకు ఓదెల రైల్వేస్టేషన్, ఓదెల 2 సినిమాల అవకాశం ఇచ్చిన సంపత్ నంది గారికి ఎప్పటికీ రుణపడి వుంటాను. నిర్మాత మధుగారికిమ తమన్నా గారి, అందరికీ థాంక్ యూ అన్నారు.

నిర్మాత డి మధు మాట్లాడుతూ,ఈ సినిమాని కాశీలో లాంచ్ చేసిన తర్వాత మా ఎక్స్పెక్టేషన్స్ అంతకంతకు పెరిగాయి. ఈ సినిమా ఇంత అద్భుతంగా రావడానికి కారణం సంపత్ నంది స్టోరీ డైలాగ్స్ డైరెక్షన్ పర్యవేక్షణ. కుంభమేళా సమయంలో ఒక్కరు రావడానికే సవాల్‌తో కూడుకున్న సమయంలో ఇంతమందిని తీసుకొచ్చి ఎలా చేస్తారని అందరూ భావించారు. అయితే సక్సెస్ ఫుల్‌గా మా ప్రొడక్షన్ టీమ్స్, ఇక్కడ లోకల్ వారి సహకారంతో ఈవెంట్‌ని గ్రాండ్‌గా చేయగలిగాం. ఇది థియేటర్‌లో చూడాల్సిన మూవీ. తప్పకుండా ఆడియన్స్ థియేటర్స్ లో చూసి పెద్ద సక్సెస్ చేయాలి అన్నారు.

## 'సారంగపాణి జాతకం' సమ్మర్ రిలీజ్‌కి సిద్ధం

**సకుటుంబ** సపరివార సమేతంగా చూడదగ్గ వినోదాత్మక చిత్రాలకి పేరొందిన శ్రీదేవి మూవీస్ పతాకంపై మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మించిన పూర్తి నిడివి హాస్య చిత్రం 'సారంగపాణి జాతకం' వేసవి సెలవుల్లో నవ్వులు పంచడానికి సిద్ధంగా ఉ ప్రియదర్శి, రూప కొడువాయూర్ జంటగా నటించిన ఈ చిత్రం నుండి ఇటీవల విడుదలైన టైటిల్ సాంగ్ 'సారంగో సారంగా', 'సంచారి సంచారీ' పాటలు ట్రెండ్ అవుతుండగా, టీజర్ లోని మాటలు, హాస్య సన్నివేశాలు అందరి దృష్టిని ఆకర్షించాయి.

'జెంటిల్‌మన్', 'సమ్మోహనం' విజయాల తర్వాత భారీ అంచనాల మధ్య మోహనకృష్ణ ఇంద్రగంటి, శ్రీదేవి మూవీస్ కలయికలో మూడో చిత్రంగా విడుదలవ్వనున్న 'సారంగపాణి జాతకం' గురించి నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ,'వేసవి సెలవుల్లో కుటుంబమంతా కలిసి వెళ్లి చూసే పరిపూర్ణ హాస్యరస చిత్రం మా 'సారంగపాణి జాతకం'. మా దర్శకులు మోహనకృష్ణ ఇంద్రగంటి అద్భుతంగా తీశారు. సినిమా చిత్రీకరణ, డబ్బింగ్ కార్యక్రమాలు సైతం పూర్తయ్యి పోస్ట్ ప్రొడక్షన్ పనులు తుది దశకు చేరుకున్నాయి. మనిషి భవిష్యత్తు చేతి రేఖల్లో ఉంటుందా? లేదా చేసే చేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు జవాబు ఇస్తూనే ఇంటిల్లిపాదిని కడుపుబ్బా నవ్వించే వినోదాత్మక చిత్రమిది. ఆద్యంతం కట్టిపడేస్తూనే, వచ్చే ఎండలకి స్వాంతనలా అందరినీ అలరిస్తుందీ సినిమా" అని అన్నారు. ప్రియదర్శి పులికొండ, రూప కొడువాయూర్ జంటగా నటించిన ఈ సినిమాలో నరేష్ విజయకృష్ణ, తనికెళ్ళ భరణి, శ్రీనివాస్ అవసరాల, 'వెన్నెల' కిశోర్, 'వైవా' హర్ష, శివన్నారాయణ, అశోక్ కుమార్, రాజా చెంబోలు, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడ్డి, కల్పలత, రూపలక్ష్మి, హర్షిణి, కె.ఎల్.కె, మణి, 'ఐమ్యాక్స్' వెంకట్ ఇతర ప్రధాన తారాగణం. ఈ చిత్రానికి మేకప్ చీఫ్: ఆర్.కె వ్యామజాల, కాస్ట్యూమ్ చీఫ్: ఎన్. మనోజ్‌కుమార్, కాస్ట్యూమ్ డిజైనర్స్: రాజేష్ కామర్సు ,అశ్విన్, మార్కెటింగ్: టాక్ స్కూప్, పీఆర్వో: పులగం చిన్నారాయణ, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్: కె. రామాంజనేయులు (అంజి బాబు) పి రషీద్ అహ్మద్ ఖాన్, కో డైరెక్టర్: కోట సురేష్‌కుమార్, పాటలు: రామజోగయ్య శాస్త్రి, స్టంట్స్: వెంకట్, వెంకటేష్, ప్రొడక్షన్ డిజైనర్: రవీందర్, ఎడిటర్: మార్తాండ్ కె. వెంకటేష్, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: పీజీ విందా, సంగీతం: వివేక్ సాగర్, లైన్ ప్రొడ్యూసర్: విద్య శివలెంక, సహ నిర్మాత: చింతా గోపాలకృష్ణా రెడ్డి, నిర్మాత: శివలెంక కృష్ణప్రసాద్, రచన దర్శకత్వం: మోహనకృష్ణ ఇంద్రగంటి.



## కోడి రామకృష్ణ: తెలుగు సినిమాకు విజువల్ ఎఫెక్ట్స్ తీసుకువచ్చిన దర్శకుడు



**తెలుగు సినిమా** చరిత్రలో అనేక మంది దర్శకులు, నిర్మాతలు, కళాకారులు తమ అద్వితీయ కృషితో సినిమా ప్రపంచాన్ని మార్చి, వినోదం, సందేశాలను ప్రేక్షకులకు అందించారు. అటువంటి మహనీయులలో కోడి రామకృష్ణ ఒకరు. ఆయన తెలుగు సినిమాకు విజువల్ ఎఫెక్ట్స్ అనే కొత్త డైమెన్షన్‌ను తీసుకువచ్చి, సినిమా ప్రపంచాన్ని ఎప్పటికీ మార్చివేసిన దర్శకుడు. ఈరోజు తెలుగు సినిమా స్థాయి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది అంటే అది ఆరోజు ఆయన వేసిన పునాదే.. అలాంటి ఆహానియుడి గురించి ఒక్క సారి అయన 6 వర్ధంతి సందర్భంగా గుర్తుచేసుకుందాం.

కోడి రామకృష్ణ 1949 జూలై 23న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లాలో జన్మించారు. ఆయన తన కెరీర్ ను ఒక అసోసియేట్ డైరెక్టర్‌గా ప్రారంభించారు, కానీ కొంత కాలానికే దర్శకత్వం వైపు మళ్లించుకున్నారు. ఆయనకు సినిమాటిక్ టెక్నిక్స్ స్టోరీ టెల్లింగ్ పై గాఢమైన అవగాహన, ప్యాషన్ ఉండేది. అదే ఆయనను తెలుగు సినిమా చరిత్రలో ఒక మైలురాయిగా మార్చింది. కోడి రామకృష్ణ అత్యంత ముఖ్యమైన కృషి అనేది తెలుగు సినిమాకు విజువల్ ఎఫెక్ట్స్‌ను పరిచయం చేయడం. ఆ కాలంలో భారతీయ సినిమా ప్రపంచంలోనే విజువల్ ఎఫెక్ట్స్ అనేది చాలా కొత్త, పెద్దగా ఎవరు కూడా అన్వేషించబడని రంగం. కానీ కోడి రామకృష్ణ ఈ టెక్నాలజీని తెలుగు సినిమాకు తీసుకువచ్చి, దానిని ఒక కళారూపంగా మార్చారు. ఈరోజు ఎఫెక్ట్స్ 25వ క్రాఫ్ట్‌గా మారింది. ఆయన దర్శకత్వంలో వచ్చిన చిత్రాలు విజువల్ ఎఫెక్ట్స్‌ను ఉపయోగించి, ఆయన చేసిన ఫాంటసీ ఫిలిమ్స్ అమ్మోరు, దేవి, దేవుళ్ళు, అంజి, అరుంధతి ఇలా ఒక్కో సినిమా ప్రేక్షకులను ఆశ్చర్యచకితులను చేసాయి. ఈ సినిమాలు తెలుగు సినిమా స్థాయిని పెంచాయి. ఆ సినిమాల ద్వారా ప్రేక్షకులకి కూడా సినిమాని చూసే దృష్టే మార్చేసిన విజనరీ కోడి రామకృష్ణ. మరి అంతటి మహానుభావుడిని స్మరించుకోవడం మన కర్తవ్యం.

## మార్చి 7న రానున్న 'జిగేల్ '



**త్రిగుణ్,** మేఘాచౌదరి జంటగా మల్లి యేలూరి దర్శకత్వం వహిస్తున్న కామెడీ థ్రిల్లర్ 'జిగేల్' ఈ చిత్రాన్ని జగన్‌మోహన్, నాగార్జున అల్లం ,టాప్ క్లాస్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. ఇటివలే విడుదలైన ఈ మూవీ టీజర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పటికే సాంగ్స్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమా మ్యూజికల్ హిట్ అయ్యింది.

తాజాగా మేకర్స్ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. మార్చి 7న సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ప్రముఖ హాస్యనటులంతా ముఖ్య పాత్రల్లో రూపొందుతున్న 'జిగేల్' మాస్ క్లాస్ ఆడియన్స్ అంతా రెండున్నర గంటల పాటు ఎంజాయ్ చేస్తారని, టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించామని నిర్మాతలు జగన్ మోహన్, నాగార్జున అల్లం తెలిపారు. ప్రముఖ ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు ఈ సినిమాకి పని చేయడం జరిగింది. ఆనంద్ మంత్ర మ్యూజిక్ అందిస్తున్నారు. వాసు డీవోపీగా పని చేస్తున్నారు.




## 'శబ్దం' టెక్నికల్లీ టాప్ నాచ్ ఫిల్మ్

### ప్రీరిలీజ్ ఈవెంట్ లో నేచురల్ స్టార్ నాని

**'వైశాలి'తో** సూపర్‌హిట్‌ని అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్‌లు రెండోసారి మరో ఇంట్రస్టింగ్ సూపర్‌నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ 'శబ్దం' కోసం చేతులు కలిపారు. 7బి ఫిల్మ్స్ శివ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సిమ్రాన్, లైలా, లక్ష్మీ మీనన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్‌తో సినిమాపై క్యురియాసిటీ పెంచాయి. ఈ సినిమా ఫిబ్రవరి 28న ఆంధ్రాలో ఎన్ సినిమాస్, నైజాంలో మైత్రి డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. నేచురల్ స్టార్ నాని చీఫ్ గెస్ట్‌గా హాజరైన ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ,ఆది నాకు 'నిన్ను కోరి' సినిమా నుంచి ఫ్రెండ్. ఆ తర్వాత ఇంకా ఎక్కువ క్లోజ్ అయ్యారు. ఇప్పుడైతే ఫ్యామిలీ అయిపోయాడు. తనకి చాలా మొహమాటం. ఎప్పుడు ఏదీ అడగడు. ఫస్ట్ టైం 'శబ్దం' గురించి ఇక్కడికి రమ్మని అడిగాడు. ఈ సినిమాపై తను ఎందుకు అంత కాన్ఫిడెంట్‌గా ఉన్నాడో నాకు తెలుసు. ఈ సినిమా ఆల్రెడీ చూశాను. ఇది టెక్నికలీ చాలా రోజుల తర్వాత చూసిన టాప్ నాచ్ ఫిల్మ్. సినిమాలో సర్ ప్రైజ్ అయిన విషయాలు చాలా వున్నాయి. సౌండ్ ఒక వెపన్ అని ఒకరకమైన కొత్త యాంగిల్‌ని సినిమాలో చూపించారు. సౌండ్ మిక్సింగ్ టీం అందరికీ హ్యాట్సప్. 'శబ్దం'లో పాటలు కూడా చాలా నచ్చాయి. సినిమాని చాలా గ్రిప్పింగ్‌గా తీశారు. ఎమోషనల్‌గా చాలా హైఇస్తుంది. హారర్ సినిమా చూసి కళ్ళల్లో నీళ్ళుతిరుగుతాయని ఎప్పుడూ అనుకోలేదు. మంచి కథ ఎమోషన్‌వున్న హారర్ సినిమా ఇది. ఫిబ్రవరి 28న అందరూ చూడండి, ఇది థియేటర్స్‌లో ఎక్స్ పీరియన్స్ చేయాల్సిన సినిమా. అందరూ థియేటర్స్‌లోచూసి ఆదికి,ఈ టీంకి మంచి బ్లాక్ బస్టర్ ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.



హీరో ఆది పినిశెట్టి మాట్లాడుతూ.. ఇలాంటి కొత్త సినిమా చేసినప్పుడు ఆడియన్స్‌కి రీచ్ అవ్వాలంటే నాని లాంటి స్టార్ సపోర్ట్ కావాలి. 'శబ్దం' జర్నీ 16ఏళ్ల క్రితం మొదలైయింది. వైశాలి లేకపోతే 'శబ్దం' వుండేదికాదు. మా డైరెక్టర్ అరివళగన్‌కి థాంక్‌యూ. వైశాలి ఇప్పుడు చూసిన రిలవెంట్‌గా వుంటుంది. కథలో వున్న నిజాయితీ అది. అదే నిజాయితీతో శబ్ధం తీశాం. వైశాలి సినిమా కూడా హారర్. అది నా కెరీర్ స్పెషల్ మూవీ. అలాగే శబ్ధం సినిమా కూడా స్పెషల్ మూవీ అవుతుందని కోరుకుంటున్నాను. తమన్ ఈ సినిమాకి ఇంపార్టెంట్ పర్సన్. విజువల్‌కి తగిన మ్యూజిక్ ఇచ్చారు. టెక్నికల్‌గా ఈ సినిమా చాలా అద్భుతంగా వుంటుంది. ఇందులో సిమ్రాన్, లైలా అందరి పాత్రలు చాలా బ్యూటీఫుల్‌గా వుంటాయి. మంచి కథ ఎమోషన్‌తో వస్తున్న హారర్ సినిమా ఇది. ఫిబ్రవరి 28న రిలీజ్ కాబోతోంది. అందరు హారర్ ఫ్యాన్స్‌కి ఈ సినిమా చాలా చాలా నచ్చుతుందని కోరుకుంటున్నాను అన్నారు. దర్శకుడు అరివళగన్ మాట్లాడుతూ, ఈ కథని నమ్మిన నిర్మాతలకి ధన్యవాదాలు. వైశాలి పెద్ద కమర్షియల్ హిట్ అయ్యింది. అది వాటర్ బ్యాక్ డ్రాప్‌లో వున్న కథ. ఆది నేను మళ్లీ సినిమా చేయాలని అనుకున్నప్పుడు సౌండ్‌ని హారర్‌థీంగా తీసుకోవాలని అనుకున్నాం. సౌండ్‌ని విజువలైజ్ చేసి హారర్ క్రియేట్ చేయడం ఛాలెంజ్‌గా అనిపించింది. తమన్ నా బెస్ట్ ఫ్రెండ్. విజువల్ కంటే పదిరెట్లు ఎక్కువ ఇంపాక్ట్ వున్న మ్యూజిక్ ఇచ్చారు. తన మ్యూజిక్ తో సినిమాకి ప్రాణం పోశారు. నాకు తెలుగు సినిమా చాలా ఇష్టం. తెలుగు ఆడియన్స్‌ని దృష్టి పెట్టుకునే ఈ సినిమా చేశాం. మంచి థియేటర్ ఎక్స్ పీరియన్స్ వున్న సినిమా ఇది. ఈ సినిమా కూడా అందరికీ నచ్చుతుందనే నమ్మకం వుందిఅన్నారు. దర్శకుడు దేవా కట్టా మాట్లాడుతూ, ఆదితో వన్ ఇయర్‌గా ట్రావెల్ చేస్తున్నాను. తను ఎక్స్ లెంట్ యాక్టర్. తను ప్రతి క్యారెక్టర్‌కి ఒక డిగ్నిటీ తీసుకొస్తారు. ఈ సినిమా గ్లింప్స్ చూసినప్పుడే అద్భుతం అనిపించింది. హాలీవుడ్ స్థాయిలో వుంది. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నానుఅన్నారు. రామజోగయ్య శాస్త్రి మాట్లాడుతూ.. ఇందులో నాలుగు పాటలు రాశాను. ఇందులో చిత్ర గారు పాడిన పాట నాకు చాలా ఇష్టం. ఆ పాట కోసం ఎదురుచూస్తున్నాను. మంచి కంటెంట్ వున్న సినిమా ఇది. తప్పకుండా గొప్ప విజయం సాధిస్తుందనే నమ్మకం వుంది అన్నారు.

## శ్రీదేవి నీ స్మరణలూ..!



బాలనటి నుంచి పద్మశ్రీగా ఎదిగిన శ్రీదేవి ఏడేళ్లక్రితం ఇదే రోజు (ఫిబ్రవరి 24)న మరణించినా ఆమె నటనా వైదుష్యాన్ని గుర్తుంచుకోవాలి.

'బడిపంతులు'లో బాల నటిగా, 'పదహారేళ్ల వసు'లో ప్రౌఢ నటిగా, 'దేవత' లో త్యాగమయిగా నటించిన శ్రీదేవి తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం చిత్రాల్లో తన నటనతో ఆకట్టకుని 'పద్మశ్రీ 'స్థాయికి చేరుకుంది. శ్రీదేవి సినిమాలలో పలికిన అపురూప సంభాషణలు కొన్నిం టిని, ఆమె హొయలని డైలాగ్ డెలివరీని ఒకసారి స్మరించుకుందాం.

"ఓ ఆడపిల్లని ఆకర్షించడానికి ఇంత రిస్క్ తీసుకోలేదు. అదృష్టం కలిసి రాక మీకేదైనా ప్రమాదం జరిగితే. మీ మగవాళ్లవన్నీ మొండి పనులు. తుపాకి లాక్కున్నాడే! కానీ, అది మిస్సయ్యి నేను మీ ఎలుగుబంటి ఫ్రెండ్‌ని కాల్చేసి ఉంటే ఏమయ్యేది....ఆహ్.. ఏమైంది.. హు. ... ఆహ్. నాకు తెలుసు. నా మీద కసి తీర్చేందుకు కావాలని ఆపవ్. ఓఒంటరి ఆడపిల్లకి ఇంత అన్యాయం తలపెడతావా?. ఇంత రాత్రి పూట అడ విలో. అహ్ అహ హ అహ్ హ..' 'వేటగాడు' సినిమాలో రాజా (యన్టీ్)తో రోజా (శ్రీదేవి).

"తారలు దిగి వచ్చిన వేళ" పాట ముగిసి ముగియక ముందే రాజేష్ (అక్కినేని నాగేశ్వరరావు)తో దేవి (శ్రీదేవి) స్టాపిట్. మీరు మనిషేనా,? ఎన్నిసార్లు చెప్పాలి, మీరంటే నాకు ఇష్టం లేదు, నా వెంట పడొద్దు, ఐ హేట్ యు.... ఐ హేట్ యు .! ఎన్ని సార్లు చెప్పినా వినిపించుకోకుండా.. అంటూ, ఆనక కల్పన (కవిత)తో, రాజేష్ తల్లి (పుష్పలత)తో పలికిన సంభాషణలు, మళ్లీ రాజేశ్ ను కలసి తను పలికించిన హావభావాలు ప్రేక్షక వర్గాన్ని మంత్రముగ్ధుల్ని చేశాయి. 1982లో విడుదలైన 'దేవత' సినిమాను అవలోకిస్తే ......'మీ దంతములు తెల్లగా నిగనిగలాడాలంటే కాల్గేట్ టూత్ పేస్టునే వాడండి, టంగ్ టుంగ్'... ఇలా ... శ్రీదేవి పలికిన సంభాషణలు గుర్తుండే ఉంటాయి.

1985లో జులైలో విడుదలైన."వజ్రాయుధం సినిమాలో కిరీటి (కృష్ణ)తో సుభద్ర (శ్రీదేవి). (వజ్రాయుధం) "నేను వేసుకొనే లిప్ స్టిక్ ఖరీదు చెయ్యని నువ్వు నా జోలికి వచ్చినప్పుడే నీ జాతకం తలకిందులయ్యింది మిస్టర్. ఎప్పటికైనా నీ సంగతి చూడకపోను. హు...

'ఒక రాధ ఇద్దరు కృష్ణులు' సినిమాలో "పిచ్చి బామ్మా!, ఇప్పుడు వచ్చింది కోయ దొరా కాదు, కోతి దొరా కాదు మా ఇంటాయన" అని నవ్వులు ఒలకబోస్తూ రాధ (శ్రీదేవి) పలికినప్పుడు ఆ గోమూ, ఆ వగలూ...... అబ్బ.... అక్షరాల్లో రాయడానికి చాలదు. మరి అవి కంటేనూ, వింటేనే సరిపోతాయి.

## 'మెన్షన్ హౌస్ మల్లేష్ 'నుంచి మెలోడీ సాంగ్ లాంచ్

**శ్రీనాథ్ మాగంటి**, గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రలలో బాల సతీష్ దర్శకత్వంలో కనకమేడల ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజేష్ నిర్మిస్తున్న సినిమా మెన్షన్ హౌస్ మల్లేష్. ఇప్పటికే విడుదలలై ఈ సినిమా ఫస్ట్‌లుక్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది.తాజాగా హీరో అడివి ఈ సినిమా ఫస్ట్ సింగిల్ బంగారి బంగారి సాంగ్‌ని లాంచ్ చేశారు. మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి ఈ పాటని లవ్లీ మెలోడీగా కంపోజ్ చేశారు. హరిణి ఇవటూరి సోల్ ఫుల్ వోకల్స్ ప్లజెంట్‌గా వుంది. సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ అద్భుతంగా వున్నాయి. ఈ సాంగ్‌లో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ చాలా బ్యూటీఫుల్‌గా వుంది. ఈ చిత్రానికి ప్రముఖ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సురేష్ బొబ్బిలి మ్యూజిక్ అందిస్తున్నారు. అమ్మముత్తు డీవోపీ కాగా, గ్యారీ బిహెచ్ ఎడిటర్ బాధ్యతలు నిర్వహించారు. త్వరలోనే ఈ మూవీ థియేటర్స్‌లోకి రానుంది.



24-2Pg5.qxd:24-2Pg5.qxd 01/01/01 6:59 AM Page 1



# కేన్సర్ కారక ఉత్పత్తులకు దూరంగా ఉండాలి

## దేశ ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు

**ఛత్తార్‌పూర్(ఎంపి), ఫిబ్రవరి 23:** ప్రజలు క్యాన్సర్‌కు కారకమయ్యేప సిగరెట్, బీడీ, పొగాకు వంటి దూమపాన ఉత్పత్తులకు దూరంగా ఉండాలని ప్రధాని నరేంద్రమోడీ పిలుపునిచ్చారు. ఆదివారం మధ్యప్రదేశ్‌లోని ఛత్తార్‌పూర్‌లో భాగేశ్వర్‌దామ్‌మెడికల్ అండ్‌సైన్స్ రీసెర్చి సెంటర్‌కు శంకుస్థాపనచేసారు. ఈకార్యక్రమంలో మోడీ మాట్లాడుతూ దేశంతనకు ప్రజలకు సేవచేసే భాగ్యాన్ని కల్పించిందన్న ప్రధాని సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ మంత్రంపై దృష్టిని సారించానన్నారు. యూపిలోని ప్రయాగరాజ్‌లో కొనసాగుతున్న మహాకుంభమేళా దేశ ఐక్యతకు చిహ్నంగా భావితరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందన్నారు. కోట్లాది మంది తరలివస్తున్న మహాకుంభమేళాలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు పోలీసు సిబ్బందిని ఈ సందర్భంగా ప్రధాని ప్రశంసించారు. దేశ మత సాంస్కృతిక సాంప్రదాయాలను వ్యతిరేకిస్తున్న వారిపై ప్రధానిమోడీ విమర్శలు గుప్పించారు. ఇటీవలి కాలంలో ప్రజల్ని విభజించే నేతల గుంపును చూస్తున్నామని అనేకసార్లు విదేశీ శక్తులుసైతం ఈ వ్యక్తులకు మద్దతు ఇవ్వడం ద్వారా దేశాన్ని బలహీనపరిచేందుకు ప్రయత్నిస్తున్నాయి అన్నారు. హిందూ విశ్వాసాన్ని ద్వేషించే వ్యక్తులు శతాబ్దాలుగా ఏదో ఒకదశలో ఉంటున్నారని, బానిస మనస్తత్వం కలిగిన వ్యక్తులు మన విశ్వాసాలు, నమ్మకాలు, ఆలయాలు,



మతం సంస్కృతి, సూత్రాలపై దాడి కొనసాగిస్తున్నారన్నారు. వీరు మన పండుగలు సాంప్రదాయాలు ఆచారాలను దుర్వినియోగం చేస్తారన్నారు. మన సమాజాన్ని విభజించడం తద్వారా ఐక్యతను విచ్ఛిన్నం చేయడమే వారి అజెండా అన్నారు. ఇలాంటి సమయంలో ఎంతోకాలంగా దేశంలో ఐక్యతామంత్రి గురించి అవగాహన కల్పిస్తున్న ధీరేంద్రశాస్త్రిప్రజల ప్రయోజనాలకోసం పదెకరాల్లో కేన్సర్ ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పాటు చేయాలని సంకల్పించడం గొప్పవిషయం అన్నారు. ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో క్యాన్సర్ నియంత్రణకు పలు ప్రకటనలు చేసారు. క్యాన్సర్ ఔషధాలు మరింత చౌకగా లభించేలా నిర్ణయం తీసుకున్నామని రాబోయే మూడేళ్లలో దేశవ్యాప్తంగా ప్రతిజిల్లాలో క్యాన్సర్ డేకేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.



# ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్షనేతగా అతిశి మోర్లేనా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** ఆప్ నాయకురాలు ఢిల్లీ మాజీ సీఎం అతిషి అసెంబ్లీ ప్రతిపక్ష నేతగా ఎన్నికయ్యారు. ఢిల్లీలో ప్రతిపక్షనేతగా ఒక మహిళానేత ఎన్నిక కావడం ఇదే మొదటిసారి. కీలకపదవిని చేపట్టిన తొలి మహిళానేతగా ఆమె చరిత్రలో నిలిచారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఒక మహిళా ప్రతిపక్షనేతగా బాద్యతలు నిర్వహించనున్న అతిశి ఢిల్లీ మహిళా సీఎంతో తలపడుతున్నారు. ఆదివారం నిర్వహించిన ఆప్ శాసనసభా పక్ష సమావేశంలో అతిశిని ప్రతిపక్షనేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కీలకపదవికోసం ఎమ్మెల్యే సంజీవ్‌ఝా ఆమె పేరును ప్రతిపాదించారు. తనను విశ్వసించినందుకు ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్‌కు శాసనసభా పక్షానికి అతిశి కృతజ్ఞతలు తెలిపారు. బలమైన ప్రతిపక్షం ప్ర.జల గొంతుకకు ప్రతీకగా నిలుస్తుందని అతిశి అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ సమావేశాల మొదటి సెషన్ సోమవారంనుంచి ప్రారంభం కానుంది. మూడురోజులపాటు జరగనున్న సమావేశాల్లో గత ఆప్ ప్రభుత్వ పని తీరుపై కాగ్ నివేదికను సభలోప్రవేశపెట్టనున్నట్లు బిజెపి తెలిపింది. ఫిబ్రవరి ఐదున జరిగిన ఎన్నికల్లో 27 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత హస్తిన శాసనసభలో కాషాయజెండా రెపరెపలాడింది. కేజ్రీవాల్‌పై అవినీతి మరకలు, పదేళ్లపాలన నేపథ్యంలో ఆప్‌పై ప్రభుత్వ వ్యతిరేకత అందుకు తోడయ్యాయి. దీనితో ఫలితాల్లో బిజెపి ఏకంగా మూడింట రెండొంతుల మెజార్టీ సాధించింది. 70స్థానాలకుగాను 48 స్థానాలను బిజెపి కైవసంచేసుకోగా ఆప్ 22సీట్లకే పరిమితం అయింది. మెజార్టీ మార్కుకు 14 స్థానాల దూరంలో నిలిచి తన పురిటిగడ్డ అయిన ఢిల్లీలో తొలిసారి ఓటమి ఎదుర్కొంది. గత ఆప్ ప్రభుత్వ పనితీరుపై పెండింగ్‌లో ఉన్న కాగ్ నివేదికలన్నింటినీ అసెంబ్లీలో ప్రవేశపెడతామని అధికార బిజెపి ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. దీనితో ఇపుడు అసెంబ్లీలో ఆప్‌కు విషమ పరిస్థితి ఎదురవుతుందని చెప్పవచ్చు.

### కుంభమేళా యాత్రికులకు ప్రమాదం..

# ముగ్గురు మృతి

**పాట్నా, ఫిబ్రవరి 23:** మరికొన్ని రోజుల్లో మహా కుంభమేళా ముగియనుంది. ఈ క్రమంలో ఇప్పటికే అనేకమంది మేళాకు వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ నేపథ్యంలో వాహనాల్లో వస్తున్న వారికి అనేక చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. తాజాగా కుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తున్న ఓ స్కార్పియో వాహనం వేగంగా వచ్చి ఆగి ఉన్న కంటైనర్ ట్రక్కును ఢీకొట్టింది. దీంతో స్కార్పియోలో ప్రయాణిస్తున్న మహిళతోసహా ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. అదే సమయంలో మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన బీహార్ కైమూర్ జిల్లాలోని కుద్రా పోలీసు స్టేషన్ పరిధిలోని చిల్బిలి సమీపంలో చోటుచేసుకుంది. జాతీయ రహదారి 19పై ఆగి ఉన్న కంటైనర్ ట్రక్కును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.

సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులందరినీ చికిత్స కోసం కుద్రా ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అక్కడి నుంచి అందరినీ సదర్ హాస్పిటల్ భభువాకు రిఫర్ చేశారు. మృతుల్లో ఒకరిని నారాయణ్ మండల్ భార్య మీరాదేవి(50)గా గుర్తించారు. ఇది లఖిసరాయ్ జిల్లా ఎటాహ్ గ్రామానికి చెందినది. మరో ఇద్దరిని ఇంకా గుర్తించలేదు. గాయపడిన వారిలో ధన్‌బాద్‌లోని సిక్రీ గ్రామానికి చెందిన సుభాష్ కుమార్ భార్య సుస్థిదేవి (55), స్కార్పియో డ్రైవర్ జముయి నివాసి మహ్మద్ కౌశల్ (52), ధన్‌బాద్‌లోని సిక్రీ గ్రామానికి చెందిన రంజిత్ పాశ్వాన్ భార్య సుధాదేవి (35), నారాయణ్‌సరా గ్రామానికి చెందిన నారాయణ్‌సారి గ్రామానికి చెందిన కుమార్తె సోని కుమారి (22) ఉన్నారు. ఈ ఘటన తర్వాత పోలీసులు మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

# మహాయుతికి షిండే గుడ్‌బై?

**ముంబయి, ఫిబ్రవరి 23:** అధికారంలో ఉన్న మహాయుతి కూటమిలో విభేదాలు పెరుగుతున్నాయి. కూటమి సభ్యుడు అజిత్‌పవార్ సైలెంట్‌గానే ఉన్నప్పటికీమరో కీలక సభ్యుడు ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలోని శివసేన మాత్రం బిజెపితో దూరం జరుగుతున్నట్లు స్పష్టం అవుతోంది. ప్రత్యేకించి 20 మంది షిండే సేన ఎమ్మెల్యేలకు భద్రత తొలగించినప్పటినుంచి కూడా శివసేన అధినేత షిండే సీఎం ఫడ్నవిస్‌తో కార్యక్రమాలకు దూరంగానే ఉంటూ వస్తున్నారు. ఇటీవల మహారాష్ట్రలో పర్యటించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పర్యటనకుసైతం వెళ్లలేదు. దీనితో బిజెపి నాయకత్వంపై షిండే తీవ్ర అసంతృప్తితోఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చలు జోరందుకున్నాయి. రానురాను ఇక ఈ విభేదాలు మరింతపెరిగి షిండే కూటమికి గుడ్‌బై చెపుతారన్న వార్తలు కూడా ప్రచారంలోకి వచ్చాయి. దీనికి తగ్గట్టుగానే నన్ను తేలిగ్గా తీసుకోవద్దు నేనేంచేయగలనో మీరంతా 2022లోనే చూసారు అంటూ షిండేచేసిన ప్రకటన కూడా పెద్దఎత్తున చర్చలకు దారితీసింది. షిండే ప్రకటన మహాయుతి మంచి కోసమేనని చెపుతున్నా ఇదొక హెచ్చరికఅని కూడా షిండే వర్గీయులు చెపుతున్నారు. అలాగే ఇన్‌ఛార్జిమంత్రుల నియామకంలో కూడా షిండే సిఫారసులు, సలహాలను పక్కనపెట్టడంతో షిండే మొత్తంగా అధికారిక కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. తాను ప్రతిపాదించిన లడ్కీబెహనా యోజన పథకం వల్లనే మహారాష్ట్రలో బిజెపి విజయం సాధించిందని షిండే వాదిస్తున్నారు. సీఎంపదవి దక్కకపోగా కనీసం తనకు హోంమంత్రి పదవిని కూడా ఇవ్వకపోవడం, తాముకోరిన కీలక కేబినెట్ పదవులు కూడా ఇవ్వకుండా తమ పార్టీని మరింత కించపరుస్తున్నట్లు చెప్పారు. మరోపక్క షిండేకు అజిత్ పవార్‌కు అంతగా పొసగడంలేదు. తమకు షిండే కంటే ఫడ్నవిస్‌తోనే ఎక్కువ సయోధ్య ఉన్నందున షిండే విభేదించినా తమ పార్టీకి ఎలాంటి నష్టంలేదన్న వాదన వినిపిస్తున్నారు. ఈక్రమంలో షిండే ఇక మహాయుతికి గుడ్‌బై చెపుతారన్న ప్రచారం కూడా మహారాష్ట్ర అధికార రాజకీయాల్లో జోరందుకుంది.



# వారంలో ప్రభుత్వం కోసం ఏం పనిచేసారు?

## నేటి రాత్రి 11.59 గంటల్లోపు జవాబివ్వాలి

## అమెరికా ప్రభుత్వ ఉద్యోగులకు మస్క్ మెయిల్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 23:** అమెరికా అధ్యక్షుడుగా డొనాల్డ్ ట్రంప్ రెండోదఫా పాలనలో ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్ కీలకంగామారారు. ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించే క్రమంలో దూకుడుగా ఉన్న మస్క్ ట్రంప్ ఏర్పాటు చేసిన డోజ్‌కు చీఫ్‌గా ఉన్నారు. తాజాగా అమెరికా ప్రభుత్వ ఉద్యోగులకు మరోషాక్ ఇచ్చారు. ఫెడరల్ ఉద్యోగులకు యుఎస్ ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ నుంచి మెయిల్ పంపించారు. అందులో ఉద్యోగులంతా గతవారం ప్రభుత్వం కోసం తాము ఏం పనిచేసారో వివరించాలని అలా చేయని పక్షంలో వారు తమ పదవులకు రాజీనామా ఇవ్వాలని పోస్టు చేసారు. ఈ మెయిల్‌కు సోమవారంరాత్రి 11.59 గంటల్లోపు ఐదు వాక్యాల్లో ఉద్యోగులు జవాబివ్వాలని ఆదేశించారు. అమెరికాకు చెందిన అతిపెద్ద ఉద్యోగ సంఘం అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ జాతీయ అధ్యక్షుడు ఎవరెట్ కెల్లీ మాట్లాడుతూ ట్రంప్ తీసుకుంటున్న చర్యలు ఫెడరల్ ఉద్యోగులపట్ల దేశప్రజలకు అందించే క్లిష్టమైన సేవలపట్ల ఆయనకున్న అయిష్టతను సూచిస్తున్నాయన్నారు. ప్రభుత్వం చట్టవిరుద్ధమైన తొలగింపులకు పాల్పడితే వాటిని సవాల్ చేస్తామన్నారు. తన జీవితంలో ఒక్కసారి కూడా నిజాయితీగా ప్రజాసేవచేయని ప్రపంచ కుబేరుడు మస్క్‌తో తమ ఉద్యోగులకు విధులగురించి చెప్పించడం తమను



అగౌరవపరచడమేనని అన్నారు. తమకు వచ్చిన మెయిల్‌కు స్పందించకూడదని ఉద్యోగ సంఘాలు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ డోజ్ విభాగానికి ప్రత్యేక అధికారాలిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేసారు. ఇకపై ఫెడరల్ ఏజెన్సీలు డోజ్ సహకారం సంప్రదింపుల తర్వాతనే ఉద్యోగుల తొలగింపు, నియామకాలపై నిర్ణయం తీసుకోవాలని ఆ ఉత్తర్వుల సారాంశం. ప్రతి ఏజెన్సీ ఉద్యోగుల తగ్గింపునకు ప్రణాళికలు చేపట్టాలని అవసరమైన మేరకు మాత్రమే నియామకాలుచేపట్టాలని అందువలో వివరించారు. అనంతరం మస్క్‌తోపాటు మీడియా సమావేశంలో వివరాలు తెలిపారు. డోజ్ పనితీరును అధ్యక్షుడు ప్రశంసించారు. దావాలను పట్టించుకోకుండా ముందుకు తీసుకెళ్లాలని టెస్లా సిఇఒకు సూచించారు.

# కపట వైఖరి ప్రదర్శిస్తున్న ప్రపంచ లిబరల్ నేతలు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 23:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న లిబరల్స్ కపటతత్వంతో వ్యవహరిస్తున్నారని ట్రంప్ విజయంతో భయాందోళనలకు గురవుతున్నారని ఇటలీ ప్రధాని జార్జియా మెలోని విమర్శించారు. వాషింగ్టన్ డిసిలో కన్సర్వేటివ్ పొలిటికల్ యాక్షన్ కాన్ఫరెన్స్‌ను ఉద్దేశించి వర్చువల్‌గా మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉపాధ్యక్షుడు జెడి వాన్స్‌లను ప్రశంసించారు. తనను భారత ప్రధాని నరేంద్రమోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను సాంప్రదాయవాద నాయకులుగా పేర్కొంటూ తమ ఎదుగుదలను చూసి ఉదారవాదులు తట్టుకోలేకపోతున్నారన్నారు. 90వ దశకంలో బిల్ క్లింటన్, టోనీ బ్లెయిర్ తదితరులు గ్లోబల్ వామపక్ష నెట్‌వర్క్‌ను సృష్టించారని, వారిని రాజనీతిజ్ఞులుగా పరిగణించిన లిబరల్స్ ప్రస్తుతం తమను అంటే మోడీ, మెలోని, ట్రంప్‌లను ప్రజాస్వామ్యానికి ముప్పుగా పేర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈరకంగా ఉదారవాదులు తమపై ఎంత బురదజల్లినా ప్రజలు వారి అబద్దాలను నమ్మటంలేదని తమనే గెలిపిస్తున్నారని మెలోని అన్నారు. ట్రంప్ అమెరికా అభివృద్ధిపరంగా స్థిరమైన దృక్పథంతో ఉన్నారని బయటనుంచి ఎన్ని వొత్తిల్లు వచ్చినా ప్రపంచదేశాల సాంప్రదాయ వాదులతోకలిసి ముందుకువెళుతున్నారని ప్రశంసించారు. ఈ సదస్సులో పాల్గొనాలని మెలోనీ నిర్ణయించుకోవడంతో ఇటలీలో సంచలనం కలిగించింది. ఆమె దీనికి దూరంగా ఉండాలని ఆదేశ ప్రతిపక్షనాయకులు డిమాండ్‌చేయడం మరింతప్రాధాన్యతను సంతరించుకుంది. వారి డిమాండ్లను పక్కనపెట్టి మెలోని ఈసదస్సులో వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు.



# బంగ్లా-పాక్ మధ్య 1971 తర్వాత తొలిసారి ప్రత్యక్ష వాణిజ్యం

## విదేశాంగ విధానంలో మార్పులు

**ఢాకా, ఫిబ్రవరి 23:** షేక్ హసీనా పదవి కోల్పోయిన తర్వాత యూనస్ నేతృత్వంలో బంగ్లాదేశ్ విదేశాంగ విధానంలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. భారత్‌కు దూరం జరుగుతూ పాకిస్థాన్ అనుకూల వైఖరిని ప్రదర్శిస్తోంది. ఈ క్రమంలోనే రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు బలోపేతం అవుతున్నాయి. 1971లో పాక్, బంగ్లాదేశ్ విడిపోయిన తర్వాత తొలిసారిగా ప్రత్యక్ష వాణిజ్యాన్ని పునఃప్రారంభించాయి. ప్రభుత్వం ఆమోదించిన మొదటి కార్గో కరాచీలోని పోర్ట్ ఖాసిమ్ నుంచి ఢాకాకు



బయలుదేరినట్లు పలు మీడియా వర్గాలు వెల్లడించాయి. ఫిబ్రవరి ప్రారంభంలో ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ పాకిస్థాన్ (టిసిపి) నుంచి బంగ్లాదేశ్ 50,000 టన్నుల బియ్యాన్ని కొనుగోలు చేసేందుకు అంగీకరించడంతో ఈ ఒప్పందం ఖరారు అయినట్లు తెలుస్తోంది. '1971 తర్వాత మొదటిసారిగా పాకిస్థాన్ నేషనల్ షిప్పింగ్ కార్పొరేషన్ (పిఎన్ఎస్‌సి) నౌక బంగ్లాదేశ్ ఓడరేవుకు తమ ప్రభుత్వ సరకును తీసుకెళ్తోంది. ఇది ఇరు దేశాల మధ్య సముద్ర వాణిజ్య సంబంధాలలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తోంది.' అని ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ వార్తాపత్రిక పేర్కొంది. ఈ రవాణా రెండు దశల్లో పూర్తవుతుందని.. ప్రస్తుతం 25 వేల టన్నుల బియ్యం తరలించారని వెల్లడించింది. మరో 25,000 టన్నుల బియ్యం మార్చి ప్రారంభంలో పంపే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గత యేడాది డిసెంబరులో 53 యేళ్లలో తొలిసారి పాక్ నుంచి నేరుగా బంగ్లాకు తొలి కార్గో షిప్ వచ్చినట్లు అప్పట్లో స్థానిక మీడియా కథనాలు వెలువడ్డాయి. పనామా జెండాతో ఉన్న ఆ నౌక 811 కంటైనర్లలో సోడా యాష్, మార్బుల్ బ్లాక్, ముడివస్త్రాలు, చక్కెర, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల వంటి వాటిని మోసుకొచ్చిందని వార్తా సంస్థలు వెల్లడించాయి. 1971లో బంగ్లాదేశ్ తూర్పు పాకిస్థాన్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశంగా ఏర్పడింది. నాటి నుంచి ఇరు దేశాల మధ్య ఎటువంటి వాణిజ్య సంబంధాలు లేవు. ఇన్నేళ్ల తర్వాత ఇరు దేశాల మధ్య జరుగుతున్న తాజా వాణిజ్య ఒప్పందాలు రెండు దేశాల మధ్య ఆర్థిక సంబంధాల బలోపేతం చేస్తూ.. ప్రత్యక్ష రవాణా మార్గాలను సులభతరం చేయడానికి ఉపయోగపడతున్నట్లు తెలుస్తోంది.

# కనీస మద్దతు ధరలు అమలుకు రూ.30వేల కోట్లు కేటాయించండి

## కేంద్ర మంత్రులతో రైతు సంఘాల నేతలు



**చండీగఢ్, ఫిబ్రవరి 23:** పంటల కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత సహా పలు అంశాలపై కేంద్ర ప్రభుత్వంరైతు సంఘాల నేతలు మధ్య ఆరో విడత చర్చలు సాఫీగా కొనసాగాయి. చండీగఢ్‌లోని మహాత్మాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో సాయంత్రం ఆరుగంటలనుంచి రాత్రి 9 గంటలవరకూ కొనసాగిన సమావేశానికి కేంద్ర మంత్రులు శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రహ్లాద్‌జోషి, పియూష్‌గోయల్‌లు హాజరుకాగారైతుసంఘాల ప్రతినిదులు 28 మంది పాల్గొన్నారు. మంచి వాతావరణంలో చర్చలుజరిగాయని, మార్చి 19న మరోసారి చండీగఢ్‌లోభేటీకావాలని నిర్ణయించామని కేంద్ర వనయవసాయ మంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరల అమలుకు నిజంగానే కట్టుబడి ఉంటే ప్రతి ఏటా ఇందుకు రూ.25 వేలకోట్లనుంచి రూ.30వేలకోట్లవరకూ నిధులు కేటాయించడం పెద్ద సమస్యకాదని రైతు నేతలు తెలిపారు. దీనివల్లకలిగే ప్రయోజనాలను వివరించగా సాధికారికమైన గణాంకాలను కేంద్ర ప్రభుత్వం కోరిందని అన్నారు. వారం రోజుల్లో అందిస్తామని తెలిపామన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చాలకు చెందిన జగ్‌జీత్‌సింగ్ దల్లేవాల్, స్వరణ్‌సింగ్; కాకాసింగ్ కొట్రా తదితర రైతులనేతలు ఇద్దరు పంజాబ్ రాష్ట్రమంత్రులు చర్చల్లో పాల్గొన్నారు.



# ఆమ్ ఆద్మీపార్టీలో చేరిన పంజాబీ నటి సోనియామాన్

**చండీగఢ్, ఫిబ్రవరి 23:** పంజాబీ నటి సోనియామాన్ ఆమ్ ఆద్మీపార్టీలోచేరింది. కీర్తికిసాన్‌యూనియన్‌నేత బల్దేవ్‌సింగ్‌కుమార్తె అయిన ఆమె ఆదివారం ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ సమక్షంలో ఆపార్టీ కండువా కప్పుకుని పార్టీ సభ్యత్వం స్వీకరించింది. ఆప్ పంజాబ్ విభాగం ఆమె చేరికను సోషల్‌మీడియాలో పేర్కొంది. కీర్తి కిసాన్ యూనియన్‌నాయకుడు ఎస్ బల్దేవ్‌సింగ్‌కుమార్తె పంజాబినటి సోనియామాన్ జాతీయ కన్వీనర్ సమక్షంలో ఆప్‌లో చేరారు. ఆమ్ ఆద్మీ పార్టీ కుటుంబంలోకి ఆమెకు స్వాగతం అని చెప్పారు. పంజాబితో పాటు హిందీ మరాఠి, మలయాళం, తెలుగుతో సహా పలుభాషా చిత్రాల్లో సోనియామాన్ నటించింది. ఆమె తొలిచిత్రం హైడ్ అండ్ సీక్. 2014లో కహైన్‌హైమేరా ప్యార్ సినిమాతో హిందీలో తెరంగేట్రం చేసింది. 2020లో హ్యాపీ హార్డీ, హీర్‌చిత్రాల్లో నటించింది. మరోవైపు 2018లో హత్యకు గురయిన పంజాబీ గాయకుడు సిద్దూ మూసేవాలతోసహా ప్రసిద్ధ సింగర్స్‌తో కలిసి సోనియామాన్ పనిచేసింది. కిసాన్‌యూనియన్‌నేత అయిన ఆమె తండ్రి బల్దేవ్ సింగ్‌ను 1980లో ఖలిస్తానీ ఉగ్రవాదులు కాల్చి చంపారు.

# చోరీ సొమ్ముతో లాటరీ టికెట్ కొనుగోలు

## రూ.450 కోట్ల జాక్‌పాట్..తీసుకుందామంటే పోలీసుల భయం

**పారిస్, ఫిబ్రవరి 23:** చోరీ చేసిన ఎటిఎం కార్డుతో కొనుగోలు చేసిన లాటరీ టికెట్‌కు ఏకంగా రూ.450కోట్ల బంపర్ లాటరీ తగిలింది. లాటరీ నిర్వాహకులు విజేతకోసం నిరీక్షిస్తుంటే ఈ సొమ్ము కోసం వెళితే తామెక్కడ దొరికిపోతామోనన్న భయం ఆదొంగలను వెంటాడుతోంది. కార్డు సొంతదారుడు పర్సుపోయిందన్న కేసును ఉపసంహరించుకుంటాను. కార్డు, లాటరీ టికెట్‌తో వస్తే జాక్‌పాట్ సొమ్మును సమానంగా పంచుకుందాంమంటూ ప్రకటన ఇచ్చారు. జీన్‌డేవిడ్ అనే వ్యక్తి ఇటీవల తన బ్యాగు అందులోని పర్సు పోయిందని పోలీసులకు ఫిర్యాదు చేసాడు. పర్సులోని క్రెడిట్ డెబిట్ కార్డులను





బ్లాక్ చేసేందుకు బ్యాంకు అధికారులను సంప్రదించగా అప్పటికే వినియోగించినట్లు చెప్పారు. పోలీసుల దర్యాప్తులో కార్డును చివరిగా ఒక షాపులో లాటరీ టికెట్ కొనుగోలుకు ఇద్దరు వ్యక్తులు ఉపయోగించారని తేలింది. ఇపుడు అదే టికెట్‌కు లాటరీ వచ్చింది. అయితే పోలీసులు తమ కోసం గాలిస్తున్నందున లాటరీ సొమ్ము కోసం వెళితే దొరికిపోతామని దొంగలు భయపడుతున్నారు. లాటరీ టికెట్ గడువు సమీపిస్తున్నందున కార్డు సొంతదారు చేసిన రాజీప్రతిపాదనకు దొంగలు అంగీకరిస్తారో లేదో అని వారికి అనుమానం పట్టిపీడిస్తోంది. తీరా వెళ్లాక పోలీసులు పట్టుకుని జైల్లో వేస్తారన్న భయం వెంటాడుతోంది. గడువులోగా ఎవరూ ముందుకు రాకపోతే లాటరీ సొమ్ము ప్రభుత్వానికి చెందుతుందని న్యాయవాది ఒకరు తెలిపారు.

# క్షయకు ఎంఆర్ఎన్ఎ టీకా..

## త్వరలో మనుషులపై ప్రయోగాలు!

**మెల్‌బోర్న్, ఫిబ్రవరి 23 :** క్షయ వ్యాధి నివారణకు ఆస్ట్రేలియాకు చెందిన శాస్త్రవేత్తలు అభివృద్ధి చేస్తున్న ఎంఆర్ఎన్ఎ టీకా ప్రయోగాల్లో కీలక ముందడుగు పడింది. శాస్త్రవేత్తలు ఈ టీకాను ఎలుకలపై ప్రయోగించగా సత్ఫలితాలు వచ్చాయి. క్షయకు కారణమైన బ్యాక్టీరియాపై ఈ టీకా సమర్ధవంతంగా పోరాడి.. ఎలుకల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించినట్లు శాస్త్రవేత్తల పరిశోధనల్లో తేలింది. దీంతో ఈ టీకాను మనుషులపై ప్రయోగించేందుకు సిద్ధమవుతున్నారు. కొవిడ్‌ను ఎదుర్కొనేందుకు తొలిసారిగా ఎంఆర్ఎన్ఎ టీకాల అభివృద్ధి జరిగింది. కాగా, ప్రస్తుతం క్షయ రోగులకు బిసిజి టీకాలు ఇస్తున్నారు.





# 32 మంది మత్స్యకారులు, ఐదు పడవలు సీజ్ చేసిన శ్రీలంక



**రామనాథపురం, ఫిబ్రవరి 23:** అంతర్జాతీయ సరిహద్దుజలాలను అతిక్రమించితమ దేశ జలాల్లోకి ప్రవేశించాయని శ్రీలంక నావికాదళం అధికారులు ఐదు యాంత్రిక పడవలను స్వాధీనంచేసుకుని 32 మంది మత్స్యకారులను కూడా అదుపులోకి తీసుకున్నారు. వీరంతా రామనాథపురం ప్రాంతానికి చెందినవారు. అంతర్జాతీయ మారిటైమ్ బౌండరీలైన్(ఐఎంబిఎల్)ను దాటి తమ జలాల్లోకి వచ్చినట్లు శ్రీలంక నేవీ ప్రకటించింది. వీరి అరెస్టుతో రామనాథపురంలో మత్స్య కారులు తమ నిరవధిక సమ్మెను మరింతగా ఉధృతం చేస్తున్నట్లు ప్రకటించారు. వాస్తవానికి 2నెల 28వ తేదీనుంచి నిరవధిక సమ్మెను నిర్వహించేందుకు నిర్ణయించారు. మొత్తం 450 వరకూ మెకనైజ్డ్ బోట్లు రామేశ్వరం నుంచి గత శని వారం రాత్రి సముద్రంలోకి వెళ్లాయి. శ్రీలంక నేవి పెట్రోల్ యూనిట్ వాటిని ఛేదించడం ప్రారంభించాయి. ఐఎంబిఎల్‌కు సమీపంలోనే వారు చేపలు పడుతున్నారు. ఐదు పడవలు సముద్రజలాల్లో ఉండటంతో వాటిని పట్టుకుని 32 మందిని అరెస్టు చేసినట్లు వారు ఆరోపి స్తున్నారు. వారందరినీ మన్నార్ ఫిషరీస్ శాఖకు అప్పగించారు. రామనాథపురంలో ఉన్న సీని యర్ అధికారి ఒకరు పడవల యజమానులు ఎఫ్ శేషురాజా, ఎస్ విజయకులం, ఎస్ ఆరో కియ మంత్రో తంగచి మదమ్, ఎం జయప్రకాష్, గోపాల్ మూకై యూర్‌లుగా గుర్తించినట్లు చెప్పారు. గడచిన రెండునెలల్లో మొత్తం 108 మంది మత్స్య కారులను శ్రీలంక నేవీ అరెస్టు చేసింది. మొత్తం 16 పడవలను కూడా సీజ్ చేసినట్లు తేలింది. వీరిలో 11 పడవలను, 66 మంది మత్స్య కారులను ఒక్క ఫిబ్రవరిలోనే అరెస్టు చేసింది. ఇదిలా ఉంటే ఫిషర్‌మెన్ అసోసియేషన్లు కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని శ్రీలంక అదుపులోకి తీసుకున్న మత్స్యకారులు, సీజ్ చేసిన పడవలను విడిపించాలని డిమాండ్ చేస్తున్నాయి. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కేంద్ర మంత్రులను, ప్రధాని మోడీని కోరుతున్నారు.

# కు.ని. వల్లే తమిళనాడుకు తగ్గుతున్న లోక్‌సభ సీట్లు

## సిఎం స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు

**చెన్నై, ఫిబ్రవరి 23:** కుటుంబ నియంత్రణ పాటించినందువల్లనే తమిళనాడులో తమకు లోక్‌సభ స్థానాలు తగ్గాయని ముఖ్యమంత్రి స్టాలిన్ సంచలన వ్యాఖ్యలుచేసారు. గతంలోకూడా స్టాలిన్ లోక్‌సభ సీట్లు తగ్గడానికి కలకారణాలను వివరిస్తూ వ్యాఖ్యానించారు. 16 మంది పిల్లలు, 16 రకాల సంపద అంటూ ఒక ఉన్న ఒక సామెతను గుర్తుచేస్తూ స్టాలిన్ ఈ వ్యాఖ్యలు చేసారు. పార్టీలోని సీనియర్‌నాయకుడి ఇంట్లో వివాహానికి హాజరయిన స్టాలిన్ తనను కలిసిన మీడియాతో ముచ్చటించారు. కొలత్తూరు నియోజకవర్గంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తగా పెళ్లిచేసుకుంటున్న వధూవరులు తమ పిల్లలకు సరైన తమిళపేర్లుపెట్టాలని సూచించారు. ఒక చక్కని ప్రణాళిక కలిగిన కుటుంబం కోసమే కుటుంబనియంత్రణ అమలుకు వచ్చిందని, ఇపుడు ఎంతమంది పిల్లలుండాలన్నది వారే నిర్ణయించుకోవాల్సి వస్తోందన్నారు. అయితే



రాష్ట్రం పరంగా ఈ కుటుంబ నియంత్రణ వల్ల రాష్ట్రంలో పార్లమెంటరీ స్థానాలు గణనీయంగా పడిపోయాయని, రానున్న నియోజకవర్గాల పునర్విభజనలో కూడా దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభ సీట్లు తగ్గేప్రమాదం ఉందని ఆయన అన్నారు. తమిళనాడులో 39 లోక్‌సభ స్థానాలున్నాయి. ఎలాంటి తగ్గింపును అయినా సరే తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్టాలిన్ ఈ సందర్భంగా వ్యాఖ్యలు చేసారు.



# చంద్రబాబుకు నెల్లూరులో ఘన స్వాగతం

## బీదా వారి పెళ్లి సందడిలో చంద్రబాబు

## నూతన దంపతులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి

**నెల్లూరు, కలెక్టరేట్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నెల్లూరులో ఘన స్వాగతం లభించింది. ఆయన మధ్యాహ్నం 1.15 నిమిషాలకు నెల్లూరు రూరల్ మండలం కనుపర్తిపాడు జడ్పి హైస్కూల్ లో ఏర్పాటు చేసిన హెలిపాడ్‌కు చేరుకున్నారు. హెలిపాడ్ వద్ద రాష్ట్ర పురపాలక పట్టనాభివృద్ధి శాఖామంత్రి పొంగూరు నారాయణ, స్థానిక ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సూళ్ళూరు పేట ఎమ్మెల్యే విజయశ్రీ,డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, తహాశీన్ స్థానిక నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, సివిల్ సప్లైస్ డైరెక్టర్ పట్టాభి రామిరెడ్డి, మాజీ మంత్రి పరసా రత్నం, మాజీ ఎంఎల్ఏ విజయ రామి రెడ్డి జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్,ఎస్పీ కృష్ణ కాంత్, జాయింట్ కలెక్టరు కె. కార్తీక్, టీజీపీ స్పెషల్ కలెక్టర్ శీనా నాయక్, కావలి ఆర్డిఓ వంశీ కృష్ణ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం నెల్లూరు రూరల్ నియోజకవర పరిధిలోని గొలగమూడి రోడ్డులో ఉన్న విపిఆర్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం జరిగిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ శాసన మండలి సభ్యుడునెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర కుమారుడు వివాహా వేడుకకి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ముఖ్యమంత్రి 2 గంటల 18 నిమిషాలకు కనుపర్తి పాడు హెలిపాడ్ నుండి బయలు దేరి ఉండవల్లి వెళ్లారు వీడ్కోలు పలికిన వారిలో మునిసిపల్ మంత్రి నారాయణ, ఎంపీలు వేమి రెడ్డి ప్రభాకర రెడ్డి, బీదా మస్తాన్ రావు,ఎంఎల్ఏ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ,ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయ కర్త పెందుర్తి వెంకటేష్, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ,నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ తదితరులు వీడ్కోలు పలికారు.



శ్రీశైల భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామివార్లకు పట్టువస్త్రాలు సమర్పిస్తున్న దుర్గమ్మ ఆలయ ఇఓ కె రామచంద్రమోహన్

# శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు దుర్గమ్మ తరపున పట్టువస్త్రాలు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ తరపు శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు పట్టు వస్త్రాలను ఆదివారం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇఓ కె రామచంద్రమోహన్ శ్రీశైలం ఆలయ ఇఓ శ్రీనివాసరావుకు అందించారు. పట్టువస్త్రాలు తీసుకెళ్ళిన ఇఓ, దుర్గమ్మ ఆలయ పండితులకు మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ మంత్రపఠనాలతో స్వాగతం పలికి పట్టువస్త్రాలను అందుకున్నారు. అనంతరం పట్టువస్త్రాలు తెచ్చిన బృందానికి వేదాశీర్వచనం అందించారు.

**వేదోక్తంగా సూర్యోపాసన:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం వేదోక్తంగా సూర్యోపాసన సేవను నిర్వహించారు. కళావేదికపై పండితులు శ్రీ సూర్యనారాయణ మూర్తిని వేంచేపు చేసి అక్కడ ఆదిత్యహృదయం, సూర్యనమస్కారాలు, సూర్యాష్టకం, అరుణపారాయణ వంటి మంత్రోచ్ఛారణలతో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు. ఈ సూర్యోపాసన సేవలను మాఘమాసంలో ఏకాదశి, ఆదివారం తదితర విశేష దినాల్లో నిర్వహిస్తామని పాల్గొన దలచిన భక్తులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.కనకదుర్గమ్మ.ఓఆర్‌జి వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకోవాలని ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు.

**మూలానక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతి యాగం:** దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం మూలానక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతి యాగాన్ని వేదోక్తంగా నిర్వహించారు. పండితులు మంత్రోచ్ఛారణల నడుమ యాగం నిర్వహించి పూర్ణాహుతులు సమర్పించారు.



కాణిపాకం దేవస్థానం తరపున పట్టు వస్త్రసాలను సమర్పించేందుకు మహానందిలో ఊరేగింపుగా తీసుకెళుతున్న ఆలయ ఈఓ దంపతులు, అర్చకులు

# మహానందీశ్వరునికి గణనాధుని పట్టువస్త్రాల సమర్పణ

**కాణిపాకం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా మహానంది శ్రీమహానందీశ్వర స్వామివారి దేవస్థానంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోతవ్సాలను పురస్కరించుకుని కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం తరపున స్వామి, అమ్మవార్లకు ఆదివారం పట్టువస్త్రాలను సమర్పించారు. ప్రతిఏటా బ్రహ్మోత్సవాల సందర్భంగా కాణిపాకం దేవస్థానం తరపున స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. ఈమేరకు కాణిపాకం ఆలయ ఈఓ ఈఓ పెంచల కిషోర్ దంపతులు, ఆలయ అధికారులు, అర్చకులు మహానందికి చేరుకుని స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. పట్టువస్త్రాలను సమర్పించేందుకు శ్రీమహానంది దేవస్థానంకు చేరుకున్న వారికి మహానంది ఆలయ ఈఓ శ్రీనివాసులురెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు మంగళవాయిద్యాల నడుమ నూతన పట్టువస్త్రాలను ఊరేగింపుగా తీసుకువెళ్ళి ఆలయంలో అందజేశారు. వాటిని స్వామి, అమ్మవార్లకు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మహానంది దేవస్థానం ఏఈఓ మధు, సూపరెండెంట్ శ్రీనివాస్, కాణిపాకం ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు, స్థానాచార్యులు పణిస్వామి,ప్రధాన అర్చకులు గణేష్ గురుకుల్‌లతో పాటు వేదపండితులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బిసి సొరంగంలో చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటికి తీసుకురావాలి

## తెలంగాణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** శ్రీశైలం ఎడమ గట్టు సొరంగ మార్గం ప్రమాదంలో చిక్కుకున్న 8 మంది క్షేమంగా బయటికి రావాలని ఆకాంక్షిస్తు న్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత 10 సంవత్సరాలు పట్టించుకోకుండా ఉన్న శ్రీశైల సొరంగ మార్గాన్ని.. త్వరత గతిన పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సంతోషకరమన్నారు. టన్నెల్ పనులు ప్రారంభించే ముందు టన్నెల్ బోర్‌మిషన్ (టీబిఎం) ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి అనుమతులు ఇవ్వాల్సిన లాజికల్ సర్వే అధికారులు ఏమరపాటు వలన ఈ ఘటన జరిగి ఉండవచ్చని తెలుస్తుందన్నారు. శ్రీశైలం రిజర్వాయర్ లోని నీరు టన్నెల్ కాంటూర్ లెవెల్ కంటే ఎక్కువగా ఉండడం వలన 14 కిలోమీటర్ల నుంచి 19.500 కిలోమీటర్లలో ఊట నీరు వస్తుందని.. ఈ ప్రాంతంలో గ్రానైట్, రాతిశిల కంటే మట్టి ప్రాంతం ఎక్కువగా ఉండడం ఈ ప్రమాదం జరిగి ఉంటుందన్నారు. టన్నెల్ లోపల ఎప్పుడు ఆక్సిజన్ సిలిండర్లను అందుబాటులో ఉంచి పనులు నిర్వహించాలని, ఈ ఘటనపై నిపుణుల కమిటీని వేసి విచారణ జరిపించాలని సాంబశివరావు కోరారు.

# కేశోపనిషత్తుకు నిదర్శనం శ్రీకాళహస్తీశ్వరాలయ నిర్మాణం

## చారిత్రక కట్టడాలకు కొలువు శ్రీకాళహస్తీశ్వరాలయం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నాలుగు గోపురాల దృశ్యం,ఆలయంలో శ్రీకృష్ణదేవరాయలు ఏర్పాటు చేసిన ఏకశిలాస్థలంపై నంది విగ్రహం

**శ్రీకాళహస్తి - ప్రభాతవార్త**

శ్రీకాళహస్తీశ్వ రాలయాన్ని దర్శించటానికి దేశవిదేశాల నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. పురాతనమైన, అపూరవమైన కళాఖండాలను కాపాడటానికి ఎప్పటికప్పుడు పాలకులు ఎంతో కృషిచేస్తున్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన కార్యనిర్వహాణాధికారి టి.బాపిరెడ్డి ఇటు శివరాత్రి బ్రహోత్సవాల్ని, మరో వైపు పరిపాలనా సంస్కరణల్ని అమలు మహాశివరాత్రి నిర్వహిస్తున్నారు. సాధారణంగా పురాతనమైన ఆలయాలను పురావస్తు శాఖ స్వాధీనం చేసుకున్నపుడు వాటి ప్రాధాన్యతను వివరిస్తూ శిలాశాసనాలు ఏర్పాటు చేస్తునా న్నరు. అయితే కోట్లు రూపాయలు ఆదాయ వనరులు కల్పిస్తున్న దివ్యక్షేత్రంలో కనీసం గోపురాలకు సంబంధించిన సమాచారం లేకపోవటం గమనించదగ్గ విషయం. ఈ గోపురాన్ని ఎవరునిర్మించారు.ఎప్పుడు నిర్మించారు అనే వివరాలు కూడా లేదు. దాంతో ఇక్కడకువచ్చిన భక్తులు కేవలం 'సర్పదోష నివారణ పూజలకే పరిమిత మౌతున్నారు.

'కేసోపనిషత్తుకు' నిదర్శనంగా,మానవుడు ఆచరించాల్సిన ధర్మాలకు అనుగుణంగా ఆలయ నిర్మాణం జరిగింది.అయితే ఈ చరిత్రను భక్తులకు వివరించే గైడ్స్‌కూడా కరువయ్యారు.దాంతో 'సర్పదోష నివారణ' పూజలు మినహా ఇక్కడకు వచ్చిన భక్తులకు ఎలాంటి సమాచారం అందటంలేదు.దాంతో చారిత్రక కట్టడాల ప్రాధాన్యత చెప్పే దిక్కులేదు. ముఖ్యంగా పూర్వం ఆలయానికి భిక్షాలగాలిగోపురం నుంచి ప్రవేశించేవారు.అక్కడ నుంచి బాలజ్ఞానాంబికగోపురం నుంచి ప్రవేశిస్తే ఎన్నో అద్భుతమైన అంశాలు తెలుస్తాయి.అయితే దక్షిణగోపుర ం ప్రవేశం ఏర్పాటు చేసి పలు అంశాలను కనుమరుగు చేశారు.

**ఏక శిలాస్తంభం గురించి తెలిసేదెలా?**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో సుమారు 40 అడుగుల ఎత్తున ఏకశిలా స్తంభాన్ని 1516 లో విజయయాత్రను సాగిస్తు శ్రీకాళహస్తికి వచ్చిన శ్రీకృష్ణదేవరాయలు తన విజయచిహ్నంగా ఏర్పాటు చేశారు.దానిపై రాతి నంది విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.అలాగే భక్తుల సౌకర్యార్థం ఆయన 16 కాళ్ళమండపానికి సమీపంలో నేడు రాహు-కేతు దోషనివారణ సాధారణ పూజలు జరిపే మండపాన్ని నిర్మించారు.దీనిని నూరుకాళ్ళ మండపం లేదా రాయలవారి మండపం అని పిలిచేవారు.నేడు ఆ పేరు కనుమరుగు అయింది.రాయల వంశంలో చివరి రాజు అచ్యుత దేవరాయులు శ్రీకాళహస్తిలో రాజుగా పట్టాభిషేకం జరిపించుకున్నారు.ఆయన పట్టాభిషేక మహోత్సవం జరుపుకున్న మండపమే కోటా మండపం.అయితే ఈ పేర్లను తారుమారు చేసి నేటి అవసరాలకు దేవస్దానం వాడుకొంటుంది.దాంతో పవిత్రత అట్టకెక్కింది.సుమారు 15 సంవత్సరాల క్రితం ఆలయంలో శిల్పకళ ఎంతో ఆకర్షణీయంగా ఉండేది.ఈ శిల్పాలల్లో నాటి రాజుల చరిత్ర, జీవనవిధానం బావితరాలకు తెలిసేలా ఉండేది. కాని నేడా పరిస్దితి లేదు.ఎక్కడ చూసినా గేట్లు, దార్లులంటూ గందరగోళం సృష్టిస్తున్నారు. ఒకనాడు ఆలయంలో ప్రధానద్వారాల వద్ద నిలబడితే ఎంతో కన్నుల పండుగగా ఉండేది. ఏకశిల విజయస్తంభం,ధ్వజస్తభం చూడటానికి ఉండేది.నేడు ఇక్కడ ఇనుప గ్రిల్స్ వేసి స్తంభాలను బందించినట్లు చేశారు.గతంలో చూడని వారునేడు ఆ భాగ్యం కొల్పాయారు.

**రాయలవారి గోపురం..**

శ్రీకాళహస్తిలో మరో చూడదగ్గగోపురం.పట్టణానికే తలమానీకంగా సుమారు 15 కిలో మీటర్ల వరకు దర్శనమిచ్చే ఈ రాజగోపురాన్ని శ్రీకృష్ణాదేవరాయులు నిర్మించారు.ఈ గోపురం నుంచి శివరాత్రి బ్రహోత్సవాల్లో స్వామిఅమ్మవార్లు వస్తారు.దీనిని నాడు సుమారు 139 అడుగుల ఎత్తుతో నిర్మించారు.దీన్ని నిర్మాణానికి ధర్మరాజుల ఆలయం వద్ద నుంచి రాంప్ వేసినట్లు చెబుతారు.అయితే గోపురం నిర్మాణానికి పనిచేసినా కూలీలు పగలంతాకష్టపడి సాయంత్రం సువర్ణముఖినదిలో మునిగితే వారుపడ్డ కష్టానికి తగినట్టు బంగారం దొరికేదని ప్రశస్తి అలాంటి మహోన్నతమైన కట్టడం 500 సంవత్సరాల పాటు దేదీప్యమానంగా భక్తుల మనోభావాలకు ప్రతీకగా నిలిచి చివరకు కుప్ప కూలింది. దీంతో ఇక్కడ సుమారు రూ.60కోట్లతో నవయుగ కన్‌స్ట్రక్షన్స్ వారు నూతన రాజగోపురాన్ని నిర్మించారు.దీనికి చుట్టు బంధించినట్లు గ్రిల్స్ ఏర్పాటు చేశారు.ఆహ్లాదకర వాతావరణం ఉన్నా చూడటానికి అవకాశం లేకుండా ఉంది.

**శివయ్యగోపురం:** ఆలయంలో బిక్షాలగోపురం నుంచి ప్రవేశించి బాలజ్ఞానాంబిక గోపురం నుంచి లోపలికి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది పాతాళ వినాయకుడు. ఆ ఆలయానికి ఎదురుగా ఉన్న గోపురం శివయ్య గోపురం.ఉత్సవాల సందర్భంగా స్వామి అమ్మవార్లు ఈ గోపురం నుంచి బయటకువెళతారు.

**తిరుమంజనం వారి గోపురం:** ఆలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకొని బయటకు వచ్చే భక్తులకు దర్శనమిచ్చేది తిరుమంజనం వారి గోపురం ఈ గోపురం గుండా స్వామి అమ్మవార్ల సద్యోముక్తి ఉత్సవానికి పవిత్ర సువర్ణముఖి నదివద్దకు వెళతారు.గతంలో ఈ గోపురం పక్కనే ఆలయ జీర్ణోద్ధారణకు కృషిచేసిన నాటుకోటు చెట్టియార్ రామనాథం చెట్టియార్ నిలువెత్తు విగ్రహం ఉండేది.దానినినేడు దక్షిణ గోపురం వద్దకు మార్చారు.

**దక్షిణగోపురం:** నేడు ఇది విఐపిల రహదారిగా మారింది.గతంలో ఆలయానికి అతిధి గృహాలు లేని రోజుల్లోఈ గోపురం పవిత్రకు సూచకంగా ఉండేది. కాని నేడు ఈమార్గం గుండానే విఐపిలు,అధికారులు,పాలకులు వస్తుంటారు. పూర్వం బిక్షాల గోపురం నుంచి వచ్చే విఐపిలు నేడు దక్షిణ గోపురం గుండా ప్రవేశిస్తున్నారు. అయితే ఈ గోపురానికి సంబంధించిన ప్రాశస్త్యంను ఎవరూ పట్టించుకోరు. అవసరమైతే గోపురంలో కూడా దుకాణాలు ఏర్పాటుకు అనుమతిస్తారు.

# ఏడు వందల సంవత్సరాల చరిత్ర..అగస్తీశ్వరాలయ వైభవం

మహాశివరాత్రి ఉత్సవాలకు సిద్దం

**తొట్టంబేడు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** తొట్టంబేడు మండలం పెద్దకన్నలి గ్రామంలోని అగస్తీశ్వరాలయం శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతోంది. ఇక్కడి ఆలయంలో ఐదు రోజుల పాటు శివరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. సుమారు ఏడువందల సంవత్సరాల క్రితం చోళ రాజులు అగస్తీశ్వరాలయాన్ని నిర్మించినట్లు స్థలపురాణం చెబుతోంది. శ్రీకాళహస్తీశ్వరాల యానికి అనుబంధంగా ఉన్న ఆలయానికి ఇక్కడ జరిగే స్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవానికి శ్రీకాళహస్తీశ్వరాలయం తరపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. **స్థల పురాణం:** అగస్త్యమహాముని శివునిపై అలిగి వస్తుండగా మార్గమధ్యంలో పెద్దకన్నలి గ్రామం వద్ద కంటిచూపు పోయింది. తన తప్పును తెలుసుకున్న అగస్త్యముని ఇక్కడే



పెద్దకన్నలి గ్రామంలో వెలసిన అగస్తీశ్వరాలయ దృశ్యం

శివుని ప్రతిమను ఏర్పాటు చేసుకుని పూజించాడు. అగస్త్యుని భక్తికి మెచ్చిన పరమేశ్వరుడు కంటి చూపును ప్రసాదించాడు. ఈకారణంగా ఇక్కడి ఆలయానికి అగస్తీశ్వరాలయంగా పేరు స్థిర పడింది. అగస్త్యమునికి కంటిచూపు లభించడం వల్ల తొలుత ఈ గ్రామాన్ని కనులుగా పిలవడం మొదలుపెట్టారు. కాలక్రమేణా కన్నలిగా మారింది. గ్రామం పెద్దది కావడంతో పెద్దకన్నలిగా రూపుదిద్దుకుంది. అలాగే శ్రీకాళహస్తీశ్వరుని త్రిశూలస్నానం అనంతరం ఆలయానికి ఈశాన్యం వైపున గల అగస్తీశ్వరుని దర్శనం చేసుకుంటే శ్రేయస్కరమణి పురాణాలు ఘోషిస్తున్నాయి. చోళరాజుల కాలంలో నిర్మితమైన అగస్తీశ్వ రాలయం శిల్పసౌందర్యం అబ్బురపరుస్తోంది. ఆలయ లోపలి భాగంలో రాతి బండలమీద చెక్కబడిన వివిధ దేవతామూర్తుల విగ్రహాలతో పాటు రాతిపై చేపబొమ్మలు చెక్కడాలు ఏదో సూచిస్తున్నట్లుగా భావిస్తున్నారు. అయితే ఆచేపల బొమ్మల భావం మాత్రం ఇక్కడెవరికీ తెలికపోవడం గమనార్హం. దక్షిణవైపున ఏర్పాటు చేసిన ముఖద్వారానికి రెండుపక్కల కాపలాగా ద్వారపాలకులు ఉన్నారు. గర్భాలయానికి దక్షిణాన దక్షిణామూర్తి, పడమర బ్రహ్మ, ఉత్తముఖాన దుర్గాదేవి, మహావిష్ణువుల విగ్రహాలు కొలువుదీరి ఉన్నాయి. ఆలయానికి తూర్పున గల ధ్వజస్తంభ దర్శనంతో గుడి చుట్టు ప్రదక్షిణం చేసి స్వామివారి సేవలో భక్తులు పాల్గొనడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది కూడా మహాశివరాత్రి ఉత్సవాలను కన్నుల పండువగా నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు.

**ఆలయంలో ఉత్సవాల వివరాలు**

పెద్దకన్నలిలో వెలసి ఉన్న దుర్గాంబికా సమేత అగస్తీశ్వరస్వామి దేవస్థానంలో 25వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 25న మంగళవారం ధ్వజారోహణం, 26న బుధవారం మహాశివరాత్రి రాత్రి 3గం.లకు లింగోద్భవ దర్శనం, 27న గురువారం మూలస్థాన అభిషేకం, 28న శుక్ర వారం ఉదయం అభిషేకం, రాత్రి స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం అనంతరం గ్రామోత్సవం, మార్చి 1న ధ్వజావరోహణం కార్యక్రమాలు ఉంటాయన్నారు.

# అంబరాన్ని అంటిన ఐఐటి తిరుత్సవ 2025: ఉర్రూతలూగించిన సంగీత కళాకారులు

## సాంకేతిక,సంస్కృతిల మేళవింపు: డైరెక్టర్

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తికి సమీపంలోని ఏర్పేడులో వెలసిన తిరుపతి ఐఐటిలో మూడు రోజుల పాటు తిరుత్సవ-2025 సంబరాలు అంబరాన్ని అంటాయి. విద్యార్థుల్లోని కళలను బహిర్గతం చేయటానికి వారిలో నిగూఢంగా ఉన్న ఆలోచనలకు ప్రతిరూపంగా ప్రదర్శించిన నాటకాలు ఎంతో ఆకట్టుకున్నాయి. మూడు రోజుల పాటు ఆదో మేళాగా సాగాయి. సంస్కృతి, సాంకేతికతల మేళవింపుగా తిరుత్సవను ఏర్పాటు చేసినట్టు డైరెక్టర్ ప్రొఫేసర్ కె.యస్.సత్యనారాయణ అభివర్ణించారు.టోక్కో కల్చరల్ ఫేస్ట్ పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమాలు విద్యార్థులను ఎంతగానో అకట్టుకున్నాయన్నారు. ఎప్పుడూ పుస్తకాలు, చదువలకే కాకుండా సంగీతానికి కూడా ఎంతో ప్రాధాన్యత ఇచ్చామని వివరించారు. విద్యార్థులచే ఐఐటి ఇంటరాక్టివ్ 3డి మ్యాప్ క్యాంపస్ రూపకల్పన చేసినట్లు డైరెక్టర్ వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు ఇక ప్రతి ఏటా మూడు రోజుల పాటు నిర్వహిస్తామని డైరెక్టర్ వివరించారు. వినోదం కోసమే కాక సాంకేతికకు సంబంధించిన విద్యార్థుల ఆలోచనలను బహిర్గతం చేయటానికి ఈ ఉత్సవ్ ఎంతో ఉపయోగపడిందని వివరిం చారు. విద్యార్థులు తమలోని భావాలను అందరితో పంచుకొనుటకు కొత్త విషయాలను నేర్చుకొనుటకు,కొత్త ఆవిష్కరణలకు ఎంతో ఉపయోగపడ్డాయని వివరించారు.స్క్వాడ్ గేమ్, వన్ ఆన్ పేరిటజామ్, జర్నిఫర్ రిచెస్, అనలాగ్ మిస్టరి లను ఆవిష్కరించిన విద్యార్థులు ప్రముఖ సినీ సంగీత దర్శకులు,గాయకుడు థమన్ సంగీత విభావరితో సంతోష సంబరాల్లో మునిగి తేలారు. విద్యార్థులు రూపొందించిన రేస్ కార్‌ను తమన్ ప్రారంభించారు.ఆయన ప్రసంగం సంగీత ప్రపంచం గురించి వివరాలను విద్యార్థులు ఆశ్వాదించారు. ఆయన పాడుతుంటే విద్యార్థులు సంతోషంలో మునిగిపోయారు. ఆయనపాటకు కొందరు విద్యార్థులు కాలు కలిపారు. మరి కొందరు కేరింతలతో సంబరాల్లో మునిగి పోయారు. ఇక హరిచరణ్,శిరీష,ఆకాష్టతో పాటు ఇతర కళాకారులవిభావరిలతో పాటు విద్యార్థులు తాము రూపొందించుకున్న నాటికల్లో తమ కళా హృదయాన్నిప్రదర్శించారు. తమ ఆలోచనలను ఆవిష్కరించారు.

**రాబోవు రోజుల్లో దేశంలోని అగ్ర ఐఐటిల సరసన తిరుపతి ఐఐటి:తమన్:** తిరుత్సవ-2025లో ముఖ్యఅతిధిగా హాజరైన సంగీత దర్శకులు ,గాయకులు తమన్ మాట్లాడుతూ తిరుపతి ఐఐటిని చూసిన తరువాత తనకు విద్యార్థి దశ గుర్తుకు వస్తుందని తన బాల్యాన్ని గుర్తుకు తెచ్చుకున్నారు.విద్యార్థి దశ కీలకమన్నారు. ఈ




దశలో తమలోని ప్రతిభా పాటవాలను వెలికి తీయటానికి వేదిక అన్నారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేయటానికి ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. గ్రామాల్లో తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చెమటోడ్చి మనల్ని ఉన్నత విద్యకు పంపుతారు. మనంప్రయోజకులమై వారికి అండగా నిలవాలన్నారు.తిరుపతి ఐఐటి చూసిన తరువాత డైరెక్టర్ ప్రొఫేసర్ కె.యస్ సత్యనారాయణకు నమస్కరించాలనిపించిందన్నారు. ఎంతో కృషి చేస్తే తప్ప క్యాంపస్ ఇంత అందంగా రూపొం దించలేరన్నారు. చక్కటి క్యాంపస్ ఆహ్లాదకర వాతావరణం,అంతకన్నా చదువుకోటానికి మంచి క్యాంపస్ అలాగే తమలోని ఆలోచనలను బహిర్గతం చేయటానికి ఇలాంటి కార్యక్రమాలు అమలు చేయటం ఆయనలో మీ అభ్యున్నతికి గల ఆశయాలకు నిదర్శనం అన్నారు.తాను ఇక్కడ గడిపిన నాలుగుగంటలు క్షణాల్లా గడిచిపో యాయన్నారు. ఇక్కడ వాతావరణం గమనిస్తే తిరుత్సవను తిలకించటానికి ఇతర ప్రాంతాల విద్యార్థులకు కూడా అవకాశం కల్పించటం అభినందనీయం అన్నారు.

ప్రస్తుతం తాను ప్రారంభించిన బైక్ ఇంజన్‌తో కారు వారిలోని సాంకేతిక పరిజ్ఞానానికి నిదర్శనం అని అభినందించారు.

కాగా సినీనటుడు అవసరాల శ్రీనివాస్ ఆగమనంతో విద్యార్థులు సెల్ఫీలకు అభ్యర్థించారు.డిజె ప్రదర్శనలో రూహాన్ ప్రదర్శనలను విద్యార్థులను కట్టిపడేసింది.

# కన్నుల పండువగా రథరంగ డోలోత్సవం

**చంద్రగిరి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలలో ఆదివారం సాయంత్రం వరకు స్వామివారి రథరంగ డోలోత్సవం (స్వర్ణ రథోత్సవం) కన్నుల పండువగా సాగింది. ఆలయ ప్రధాన అర్చకుడు బాలాజీ రంగాచార్యులు వాహన విశిష్టతను వివరిస్తూ శ్రీవారు శ్రీదేవి (లక్ష్మీదేవి) బంగారు కాగా ఆమెను భరించే స్వామికి బంగారు రథంలో ఊరేగడం ఎంతో ఆనందం. బంగారం శరీరాన్ని తాకుతుంటే శరీరంలో రక్తప్రసరణ సవ్యంగా సాగుతుంది. బంగారం మహాశక్తివంతమైన లోహం. స్వామివారికి కృష్ణావతారంలో దారుకుడు సారధి, కాగా శైబ్య, సుగ్రీవ, మేఘపుష్ప, వలాహకాలనేవి నాలుగు గుర్రాలు. శ్రీవారి ఇల్లు, ఇల్లాలు, పాత్రలు, సింహాసనము బంగారము. స్వర్ణమంటే ప్రకాశించే గుణం కలది. ఈ స్వర్ణరథంపై ఊరేగడం స్వామి వారికి ఇష్టం. స్వామివారి మహోన్నతినీ, సార్వభౌమత్వాన్ని, శ్రీసతిత్వాన్నీ, భూదేవీనాథత్వాన్నీ సూచిస్తుంది. ఈ స్వర్ణరథోత్సవాన్ని దర్శించడం ద్వారా లక్ష్మీ దేవి కరుణతో బంగారు మణులు, సంపదలు, భోగభాగ్యాలు, భూదేవి కరుణతో సమస్తధాన్యాలు, శ్రీవారికృపతో సర్వశుభాలు, సుఖాలు చేకూరతాయని అన్నారు. ఈ రథోత్సవంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ ఎం.గోపినాథ్, సూపరింటెండెంట్ వలిశెట్టి



రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

**వైభవంగా వసంతోత్సవం:** కల్యాణ వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాలలో ఆదివారం మధ్యాహ్నం శ్రీదేవి భూదేవి సమేత స్వామి వారికి వసంతోత్సవం వైభవంగా నిర్వహించారు. వసంతఋతువులో స్వామి వారికి జరిగే ఈ ఉత్సవానికి వసం తోత్సవమని నామమేర్పడింది. బ్రహ్మోత్సవా లలో స్వామి, అమ్మవార్లు వాహనసేవల్లో విహరించి అలసి సొలసి వున్నందున్న చందనంతో కూడిన వివిధ రకాల సుగంధభరిత పరిమళ ద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం వివిధ రకాల సుగంధభరిత పుష్పాలను స్వామి అమ్మవార్లకు సమర్పించి, ఫలాలను నివేధించారు.




పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# 28న విజయవాడలో భూసమస్యపై సదస్సును విజయవంతం చేయండి

**విజయవాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఈనెల 28న విజయవాడలో భూమి సమస్యలపై జరిగే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు టి ప్రకాష్ పిలుపునిచ్చారు. ఆదివారం విజయవాడలో ఈమేరకు జరిగిన కార్యక్రమంలో సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఏఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గనిరాజు తో కలిసి ఆవిష్కరించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా తాము భూమి సమస్యలపై చేస్తున్న పోరాటాలను వివరించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వ్యవసాయాన్ని కార్పొరేట్‌కు కట్టబెడుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలయినా ఇప్పటివరకు అన్నదాత సుఖీభవ పథకం కింద ఇచ్చే రు.20వేలు ఇవ్వలేదని వాటిని వెంటనే ఇవ్వాలన్నారు. మిర్చి ధరలు విపరీతంగా పడిపోతుంటే రైతులు ఆందోళన చెందుతున్నారని, మిర్చి పంటకు మద్దతు ధర ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు భూమి పంచడానికి ముఖం చాటేసే ప్రభుత్వం రిలయన్స్ కంపెనీకి 5లక్షల ఎకరాలు కేటాయించడంపై మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

ఈనెల 28న జరిగే కార్యక్రమంలో ఏపి రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాధీశ్వరరావు, నల్లమడ రైతు సంఘం నాయకులు కె రాజమోహన్, ఏఐకెఎంఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి భాస్కర్ తదితరులు పాల్గొంటారన్నారు.

24-2P□g7exHMNWJQE.qxd:24-2P□g7exHMNWJQE.qxd 01/01/01 9:42 AM Page 1



# కేడర్‌లో భరోసా నింపడానికి మీనాక్షి నటరాజన్ కసరత్తు

## మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా ఇన్‌చార్జ్‌ల పనితీరుపై ఆరా

### త్వరలోనే బాధ్యతల స్వీకరణ, జిల్లాలవారీగా సమీక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 23:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్, మాజీ ఎంపి మీనాక్షి నటరాజన్ త్వరలో బాధ్యతలు తీసుకోనున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోపే మూడో ఇన్‌చార్జ్‌గా మీనాక్షి నటరాజన్ నియమితు లయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం ఏచేసేందుకు తన మార్క్‌ను చూపించ బోతున్నారు. ఈ క్రమంలో ఆమె ముందున్న పలు సవాళ్లను ఎదుర్కొవడానికి వ్యూహాలను రూపొందిస్తు న్నట్టుగా సమాచారం. ఈమేరకు రాష్ట్రంలోని కాంగ్రెస్‌లో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై ఆమె ఆరా తీసినట్టుగా తెలిసింది. ఎమ్మెల్యేలు, మంత్రులు, కేడర్‌ల మధ్య మనస్పర్థల గురించి పలువురు సీనియర్‌లను ఆమె అడిగి తెలుసుకుంటున్నారు. నియోజకవర్గాల వారీగా ఎలాంటి సమస్యలు ఉన్నాయి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం చేపట్టాల్సిన వ్యూహాల గురించి ఆమె కసరత్తు చేయనున్నారు. రాహుల్‌గాంధీ టీంలో ముఖ్యమైన నేతగా వ్యవహరిస్తున్న ఆమె ఇప్పటికే రాష్ట్రంలో కీలక



నేతల పనితీరుపై దృష్టి పెట్టారు. పలు నియోజకవర్గాల్లో నెలకొన్న విభేదాలను పరిష్కరించడంతో పాటు అందరినీ సమన్వయం చేసుకొని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను విజయతీరాలవైపు తీసుకెళ్లేలా వ్యూహం రూపొందించుకున్నట్లు సమాచారం. కిందిస్థాయి కేడర్‌లో కార్యకర్తలకు భరోసా ఇవ్వడానికి ఆమె ఎలాంటి చర్యలు తీసుకుంటారన్న దానిపై కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశం అయ్యింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ఎలక్షన్ అబ్జర్వర్‌గా మీనాక్షి నటరాజన్ పనిచేశారు. ఆ సమయంలో పలువురి నేతలను ఆమె దగ్గరి నుంచి పరిశీలించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని పార్టీ కేడర్, సీనియర్ నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేల గురించి కొంతమేర సమాచారాన్ని ఇప్పటికే ఆమె సేకరించడంతో పాటు వారి పనితీరును కూడా పరిశీలించారు. పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా జనాల్లోకి తీసుకెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. పార్టీ, ప్రభుత్వం మధ్య సమన్వయంతో పాటు నామినేటెడ్ పదవుల భర్తీ, కేడర్‌కు భరోసానివ్వడం తదితర అంశాలపై ఆమె ఫోకస్ పెట్టినట్టుగా సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుకోవడం, రాష్ట్రంలో బిజెపి ఎంపిలు, బిజెపి కేడర్ ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టేలా ఆమె కేడర్‌ను సిద్ధం చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టుగా సమాచారం.

ప్రస్తుతం మంత్రులు, ఎమ్మెల్యేలు, క్షేత్రస్థాయి కేడర్ మధ్య కొన్ని చోట్ల సమన్వయం లేదని, కొందరు మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య గ్యాప్ ఉందని మీనాక్షి నటరాజన్‌కు స్పష్టమైన సమాచారం ఉంది. ఈ నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా జనాల్లోకి తీసుకువెళ్లేందుకు కిందిస్థాయి నాయకులు ఆసక్తి చూపడం లేదు. దీంతో మీనాక్షి నటరాజన్ ముందుగా కిందిస్థాయి కేడర్‌పైనే దృష్టి సారించినట్టుగా తెలుస్తోంది. దీంతోపాటు నామినేటెడ్, పార్టీ పదవులు పంపకం పూర్తిస్థాయిలో జరగలేదు. దానిపై లీడర్లు, కేడర్‌లో ఒకింత అసంతృప్తి వ్యక్తమవుతుంది. గతంలో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా పనిచేసిన దీపాదాస్ మున్షీ జిల్లాలో నెలకొన్న విభేదాల గురించి పట్టించుకోలేదని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం మీనాక్షి నటరాజన్ మాత్రం జిల్లాల కేడర్‌లో నెలకొన్న అసంతృప్తిని తగ్గించేలా వారితో మాట్లాడడం, ఆయా జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు, జిల్లా సీనియర్ నాయకులతో సమావేశమై వారిని సమన్వయ పరిచేలా చర్యలు చేపట్టాలని ఢిల్లీ పెద్దల నుంచి దిశానిర్ధేశం జరిగినట్లుగా తెలిసింది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మూడో ఇన్‌చార్జ్‌గా మీనాక్షి నటరాజన్ రావడం విశేషం. 13 సెప్టెంబర్ 2020 నుంచి జనవరి 2023 వరకు మాణిక్యం ఠాగూర్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్‌గా పనిచేశారు. ఆ తర్వాత 4 జనవరి 2023 నుంచి 24 డిసెంబర్ 2023 వరకు మాణిక్ రావు ఠాక్రే ఇన్ చార్జ్‌గా పనిచేశారు. ఈ సమయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

ఇక డిసెంబర్ 2024 నుంచి 14 ఫిబ్రవరి 2025 వరకు దీపాదాస్ మున్షీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా పనిచేశారు. ప్రస్తుతం మీనాక్షి నటరాజన్‌ను ఇన్‌చార్జ్‌గా ఏఐసిసి నియమించింది. ఆమె త్వరలోనే రాష్ట్రానికి వచ్చి బాధ్యతలు తీసుకోనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసిన తర్వాతే ఆమె రాష్ట్రానికి రానున్నారని సమాచారం.



# భద్రాద్రి విద్యుత్కేంద్ర పనులు శరవేగంగా పూర్తి చేయాలి

### ఉత్పత్తి అంతరాయంపై త్రిసభ్య కమిటీ

### అలసత్వం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవు: డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయించాలని డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రజాభవన్లో భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రం అభివృద్ధి పురోగతి పనులపై ఆదివారం జెన్కో అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంట్రాక్టుకు తీసుకున్న బిహెచ్‌ఎల్ కంపెనీ ఎలక్ట్రికల్, సివిల్, మెకానికల్ పెండింగ్ పనులను పూర్తి చేయడానికి నిర్దిష్ట గడువు నిర్దేశించాలన్నారు. రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా పర్యవేక్షణ చేయాలన్నారు. పవర్ ప్లాంట్ యూనిట్1 ఉత్పత్తికి సంబంధించి కాలిపోయిన జనరేటర్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులకు గాను టెండర్లు పిలిచినట్లు చెప్పారు. భవిష్యత్‌లో విద్యుత్తు ఉత్పత్తికి ఆటంకం లేకుండా ఉండేందుకు అదనంగా జనరేటర్ ట్రాన్స్ఫార్మర్ కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రికల్, మెకానికల్‌కు సంబంధించిన అదనపు పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. విద్యుత్తు కేంద్రాల్లో సాంకేతిక సమస్యలతో ఉత్పత్తి నిలిచిపోతే వాటి పునరుద్ధరణకు కావలసిన చర్యలు తీసుకునేందుకు డైరెక్టర్, చీఫ్ ఇంజనీర్ అధికారులతో త్రి సభ్య కమిటీ వేయాలని ఆదేశించారు. ఈ కమిటీ సాంకేతిక సమస్యను పరిష్కరించడానికి తీసుకోవలసిన అన్ని చర్యల గురించి నిర్దిష్ట గడువులోగా నివేదికను బోర్డుకు సమర్పించాలన్నారు. తదుపరి బోర్డు నుంచి అనుమతి తీసుకొని విద్యుత్ ఉత్పత్తి పునరుద్ధరణ పూర్తి చేసి సంస్థకు నష్టం రాకుండా చూడాలన్నారు. భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి పెండింగ్ పనులు, ప్లాంటు పనితీరు, వర్షాకాలంలో బొగ్గు నిల్వ చేయడానికి కావలసిన షెడ్డు నిర్మాణ పనులు, సింగరేణి మైనింగ్ నుంచి బొగ్గు రవాణా నిమిత్తం రైల్వే లైన్ పనులు, సిబ్బంది వసతి గృహ నిర్మాణ పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. వర్షాకాలంలో బొగ్గు తడవకుండా నిల్వ చేయడానికి కావలసిన షెడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. సింగరేణి నుంచి థర్మల్ ప్లాంట్ వరకు 18.67 కిలోమీటర్ల పొడవునా రైల్వే లైన్ నిర్మాణ పనులకు 201.30 ఎకరాలు భూసేకరణ జరుగుతుందన్నారు. రైల్వే లైన్ పనుల్లో వేగం పెంచడానికి ప్రతి వారం సమీక్ష జరపడంతో పాటు క్యాలెండర్ ఫిక్స్ చేసి పనులు చేయించాలని స్పష్టం చేశారు. థర్మల్ కేంద్రం ఉత్పత్తి, పనుల విషయంలో ఆలసత్వం వహిస్తే చర్యలుంటాయని హెచ్చరించారు. విద్యుత్తు ఉత్పత్తికి వస్తున్న బూడిదను వినియోగంలోకి తీసుకురావాడానికి ఆలోచన చేస్తున్నట్టు వివరించారు.

**జాబ్ రిక్రూట్‌మెంట్ క్యాలెండర్**

విద్యుత్తు డిమాండ్‌కు అనుగుణంగా జాబ్ రిక్రూట్మెంట్ క్యాలెండర్‌ను అమలు చేస్తామని విక్రమార్క తెలిపారు. ఎఇ అసోసియేషన్ డిప్యూటీ సీఎంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల ఇచ్చిన పదోన్నతుల గురించి త్వరలోనే ఉత్తర్వులు వచ్చేలా నిర్ణయం తీసుకుంటామన్నారు. ఉద్యోగులందరూ రాష్ట్రంలో విద్యుత్ అంతరాయం కలగకుండా కృషి చేయాలని చెప్పారు.

# రాష్ట్రంలో యూరియా కొరత లేదు

### వ్యవసాయ మంత్రి నాగేశ్వరరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో యూరియా కొరతలేదని, రైతుల ఆందోళన చెందవద్దని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఈ వారంలో రాష్ట్రానికి మరో 81,800 టన్నుల యూరియా రానుందన్నారు. కేంద్రం నుండి 8.54 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా, 6.81 లక్షల టన్నులు మాత్రమే వచ్చిందని చెప్పారు. కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నా కేటాయించిన దానిలో 1.60 లక్షల టన్నుల యూరియా తక్కువగా పంపించిందని తెలిపారు. దీంతో ముందుగానే మార్క్‌ఫెడ్ వద్ద ఉంచిన 3.08 లక్షల టన్నులతో అవసరం మేరకు అన్ని జిల్లాలకు సరఫరాచేస్తున్నామన్నారు. ఇప్పటికే ఢిల్లీకి వెళ్లిన రాష్ట్ర అధికారులు యూరియా వెంటనే సరఫరా చెయ్యాలని విజ్ఞప్తి చేశారని వెల్లడించారు. ఈ యాసంగిలో ముఖ్యంగా వరి, మొక్కజొన్న పంటల విస్తీర్ణంలో 5 నుండి 10 శాతం వరకు వృద్ధి నమోదైందని, దీంతో యూరియా వాడకం కూడా అధికంగా వినియోగించినట్టు చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1.29 లక్షల టన్నుల యూరియా ఉందని, 81,800 టన్నులు ఈ వారంలో సరఫరా అవుతుందని తెలియజేశారు.

# గురుకుల పాఠశాలల పనివేళలు మార్చాలి

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పిఆర్‌టియు టిఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల పనివేళలను మార్చాలని పీఆర్‌టీయూ టీఎస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసింది. గత విద్యాసంవత్సరం మాదిరిగా ఉదయం 9 గంటలకు ప్రారంభ మయ్యే విధంగా టైంటేబుల్ మార్చాలని కోరారు.

ఆదివారం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి నివాసంలో కలిసి గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్య మంత్రికి వివరించారు. గురుకులాల టైంటేబుల్ మార్పుకు ముఖ్యమంత్రి అంగీకరించారని సంఘం నేతలు తెలిపారు.

ఉద్యోగ, ఉపాధ్యాయులకు నగదు రహిత హెల్త్ కార్డులు అందిం చాలని, వీటిని మోడల్, ఎయిడెడ్, గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులకు వర్తింపచేయాలని అదేవిధంగా మోడల్, ఎయిడెడ్, గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులకు 010 పద్దుద్వారా వేతనం అందించాలని ముఖ్యమంత్రిని కోరగా .. అందుకు అంగీకరించి వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారని నాయకులు తెఇపారు.

సమగ్రశిక్ష ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపచేయాలని కోరగా.. బడ్జెట్‌ను సమీక్షించి వచ్చే ఆర్థిక సంవత్సరం అమలు చేస్తామని హామీ ఇచ్చినట్టు దామోదర్ రెడ్డి తెలిపారు. విద్యారంగ సమస్యల పట్ల సాను కూలంగా స్పందించిన ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలిపిన సంఘం నేతలు.. కరీనంగర్ గ్రాడ్యుయేట్ ఎన్నికలలో కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థి కె నరేందర్ రెడ్డికి సంఘం మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే స్వర్ణయుగం

### కేంద్రం నుంచి భారీగా నిధులొస్తాయి: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వస్తే తెలంగాణ స్వర్ణ తెలంగాణగా మారుతుందని బిసి సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో గ్రాడ్యుయేట్, టీచర్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తే రాష్ట్రం స్వర్ణ తెలంగాణ అవుతుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఎన్నికల్లో బిజెపి గెలిస్తే కేంద్రం నుంచి భారీగా నిధులు వస్తాయన్నారు. ఇటీవల భారత రాజధాని ఢిల్లీ ప్రజలు ఇచ్చిన తీర్పును దేశవ్యాప్తంగా ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే ప్రస్తుతం రాజకీయాల్లో నాయకులతో పాటు, ఓటర్లు నిజాయితీగా ఉండాలన్నారు. ఓటర్లు రాజకీయ పార్టీలు ఇచ్చే చిన్ని చిన్న ప్రలోభాలకు ఓటర్లు లొంగవద్దు అన్నారు.

# శివరాత్రి జాతరకు ముస్తాబైన రాజన్న ఆలయం

### రూ. 1.75 కోట్లతో ఏర్పాట్లు

### నాలుగు లక్షల మంది భక్తులు వస్తారని అంచనా

**వేములవాడ, ప్రభాతవార్త:** తెలంగాణలోనే అతి పెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి జాతరకు ముస్తాబయింది. రంగు రంగుల విద్యుత్ దీపాలతో దీపాల కాంతుల్లో రాజన్న ఆలయం వెలుగులీనుతుంది. ఈ నెల 24, 25, 26 తేదీల్లో మూడు రోజుల పాటు మహాశివరాత్రి జాతర మహోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. జాతర ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు దాదాపు 4లక్షలకు పైగా వస్తారని అధికారులు అంఛనా వేస్తున్నారు. శివరాత్రి జాతర ఉత్సవాలను 1.75కోట్లతో ఏర్పాట్లు దాదాపుగా పూర్తికావస్తున్నాయి. ఆలయ గుడి చెరువు ఖాళీ స్థలంలో శివార్చన, ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఇప్పటికే ఆలయంలో జాతర ఏర్పాట్లు చకచక కొనసాగుతున్నాయి. వేములవాడకు చేరుకునే ఐదు ప్రధాన రహాదారుల్లో భక్తులకు స్వాగతం పలికేందుకు భారీ స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు.



**ఆలయంలో కోడో మొక్కుకు ప్రత్యేక విశిష్టత..**

వేములవాడ రాజన్న ఆలయంలో కోడే మొక్కుకు ప్రత్యేక విశిష్టత ఉంది. సంతానం లేని దంపతులు ఈ ఆలయంలో పిల్లలు పుడితే కోడే మొక్కు చెల్లించుకుంటామని మొక్కుకుంటున్నారు. స్వామివారిని వేడుకున్న వారికి సంతానం కలిగినచో వేములవాడ చేరుకొని కోడె మొక్కులు చెల్లించుకుంటారు. పంటలు సమృద్ధిగా పండాలని మొక్కుకునే భక్తుల సంఖ్య అధికంగానే ఉంటుంది. దేశంలో ఎక్కడా లేని కోడే మొక్కు వేములవాడలో ఉండటం కోడే మొక్కు ప్రత్యేకత సంతరించుకుంటుంది.

**ధర్మగుండం ప్రత్యేకత..**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని ధర్మ గుండానికి ప్రత్యేకత ఉంది. నరేంద్ర మహారాజు కుష్టు వ్యాధితో బాధ పడుతుండగా, ఈ క్షేత్రాన్ని సందర్శించి ధర్మగుండంలో స్నానమాచరించడంతో కుష్ట వ్యాధి నయం అయినట్లు స్థల పురాణం చెబుతోంది. దీర్ఘకాలిక చర్మ వ్యాధులతో బాధ పడే వారు ధర్మగుండంలో స్నానాలు చేస్తే వ్యాధుల నుంచి విముక్తి లభిస్తుందని భక్తుల ప్రగాఢవిశ్వాసం.

# గాంధీభవన్‌లో నిరసన చేశాడు.. బోనస్ పొందాడు

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** గాంధీభవన్‌లో నిరసన వ్యక్తం చేసిన శాలిగౌరారం మండలం అంబారిపేటకు చెందిన రైతు తోట యాదగిరి ఖాతాలో ఎట్టకేలకు సన్న ధాన్యం బోనస్ డబ్బులు జమయ్యాయి. తనకు రైతు రుణమాఫీ కాలేదని, బోనస్ డబ్బులు కూడా పడలేదని శుక్రవారం యాదగిరి ఏకంగా హైదరాబాద్‌లోని కాంగ్రెస్ కార్యాలయం గాంధీ భవన్ మెట్లపై ఆందోళనకు దిగాడు. యాదగిరి ఆవేదన పెద్ద ఎత్తున ప్రచారం కావడంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. యాదగిరికి రావాల్సిన బోనస్ డబ్బులు శనివారం ఆగమేఘాల మీద ఖాతాలో జమ చేసిందని రైతు తోట యాదగిరి నద్రువీకరించారు. రుణమాఫీ కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలుస్తామని ఆయన ఆదివారం విలేఖరులకు తెలిపారు. బోనస్, రుణమాఫీ ఇంకా రాని రైతులు గాంధీభవన్‌కు వచ్చి ఇదే తరహాలో నిరసనలు చేపడితే కష్టమే? కార్యకర్తలకు పోలీసులకు చేతినిండా పని దొరుకుతుందని వ్యాఖ్యలు వస్తున్నాయి.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసిలకు బిఆర్‌ఎస్ మద్దతు ఇవ్వాలి

### బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్‌కు లేఖ రాసిన జాజుల

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఆయా స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులకి మద్ధతు ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి జాజుల ఆదివారం బహిరంగ లేఖ రాశారు. బీఆర్‌ఎస్ పార్టీ తరఫున ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులు లేనందున, బీసీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. బీసీ అభ్యర్థులకు మద్దతిచ్చి బీసీలపై ఆ పార్టీకి ఉన్న చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. బీసీ వాదంతో వస్తున్న ఎమ్మెల్సీ కవిత ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన వైఖరింటో స్పష్టం చేయాలన్నారు. బీసీలను రాజకీయంగా లబ్ధి కోసం వాడుకోకుండా.. బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని పెంచడానికి కృషి చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు పూల రవీందర్, ప్రసన్న హరికృష్ణ, మల్కా కొమురయ్యలకు మద్దతు ఇచ్చి తమ చిత్తశుద్ధిని బిఆర్‌ఎస్ పార్టీతోపాటు ఎమ్మెల్సీ కవిత నిరూపించుకోవాలన్నారు. బీసీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు బీఆర్‌ఎస్ మద్దతు ఇవ్వకపోతే .. బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కును ఆ పార్టీ కోల్పోతుందన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ సిఆర్‌టిలను మానసికంగా వేధించొద్దు

### ప్రభుత్వానికి టిఎస్ యుటిఎఫ్ డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ రెసిడెంట్ టీచర్ల(సీఆర్‌టీ)ను వేధించొద్దని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. సీఆర్‌టీలతో బలవంతంగా అండర్ టేకింగ్ (హామీ పత్రాలను) రాయించుకోవడాన్ని మానుకోవాలని సంఘం రాష్ట్ర అధ్య క్షులు చావ రవి, ప్రధాన కార్యదర్శి ఎ వెంకట్ డిమాండ్ చేశారు. 2025 మార్చి నెలలో జరుగు 10వ తరగతి పరీక్షల్లో 100 శాతం ఫలితాలు సాధించకపోతే ఉద్యోగం నుండి తొలగించేలా సిఆర్‌టీలతో ఒప్పంద హామీ పత్రాన్ని రాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తుందన్నామన్నారు. 10వ తరగతి కామన్ పరీక్షలు జరిగే ముందు ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను, సిఆర్ టీలను మానసికంగా వేధించడం వలన ఫలితాలు రావని.. ఉపాధ్యాయులు ప్రశాంత వాతావరణంలో పనిచేసేటట్లు అధికారులు ప్రవర్తించాలన్నారు.

ఉపాధ్యాయులను మానసిక ఒత్తిడికి, భయభ్రాంతులకు గురి చేయటం వల్ల వంద శాతం ఫలితాలు సాధించడం కష్టమన్నారు. 22 సంవత్సరాల నుండి గిరిజన సంక్షేమ శాఖలో నామ మాత్రపు వేతనాలతో పనిచేస్తున్న సిఆర్‌టీలకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని.. సర్వీసులు రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని గుర్తు చేశారు.

విద్యాబోధనలో అపారమైన అనుభవాన్ని గడించిన సిఆర్‌టీలు అనేక సంవత్సరాలు అద్భుతమైన పనితీరును కనబరుస్తూ .. నూరు శాతం ఫలితాలు సాధించడంలో కీలకపాత్రను పోషిస్తున్నా, వాటిని పరిగణలోనికి తీసుకోకుండా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ఇలాంటి ఉత్తర్వులు ఇవ్వటం వలన వారు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని రవి, వెంకట్ ఆందోళన వ్యక్తం చేశారు.

# పట్టభద్రుల కోసం విలువైన సేవలు అందిస్తాం

### –కూటమి అభ్యర్థి ఆలపాటి రాజ

**తెనాలి, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త) :** ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపే లక్ష్యంతో పనిచేస్తున్న కూటమి నాయకత్వం బలపరిచిన అభ్యర్థిగా తన విజయానికి తోడ్పడాలని తద్వారా పట్టభద్రుల కోసం విలువైన సేవలు అందిస్తానని కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ బ్రాహ్మణ విద్యావేత్తల సమావేశంలో పేర్కొన్నారు. స్థానిక నాజరుపేటలోని అనుగోలు వారి వీధిలో గల శ్రీ విద్యా శంకర భారతి నృసింహసదనం ప్రాంగణంలో, ఆదివారం సాయంత్రం ఉభయ కృష్ణ, గుంటూరు జిల్లాల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ బ్రాహ్మణ విద్యావేత్తల సమావేశం వేదిక్ బ్రాహ్మణ సేవా సమాఖ్య అధ్యక్షులు అమ్మణి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన నిర్వహించగా కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ చారిత్రాత్మక తీర్పు ద్వారా ఏర్పాటైన కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థిగా తనకు విజయం చేకూర ్చడం ద్వారా పట్టభద్రుల సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో సేవలందిస్తానని అన్నారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను బ్రాహ్మణ విద్యావేత్తలు వక్తలుగా తమ ప్రసంగాల్లో వివరించారు. ఈ కార్యక్రమంలో టి.అనంతాచార్యులు, వేమూరి ఆనందసూర్య, భాగవతుల కామేశ్వరరావు, కుందేటి సుబ్రహ్మణ్యం, సీఎంకే తిరుమలరావు, మేళ్ళ చెరువు అనిల్‌కుమార్, దీవి యోగానంద చక్రవర్తి, తదితర బ్రాహ్మణ విద్యావేత్తలు పాల్గొనగా వేదిక్ సమాఖ్య ప్రధాన కార్యదర్శి తాడేపల్లి సూర్యనారాయణమూర్తి, తమిరిస వెంకట రఘు, మాగంటి రత్నాకర శాస్త్రి మిత్ర బృందం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# వరి వేయొద్దంటే.. కాంగ్రెస్ కూడా వద్దు

### కాంగ్రెస్ చేతకానితనం వల్లే పంటలకు నీళ్లు, కరెంట్ ఇవ్వలేని దుస్థితి

### ఉద్యోగులకు 12 లక్షల 75 వేల ఐటి మినహాయింపు ఘనత మోడీసర్కారుదే

### వరంగల్ ఉపాధ్యాయ ఓటర్ల సమావేశంలో కేంద్రమంత్రి బండి సంజయ్



బొల్లికుంట వాగ్దేవి ఇంజినీరింగ్ కాలేజీలో ఉపాధ్యాయ ఓటర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

**హన్మకొండ బ్యూరో. ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** తెలంగాణలో వరి పంట వేయొద్దని కాంగ్రెస్ చెప్పడం విడ్డూరమని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. వర్షాలు పుష్కలంగా పడి నదుల్లో నీళ్లున్నా... కాంగ్రెస్ చేతగానితనం వల్ల ఆ నీళ్లు వాడుకోలేక పోయారని మండిపడ్డారు. కృష్ణా నీటిని ఏపీకి కట్ట బెట్టడం వల్ల దక్షిణ తెలంగాణ, కాళేశ్వరం ప్రాజెక్టును నాశనం చేయడంవల్ల నీళ్లు లేక ఉత్తర తెలంగాణ ఎడారిగా మారుతోందన్నారు. కాంగ్రెస్ వల్ల నష్టపోతున్న రాష్ట్ర రైతులంతా వరి పంట వేయొద్దని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ తమకొద్దు అని నినదిస్తున్నారని చెప్పారు. మేధావులైన గ్రాడ్యుయేట్, టీచర్ ఓటర్లంతా ప్రజలు పడుతున్న బాధలను అర్థం చేసుకుని కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని కోరారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ వచ్చిన బండి సంజయ్ బొల్లికుంట వాగ్దేవి ఇంజినీరింగ్ కాలేజీలో ఉపాధ్యాయ ఓటర్లతో సమావేశమయ్యారు. బీజేపీ బలపర్చిన టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తమ్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గంటా రవి, మాజీ అధ్యక్షురాలు రావు పద్మ, మాజీ ఎమ్మెల్యేలు ధర్మారావు, కొండేటి శ్రీధర్ తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌కు అభ్యర్థులు దొరకక పోటీ నుండి తప్పుకుంది. కాంగ్రెస్‌కు దొరకక బయటి నుండి అరువు తెచ్చుకున్న వ్యక్తిని పోటీలో నిలిపింది. మరో ఇండిపెండెంట్ అభ్యర్థిని కూడా బరిలో దించింది. ఓటేసే ముందు టీచర్లు, ఉద్యోగ, పట్టభద్ర ఓటర్లను కోరేదొక్కటే. గ్రాడ్యుయేట్, టీచర్స్, ఎంప్లాయీస్ పక్షాన శాసనమండలిలో గళం విన్పించడంతో పాటు ఆయా సమస్యలపై పోరాడే పార్టీలను మాత్రమే గెలిపించాలని బీజేపీ అభ్యర్థి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలి అని అన్నారు.

ఎండాకాలం ఇంకా స్టార్ట్ కాలేదు. అప్పుడే రెండో పంటకు వరి వేయొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చెబుతోంది. వరి పంట వేయొద్దంటే మరి ఏ పంట వేయాలి? గంజాయి ఏమైనా పండించాలా?... ఏ పంట వేయాలనే దానిపై ప్రణాళిక ఉందా? అదేమీ లేకుండా వరి వేయొద్దంటే ఎట్లా? అట్లయితే కాంగ్రెస్ పార్టీ కూడా రైతులకొద్దని ఆయన అన్నారు.

అటు నీళ్లు ఇవ్వకుండా పంటలు ఎండబెడుతూ, ఇటు వరి వేయొద్దని చెబుతున్న కాంగ్రెస్ సర్కార్ కు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. రాష్ట్రంలో యూరియా కోసం రైతులు బారులు తీరుతున్నారు. యూరియా అందక ఇబ్బంది పడుతున్నారు. ఇదేందని అడిగితే యూరియా పుష్కలంగా ఉంది సార్ అని అధికారులు చెబుతున్నారు. పుష్కలంగా యూరియా ఉంటే రైతులు క్యూలో నిలబడి, ఆధార్ కార్డులు, చెప్పులు లైన్లో ఉంచుతూ, గంటల తరబడి వేచి చూస్తూ యూరియా స్టాక్ లేదని షాపుల యజమానులు చెబితే వెనుదిరిగి ఎందుకు పోతారు? ఫీజు రీయింబర్స్ మెంట్ అందక కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థులు గోస పడుతున్నరు అన్నారు. చిన్న చిన్న కాలేజీలు అడుక్కునే పరిస్థితి ఉంది. అప్పులు చేసి విద్యా సంస్థలు నడిపే దుస్తితి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీజు రీయంబర్స్ మెంట్ మొత్తాన్ని చెల్లిస్తామని చెప్పిన నాయకులు... అదికారంలోకి రాగానే హామీలకు గాలికొదిలేస్తున్నరు.

ప్రజల కోసం కొట్లాడింది బీజేపీ. లాఠీదెబ్బలు తిన్నది బీజేపీ. రక్తం చిందించి కాళ్లు చేతులు విరగ్గొట్టుకుంది బీజేపీ. ప్రజల కోసం పోరాడిన బీజేపీని కాదని, ఏనాడూ ఒక్క ఉద్యమం కూడా చేయని కాంగ్రెస్ కు ఓటేయడం వల్ల ఏం ఒరిగిందో ప్రజలు ఆలోచించాలి. కాంగ్రెస్ మోసాలతో అల్లాడుతున్న ప్రజల బాధలను, బీజేపీ కార్యకర్తల పోరాటాలను ఒక్కసారి గుర్తు చేసుకోండి. ఆసరా పెన్షన్ల పెంపు లేదు. రైతు భరోసా లేదు. రుణమాఫీ అరకొరే చేశారు. 2 లక్షల ఉద్యోగాల భర్తీ లేదు. టీచర్ల సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నయ్. విద్యా వ్యవస్థ అస్తవ్యస్తమైంది. చాక్ పీసులు కొనడానికి కూడా డబ్బుల్లేవ్. ఆఖరిరి ఉద్యోగులు రిటైర్డ్ అయితే బెన్ ఫిట్స్ ఇవ్వకుండా వేధిస్తోంది. గతేడాది 8 వేల మంది రిటైర్డ్ అయ్యారు. ఈ ఏడాది మరో 10 వేల మంది రిటైర్డ్ కాబోతున్నరు. బెన్ ఫిట్స్ చెల్లించాలంటే 11 వేల కోట్ల రూపాయలు కావాలి. పైసల్లేవంటున్నరు. డబ్బులిచ్చే పరిస్థితి లేక ఉద్యోగుల వయోపరిమితిని 65 ఏళ్ల చేయబోతున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే. ఆయా సమస్యలపై ముందుండి పోరాడే బాధ్యత మేం తీసుకుంటాం అన్నారు.

### వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్‌కు చిరు సన్మానం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులకు పార్టీలో పలు విభాగాలకు సంబంధించిన పదవులను కల్పించటంపట్ల కృతజ్ఞతలు వ్యక్తంచేస్తూ వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్‌ను జగ్గయ్యపేట నాయకులు చిరు సత్కారంచేశారు. జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి తన్నీరు నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ తదితర పార్టీ నేతలు ఆదివారం విజయవాడలోని జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు అవినాష్‌ను గౌరవ సూచకంగా కలుసుకున్నారు. రాష్ట్ర బిసి ప్రధాన కార్యదర్శిగా బత్తుల రామారావు, జిల్లా రైతు విభాగం అధ్యక్షునిగా ఏలూరి శివాజీలను నియమించటంపట్ల హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర విద్యార్థి వింగ్ వైస్‌ప్రెసిడెంట్ దండమూరి రాజేష్, కన్నమాల శామ్యూల్, పట్టణ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్ తదితరులు పల్గొన్నారు.

# కవులకు ఘన సన్మానం

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త : మాతృభాషాదినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో జగ్గయ్యపేట రచయితల సంఘం (జరసం) ఆధ్వర్యంలో పలువురు కవులను ఘనంగా సన్మానించారు. సభకు జరసం ఉపాధ్యక్షులు, కవి, ఉపాధ్యాకుడు కాలగమనంలో బత్తుల బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. తెలుగు భాషా గొప్పతనం, ఔన్నత్యాన్ని శ్లాఘిస్తూ సభలో కవులు, రచయితలు, విశ్రాంత ఉపాధ్యాయులు అద్భుతంగా ప్రసంగించారు. మాదిరాజు కేశవరావు, అబ్బాస్‌అలీ, సరికొండ నరసింహరాజు, వసతిగృహ నిర్వాహక అధికారి భూషణం తదితరులు పాల్గొన్నారు.

24-2pg10.qxd:24-2pg10.qxd 01/01/01 7:05 AM Page 1



### ఇండియా సూపర్ లీగ్‌లో గోవా ఫుట్‌బాల్ క్లబ్

# 12వ విజయం

## 2-0తో కేరళ బ్లాస్టర్స్ ఓటమి



**న్యూఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)లో గోవా ఫుట్‌ల్ క్లబ్ (ఎఫ్సీ) 12వ విజయం నమోదు చేసుకుంది. కేరళ బ్లాస్టర్స్‌తో జరిగిన పోరులో గోవా జట్టు 2-0 గోల్స్ తేడాతో గెలిచింది. గోవా జట్టు తరఫున ఇకెర్ గుర్రొటెనె (46వ నిమిషంలో), మొహమ్మద్ యాసిర్ (73వ నిమిషంలో) చెరో గోల్ సాధించారు. హాఫ్‌టైమ్‌లో గోవా జట్టు ప్రత్యర్థి గోల్ పోస్టుపై 6 షాట్లు ఆడగా, కేరళ బ్లాస్టర్స్ ఒకేసారి గోల్ పోస్ట్ పైకి గురి చూసినా అది లక్ష్యాన్ని చేరలేదు. ఈ సీజన్లో ఇప్పటి వరకు 21 మ్యాచ్‌లు ఆడిన గోవా జట్టు 12 విజయాలు, 3 పరాజయాలు, 6 డ్రాలతో 42 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో రెండో స్థానానికి చేరింది. మరోవైపు కేరళ బ్లాస్టర్స్ 21 మ్యాచ్‌ల్లో 7 విజయాలు, 11 పరాజయాలు, 3 డ్రాలతో 24 పాయింట్లు సాధించి 10వ స్థానంలో ఉంది. మరో మ్యాచ్‌లో ఈస్ట్ బెంగాల్ జట్టు 3-1 గోల్స్ తేడాతో పంజాబ్ ఫుట్బాల్ క్లబ్‌పై గెలుపొందింది. ఈస్ట్ బెంగాల్ తరఫున దిమిత్రోస్ (15వ నిమిషంలో), మహేశ్ సింగ్ (47వ నిమిషంలో), లాల్చుంగుంగా (54వ నిమిషంలో) తలా ఒక గోల్ కొట్టారు. పంజాబ్ తరఫున ఇజెక్వెల్ విడాల్ (62వ నిమిషంలో) ఏకైక గోల్ సాధించాడు. ప్రస్తు ప్రస్తుతం ఈస్ట్ బెంగాల్ జట్టు 24 పాయింట్లతో పట్టిక 9వ స్థానంలో ఉండగా, పంజాబ్ అన్నే పాయింట్లతో 11వ స్థానంలో ఉంది.

### ఓపెన్ ఎటిపి టెన్నిస్ ఛాలెంజర్‌లో..

# ఛాంపియన్‌గా భారత్ జోడీ



**న్యూఢిల్లీ:** మహా ఓపెన్ ఏటీపీ చాలెంజర్-100 టెన్నిస్ టోర్నమెంట్ పురుషుల డబుల్స్ విభాగంలో భారత్ ఛాంపియన్‌గా నిలిచింది. డబుల్స్ విభాగంలో టాప్ సీడ్ జీవన్ నెడుంజెళియన్-విజయ్ సుందర్ ప్రశాంత్ (భారత్) జంట టైటిల్‌ను దక్కించుకుంది. పుణేలో శనివారం జరిగిన ఫైనల్లో జీవన్-విజయ్ జంట 3-6, 6-3, 10-0తో రెండో సీడ్ బ్లేక్ బేల్‌డన్-మాథ్యూ క్రిస్టోఫర్ (ఆస్ట్రేలియా) ద్వయంపై విజయం సాధించింది. జీవన్-విజయ్ జోడీకి సంయుక్తంగా ఇదే తొలి టైటిల్ కాగా, విజయ్ సుందర్ పుణేలో మూడోసారి విజేతగా నిలిచాడు. తొలి సెట్లో పరాజయం పాలైన భారత జంట ఆ తర్వాత ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా విజృంభించింది. 2 ఏస్లు సంధించిన జీవన్-విజయ్ జోడీ 3 డబుల్ ఫాల్ట్స్ చేసింది. ఈ విజయంతో రూ.7 లక్షల నగదు బహుమతితో పాటు, 100 ర్యాంకింగ్స్ పాయింట్లు భారత ప్లేయర్ల ఖాతాలో చేరాయి. దీంతో ఏటీపీ ర్యాంకింగ్స్‌లో జీవన్ 94వ స్థానానికి, విజయ్ 104వ ర్యాంక్‌కు చేరనున్నారు.



### మహిళల ప్రీమియర్ లీగ్‌లో

# యుపి వారియర్స్ హ్యాట్రిక్

## 33 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్ ఔట్

**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపిఎల్)-2025లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో యూపీ వారియర్స్ హ్యాట్రిక్ కొట్టింది. ఢిల్లీపై 33 పరుగుల తేడాతో యూపీ విజయం సాధించింది. గ్రేస్ (2.3-0-15-4)తో పాటు క్రాంతి గౌడ్ (4-0-25-4) కూడా చెలరేగడంతో ఢిల్లీని యూపీ చిత్తు చేసింది. ఈ ఓవర్లో గ్రేస్ తొలి మూడు బంతులకు మూడు వికెట్లు తీసింది. తొలుత నికీ ప్రసాద్, ఆతర్వాత వరుసగా అరుంధతి రెడ్డి, మిన్నూ మణిలను ఔట్ చేసింది. హ్యాట్రిక్‌తో కలిసి గ్రేస్ ఈ మ్యాచ్‌లో 4 వికెట్లు పడగొట్టింది. దీంతో డబ్ల్యూపీఎల్లో హ్యాట్రిక్ సాధించిన మూడో బౌలర్గా గ్రేస్ రికార్డు సృష్టించింది. ఇక ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన యూపీ వారియర్స్ చిన్నెల్ హెన్రీ సుడిగాలి అర్ధ శతకంతో విరుచుకుపడటంతో నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసింది. చిన్నెల్ 23 బంతుల్లో 2 ఫోర్లు, 8 సిక్సర్ల సాయంతో 62 పరుగులు చేసి ఔటైంది. హాఫ్ సెంచరీ మార్కును 18 బంతుల్లో చేరుకున్న చిన్నెల్, సోఫీ డంక్లీతో కలిసి లీగ్‌లో జాయింట్ ఫాస్టెస్ట్ ఫిఫ్టీ రికార్డును షేర్ చేసుకుంది. యూపీ ఇన్నింగ్స్‌లో చిన్నెల్ మినహా ఎవరూ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేదు. తహ్లియా మెక్గ్రాత్ 24, కిరణ్ నవ్గిరే 17, దీప్తిశర్మ 13, శ్వేత సెహ్రావత్ 11, సోఫీ ఎక్లెస్టోన్ 12 పరుగులు చేశారు. ఢిల్లీ బౌలర్లలో జొనాస్సెన్ 4 వికెట్లు పడగొట్టగా, మారిజన్ కాప్, అరుంధతిరెడ్డి తలో 2, శిఖా పాండే ఓ వికెట్ పడగొట్టారు. అనంతరం 178 పరుగుల లక్ష్య ఛేదనలో ఢిల్లీ తడబడింది. జెమీమా రోడ్రిగెజ్ (56) అర్ధ సెంచరీతో రాణించినప్పటికీ, ఆమెకు మరో ఎండ్ నుంచి సహకారం లభించలేదు. ఢిల్లీ ఇన్నింగ్స్‌లో జెమీమాతో పాటు షఫాలీ వర్మ (24), నికీ ప్రసాద్ (18), శిఖా పాండే (15 నాటౌట్) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. ప్రస్తుత ఎడిషన్లో యూపీకి ఇదితొలి విజయం. ఆ జట్టు ఇప్పటివరకు ఆడిన 3 మ్యాచ్‌లలో రెండింట ఓడింది.

### ఛాంపియన్స్ ట్రోఫీలో..

# లక్కీ టీమ్స్

## ఓసారి కూడా టైటిల్ దక్కని ఇంగ్లండ్

## ఫైనల్స్‌కు చేరినా కప్ నిల్




**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025 రసవత్తరంగా జరుగుతోంది. ఛాంపియన్ అయ్యేందుకు 8 దేశాలు పోటీ పడుతున్నాయి. చివరి సారిగా 2017లో ఛాంపియన్స్ ట్రోఫీ జరిగింది. అయితే ఈసారి విజేత ఎవరనే అంచనాలు పక్కన పెడితే, ఒకటి లేదా అంత కంటే ఎక్కువ సార్లు ఫైనల్ చేరిన దాదాపు అన్ని జట్లు ఒకసారైనా ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ నెగ్గాయి. కానీ, ఒక జట్టు మాత్రం రెండుసార్లు ఫైనల్స్‌కి చేరినా కప్పు గెలవలేకపోయింది. రెండుసార్లు కూడా రన్నరప్ తోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ ఎనిమిది జట్లలో నాలుగు జట్లు ఒకటి కంటే ఎక్కువసార్లు ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడాయి. భారత్ అత్యధికంగా 4సార్లు ఫైనల్స్ ఆడింది. 2002లో ఫలితం తేలకపోవడం వల్ల శ్రీలంకతో కలిసి సంయుక్త విజేతగా నిలిచింది. 2013లో ఎంఎస్ ధోని నాయకత్వంలో ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. ఇక 2000లో న్యూజిలాండ్, 2017లో పాకిస్థాన్ చేతిలో ఓడి రన్నరప్‌గా నిలిచింది. ఇక ఆస్ట్రేలియా రెండుసార్లు ఫైనల్స్‌కు అర్హత సాధించింది. 2006లో వెస్టిండీస్, 2009లో దక్షిణాఫ్రికాని ఓడించి విజేతగా నిలిచింది. సొంతంగా రెండు ట్రోఫీలు గెలిచిన జట్టుగా రికార్డు క్రియేట్ చేసింది.

అయితే రెండుసార్లు ఫైనల్స్ వరకూ చేరినా, కప్పును ముద్దాడ లేకపోయిన జట్టుగా ఇంగ్లాండ్ అన్ లక్కీ టీమ్‌గా మిగిలిపోయింది. వన్డేల్లో అత్యుత్త జట్లలో ఒకటైన ఇంగ్లాండ్ రెండు ఫైనల్స్ చేరినా ఛాంపియన్‌గా నిలువలేకపోయింది. 2004లో మైఖేల్ వాన్ కెప్టెన్సీలో ఇంగ్లాండ్ తొలిసారి ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు చేరుకుంది. ఈ ఫైనల్‌లో వెస్టిండీస్‌తో తలపడింది. ఓ దశలో ఇంగ్లాండ్ గెలిచేలా కనిపించినా, ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో చివరికి వెస్టిండీస్ విజేతగా నిలిచింది. రెండు వికెట్ల తేడాతో గెలిచిన విండీస్ కప్పు ఎగరేసుకుపోయింది. ఇక తొమ్మిదేళ్ల తర్వాత 2013లో ఇంగ్లాండ్ మరోసారి ఫైనల్‌కు అర్హత సాధించింది. స్వదేశంలో జరిగిన ఈ టోర్నీలో అలిస్టర్ కుక్ జట్టుకు నాయకత్వం వహించాడు. టైటిల్ పోరులో భారత్‌తో తలపడింది.

బర్మింగ్‌హామ్‌లో జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించింది. దీంతో 20 ఓవర్ల ఫార్మాట్‌లో మ్యాచ్ నిర్వహించారు. ఈ మ్యాచ్‌లో భారత్ 5 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో ఇంగ్లాండ్ మరోసారి రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. మరి ఈ సారి ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో టైటిల్‌ను ఏ జట్టు సాధిస్తుందనేది ఆసక్తికరమైంది.

# హాకీ ప్రో లీగ్‌లో భారత్ విజయ పరంపర

## ఐర్లాండ్‌పై 4-0తో పురుషుల జట్టు గెలుపు

## 1-0తో జర్మనీపై మహిళల జట్టు విక్టరీ



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ హాకీ సమాఖ్య ప్రోలీగ్-2025లో భారత్ విజయ పరంపర కొనసాగించింది. భారత్ పురుషుల, మహిళల జట్లకు మరో విజయం లభించింది. భువనేశ్వర్‌లో జరిగిన పోరులో పురుషుల టీమిండియా 4-0 గోల్స్ తేడాతో ఐర్లాండ్ జట్టుపై విజయం సాధించింది. అంతకు ముందు 3-1 గోల్స్ తేడాతో ఐర్లాండ్‌ను ఓడించిన భారత్, వరుసగా రెండో మ్యాచ్‌లోనూ ఆధిపత్యం కనబర్చింది. భారత్ తరఫున నీలమ్ సంజీప్ (14వ నిమిషంలో), మన్దీప్ సింగ్ (24వ నిమిషంలో), అభిషేక్ (28వ నిముషంలో) శంషేర్ సింగ్ (34వ నిముషంలో) ఒక్కో గోల్ చేశారు. మ్యాచ్ ఆరంభంలో చక్కటి ఆటతీరు కనపర్చిన ఐర్లాండ్ 9వ నిముషంలో దక్కిన ఫెనాల్టీ కార్నర్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఇక అక్కడి నుండి భారత్ జోరు ప్రారంభమైంది. వరుస విరామాల్లో గోల్స్ కొట్టిన భారత్ ఆధిక్యం అంతకంతకూ పెంచుకుంటూ పోయింది. నీలమ్ 14వ నిముషంలో ఫీల్డ్‌గోల్‌తో భారత్ ఖాతా తెరవగా, ఆ తర్వాత మన్‌దీపన, అభిషేక్, శంషేర్ తలా ఒక గోల్ చేశారు. మ్యాచ్‌లో భారత్‌కు మరిన్ని పెనాల్టీ కార్నర్ అవకాశాలు లభించినా, రెగ్యులర్ కెప్టెన్, స్టార్ డ్రాగ్‌ప్లికర్ హర్మన్‌ప్రీత్ సింగ్ విశ్రాంతి తీసుకోవడంతో భానతఖ అధిక్యం మరింత పెరగలేదు. చివరి క్వార్టర్లో ప్రత్యర్థి ప్లేయర్లు భారత్ రక్షణ పంక్తిని దాటి ముందుకు సాగలేకపోయారు. తదుపరి మ్యాచ్‌లో భారత్ పురుషుల జట్టు ఈ నెల 24న ఇంగ్లండ్‌తో తలపడనుంది.

**మహిళ విభాగంలో..** మరో వైపు ఈ హాకీ ప్రో లీగ్ మహిళల విభాగంలో భారత జట్టు 1-0 గోల్స్ తేడాతో జర్మనీపై విజయం సాధించింది. అంతకు ముందు జరిగిన తొలి పోరులో 0-4 గోల్స్ తేడాతో జర్మనీ చేతిలో ఓడిన భారత్, తదుపరి రెండో మ్యాచ్‌లో దానికి బదులు తీర్చుకుంది. భారత్ తరఫున స్టార్ డ్రాగ్‌ప్లికర్ దీపిక (12వ నిమిషంలో) ఏకైక గోల్ చేసింది. పెనాల్టీ కార్నర్‌ను సమర్థవంతంగా ప్రత్యర్థి గోల్‌పోస్ట్‌లోకి పంపి జట్టుకు ఆధిక్యాన్ని అందించింది. ఆ తర్వాత ఇరు జట్లు ఎంత ప్రయత్నించినా మరో గోల్ సాధ్య పడలేదు. ఫలితంగా భారత్ విజయం సాధించింది. తదుపరి మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో భారత అమ్మాయిల జట్టు మ్యాచ్ ఆడుతుంది.

# నగల తయారీలో 22 క్యారెట్ల బంగారమే భేష్!

**ముంబై, ఫిబ్రవరి 23:** నిజమైన, నకిలీ బంగారం మధ్య తేడా గుర్తించడానికి ప్రభుత్వం బంగారు ప్రామాణీకరణను ప్రారంభించింది. దీన్నే మామూలు భాషలో హాల్‌మార్కింగ్ అని కూడా పిలుస్తారు. హాల్‌మార్కింగ్ అనేది ఆభరణాలపై ఉండే స్వచ్ఛతకు హామీని ఇచ్చేముద్ర. ఈ ఆభరణాలు, నాణేలు, బంగారు కడ్డీల స్వచ్ఛతకు హామీ ఇవ్వడానికి అనేక ప్రమాణాలు ఏర్పాటు చేశారు. ఈ ప్రమాణాలలో 916 బంగారం, 18 క్యారెట్ బంగారం, బీఐఎస్ హాల్‌మార్కింగ్ లాంటివి ఉన్నాయి. అసలు బంగారం స్వచ్ఛత



ను ఎలా లెక్కిస్తారో తెలుసుకోండి.. మీరు బంగారం కొనేందుకు వెళ్లినప్పుడు ఎప్పుడైనా గమనించారా.. ఆ షాపు వారు మీకు ఇది 916 బంగారు స్వచ్ఛత కలిగిన నగలని చెప్తుంటారు. అసలు ఈ 916 అంటే ఏంటి.. మీరు కొనుగోలు చేస్తున్న ఆభరణాలు, నాణెంలో ఎంత బంగారం ఉందో ఈ పదం తెలియజేస్తుంది. ఏదైనా ఆభరణాలను 916గా అమ్మితే అది 91.6శాతం స్వచ్ఛమైన బంగారం అని అర్థం. మిగిలిన వస్తువులు వేరే లోహంతో తయారు చేస్తుంటారు. ఇక్కడ 916 గుర్తు బంగారం స్వచ్ఛతను సూచిస్తుంది. ఈ శాతం ఆభరణాలకు అత్యంత స్వచ్ఛమైనదిగా చెప్పొచ్చు. మరి వంద శాతం బంగారం దొరకదా అని మీకు సందేహం కలగవచ్చు. దొరుకుతుంది కానీ, దాంతో మీరు బంగారు నగలను తయారుచేయలేరు. ఇది చాలా సాఫ్ట్‌గా ఉంటుంది. పెట్టుబడి కోసం బంగారం కొనేవారికి ఇది మంచి ఆప్షన్. కాబట్టి దాంతో ఏదైనా ఆభరణం చేయాలంటే అందులో మరైదైనా లోహాన్ని కలిపి తీరాల్సిందే. అప్పుడే అది నగల తయారీకి అనువుగా మారుతుంది. రాగి, నికెల్, జింక్, పల్లాడియం, వెండి మొదలైన ఇతర లోహాలను బంగారంతో పాటు ఆభరణాల తయారీకి ఉపయోగిస్తారు. 916. 22 క్యారెట్ల బంగారం మధ్య తేడా ఏంటి? నిజానికి 22 క్యారెట్ల బంగారం లేదా 916 బంగారం మధ్య ఎలాంటి తేడా లేదు. రెండూ ఒకటే. స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారానికి మిశ్రమలోహాన్ని జత చేస్తుంటారు. ఒక ఆభరణం 100 గ్రాముల బరువు ఉందని అనుకుందాం, అప్పుడు అందులో 91.6గ్రాముల 24క్యారెట్ల బంగారం ఉంటుంది. మిగిలిన భాగం వేరే లోహంతో ఉంటుంది. దీనిని 22/24 అంటారు. 24 క్యారెట్ల బంగారం నుండి 8.4 శాతం తీసివేస్తే, అది 22 క్యారెట్ల బంగారం అవుతుంది. ఇక్కడ 8.4 శాతం చొప్పున ఇతర లోహాలను కలిపి ఆభరణాలను తయారు చేస్తారు. స్వచ్ఛతను ఎలా నిర్ణయిస్తారు? అది 24 క్యారెట్ల బంగారం అయితే 100 గ్రాములలో 99.9 శాతం బంగారం ఉందని అర్థం. 23 క్యారెట్లు ఉంటే 100 గ్రాములలో 95.8గ్రాముల బంగారం ఉంటుంది. అదే 22క్యారెట్లు ఉంటే 91.6శాతం బంగారం ఉంటుంది. అదే విధంగా, 18 క్యారెట్ల బంగారంలో 75 గ్రాముల బంగారం ఉంటుంది. 15 క్యారెట్ల బంగారంలో 58.5 శాతం బంగారంఉంటుంది, ఇది 100గ్రాములకు ఉంటుంది. ఆభరణాల ధర దానిలోని బంగారం మొత్తాన్ని బట్టి నిర్ణయించబడుతుంది.

# మారుతి సుజుకిలోకి భారీగా విదేశీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** మారుతీ సుజుకి కంపెనీ నుంచి విడుదలయ్యే వాహనాలకు మనదేశంలో మంచి మార్కెట్ ఉంది. ప్రపంచ వ్యాప్తంగా కూడా ఆదరణ లభిస్తోంది. ఆ సంస్థ రాబోయే ఐదేళ్లలో ప్రపంచ వ్యాప్తంగా 4.2మిలియన్ల వాహనాలను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఉన్న విక్రయాల ప్రకారం లెక్కిస్తే.. అది మూడింట ఒక వంతు పెరుగుదల అని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో తన ప్రధాన మార్కెట్ అయిన భారత దేశంలో అమ్మకాలు పెంచుకోవాలని నిర్ణయించుకుంది. సుజుకి సంస్థ తన వ్యాపార విస్తరణలో భాగంగా 2 లక్షల కోట్ల యెన్లు (13 బిలియన్ డాలర్లు) పెట్టుబడి పెట్టనుంది. దీనిలో దాదాపు 60 శాతం మన దేశంలోనే ఇన్వెస్ట్ చేయనుంది. అలాగే మొత్తం విక్రయాలు సుమారు 60 శాతం మన దేశంలోనే జరుగుతాయని అంచనా వేస్తోంది. భారతదేశంలోని మార్కెట్ పైనే ఆధారపడి, తన విక్రయాల లక్ష్యాన్ని చేరుకోవాలనుకుంటోంది. ఇండియాలోని కార్ల మార్కెట్‌లో తన వ్యాపారాన్ని పెంచుకోవడంతో పాటు ఇక్కడి తయారు చేసిన కార్లను ఆఫ్రికా, మధ్య ప్రాచ్య దేశాల మార్కెట్లకు ఎగుమతి చేయడం సుజుకి కంపెనీ ప్రధాన లక్ష్యం. ఆ కంపెనీ అధ్యక్షుడు తోషిహిరో ఇటీవల జరిగిన సమావేశంలో ఈ విషయానే ప్రముఖంగా వెల్లడించారు. తమకు ఇండియా ప్రధాన మార్కెట్ అని, అక్కడ వ్యాపారాన్ని విస్తరించడానికి మరిన్ని చర్యలు తీసుకుంటామన్నారు. సుజుకి సంస్థ 1980 నుంచే మన దేశంలో పెట్టుబడులు పెడుతోంది. ఈ సంస్థకు సంబంధించిన మారుతీ సుజుకికి దేశ కార్ల మార్కెట్‌లో దాదాపు 40 శాతం వాటా ఉంది. దీని మరో 20 శాతానికి పెంచాలనే లక్ష్యంతో ప్రస్తుతం ముందుకు వెళుతోంది.



దానిలో భాగంగా 2030 నాటికి మనదేశంలో నాలుగు బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహ నాలను విడుదల చేయాలని భావిస్తోంది. అలాగే 2030 నాటికి కనీసం పదిశాతం నిర్వహణ లాభాలను మార్జిన్ సాధించా లనే లక్ష్యంతో ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో ఇది 9.20శాతం మాత్రమే నమోదైంది. ఈక్విటీపై వస్తున్న 12.6శాతం రాబడిని 15 శాతానికి పెంచుకోవడానికి చర్యలు తీసుకుంటోంది. మొత్తాన్ని 2030 నాటికి 49 శాతం వృద్ధితో 8 లక్షల కోట్ల యెన్ల ఆదాయం ఆర్జించాలని టార్గెట్ నిర్దేశించుకుంది.

### వాణిజ్యం

# ఇనాక్టివ్ క్రెడిట్ కార్డుతో ముప్పు ఎక్కువే..

**ముంబై, ఫిబ్రవరి 23:** క్రెడిట్ కార్డ్ అనేది ఇటీవల కాలంలో ఉపయోగకరమైన, వినూత్నమైన ఆర్థిక సాధనంగా మారింది. ముఖ్యంగా కస్టమర్‌లు ఎటువంటి అదనపు ప్రక్రియ లేదా అడ్డంకులు లేకుండా బ్యాంకు నుంచి ముందస్తు క్రెడిట్‌ను పొందేందుకు వీలు కల్పిస్తుంది. రోజువారీ ఖర్చులను నిర్వహించడానికి, క్రెడిట్ హిస్టరీను సృష్టించడానికి, అలాగే రివార్డుల ప్రయోజనాలను పొందడానికి మీకు సహాయపడుతుంది. కొంతమంది తమ క్రెడిట్ కార్డులను చాలా అరుదుగా ఉపయోగిస్తారు లేదా వాటిని అస్సలు ఉపయోగించరు. అలాంటి పరిస్థితిలో ఈ కార్డులు ఇన్‌యాక్టివ్‌గా మారతాయి. దాదాపు ఆరు నెలల నుంచి ఒక సంవత్సరం వరకు కార్డు వాడకపోతే అది ఇనాక్టివ్‌గా మారు తుంది. అయితే ఇన్ యాక్టివ్ క్రెడిట్ కార్డ్ మీ క్రెడిట్ స్కోర్‌పై ప్రతికూల ప్రభావం చూపవచ్చని నిపుణులు చెబుతున్నారు. అందువల్ల అనుకోని సందర్భాల్లో రుణం పొందడం చాలా కష్టమవుతుంది. ఎక్కువ కాలం నిష్క్రియాత్మకంగా ఉంటే వల్ల బ్యాంకులు ఆటోమెటిక్‌గా మీ క్రెడిట్ కార్డును మూసివేస్తాయి. ఇలాగైతే మీ క్రెడిట్ హిస్టరీ ప్రభావితం చేస్తుంది. అలాగే ప్రతి క్రెడిట్ కార్డ్ లావాదేవీలపై కొన్ని పెర్క్‌లు, రివార్డులను అందిస్తుంది. కార్డు ఇనాక్టివ్‌గా ఉంటే మీరు మీ రివార్డులు మరియు పెర్క్‌లను కోల్పోతారు. కార్డు ఇనాక్టివ్ అయ్యాక క్రెడిట్ కార్డును మూసేసినా కూడా మీ క్రెడిట్ చరిత్రపై ప్రభావం పడుతుందని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా కార్డును జారీ చేసే బ్యాంకులు మీ కార్డును నిష్క్రియం చేసిన తర్వాత దాన్ని తిరిగి సక్రియం చేయడానికి మీకు కొన్ని రోజుల సమయం ఇస్తాయి. ఆ సమయంలో కచ్చితంగా



కార్డును యాక్టివ్ చేసుకోవాలని వివరిస్తున్నారు. ఇనాక్టివ్ క్రెడిట్ కార్డు ఖాతాలను బ్యాంకులు ప్రత్యేక లెడ్జర్లలో ఉంచుతాయి. క్రెడిట్ కార్డుల ద్వారా చేసే మోసాలను తగ్గించడానికి ఇలాంటి చర్యలు తీసుకుంటారు. ఇనాక్టివ్ అయిన క్రెడిట్ కార్డును తిరిగి యాక్టివ్ చేయాలంటే కచ్చితంగా మీరు సమీపంలోని బ్యాంక్ బ్రాంచ్ లేదా ఆన్‌లైన్ సర్వీస్ పోర్టల్‌ను సందర్శించవచ్చు. కొన్ని బ్యాంకులకు గుర్తింపు ధ్రువీకరణ లేదా అప్‌డేటెడ్ కేవైసీ వివరాలను తీసుకుని కార్డును యాక్టివ్ చేస్తాయి.

# 'ఇవి' పరికరాల తయారీలోకి కొత్త కంపెనీ

**ముంబై, ఫిబ్రవరి 23:** దేశంలో ఎలక్ట్రిక్ వాహన పరిశ్రమ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పటికే అనేక కంపెనీలు 'ఇవి' పరిశ్రమలో ప్రవేశించాయి. ముఖ్యంగా విడి భాగాల తయారీలో ఎప్పటికప్పుడు కొత్త కంపెనీలు వస్తున్నాయి. తాజాగా 'ఇవి' బ్యాటరీ తయారీ రంగంలోకి కొత్త కంపెనీ అడుగుపెట్టింది. సాంప్రదాయ వాహణాల విడిభాగాలను తయారు చేసే కినెటిక్ గ్రూప్ 'ఇవి' విభాగంలో బ్యాటరీలను తయారు చేయనున్నట్లు ప్రకటించింది. దీనికోసం మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్‌లో రూ.50కోట్ల పెట్టుబడులతో కొత్త బ్యాటరీ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ ప్లాంటులో కంపెనీ యేటా 60వేల యూనిట్ల రేంజ్-ఎక్స్ బ్రాండ్ బ్యాటరీలను తయారు చేయనుంది. ఈ బ్యాటరీలు టూవీలర్, త్రీవీల 'ఇవి' వాహనాల్లో ఉపయోగిస్తారు. లిథియన్ ఐరన్ ఫాస్ఫేట్(ఎల్ఎఫ్‌పి), నికెల్ మాంగనీస్ కోబాల్ట్ (ఎన్ఎంసి) బ్యాటరీలను తయారు చేయనున్నట్లు కంపెనీ అధికారిక ప్రకటనలో తెలిపింది. ప్రధానంగా త్రీవీలర్ల కోసం తయారుచేసే ప్రిస్మాటిక్ సెల్స్‌ను అభివృద్ధి చేయడంపై దృష్టిసారించనున్నట్లు కంపెనీ వైస్-చైర్మన్, ఎండి అజింక్యా ఫిరోదియా చెప్పారు. తాము బ్యాటరీ టెక్నాలజీలో భద్రత, స్థిరమైన ఉత్పత్తులను రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. ఆటోమేషన్, స్మార్ట్ టెక్నాలజీ ద్వారా విశ్వసమైన, సమర్థవంతమైన ఎనర్జీ ఉత్పత్తులను అందించనున్నట్లు పేర్కొన్నారు. కాగా ప్రస్తుతం భారతీయ 'ఇవి' మార్కెట్ 28.52 శాతం వార్షిక వృద్ధితో 2029 నాటికి రూ.1.60 లక్షల కోట్లకు చేరుకోనుంది.



# లోన్ యాప్‌లతో పెరుగుతున్న చీటింగ్

**ముంబై, ఫిబ్రవరి 23:** భారీగా పెరిగిన ఇన్‌స్టంట్ లోన్ యాప్‌లలో ఏది నిజమో, ఏది అబద్ధమో తెలుసుకోవడం కష్టంగా మారింది. అయితే కొన్ని అంశాలను జాగ్రత్తగా గమనిస్తే ఫేక్ యాప్‌లకు దూరంగా ఉండవచ్చు. సైబర్ నేరగాళ్లు అనేక నకిలీ యాప్‌ల ద్వారా రుణాల పేరుతో ఆకర్షిస్తున్నారు. నకిలీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ప్రకటనలు, ఫోన్ కాల్స్ ద్వారా సంప్రదింపులు జరుపుతున్నారు త్వరిత ఆమోదం, తక్కువ వడ్డీ రేట్ల పేరుతో వల వేస్తున్నారు. రుణం ఆమోదం కోసం ముందుగా కొంత చెల్లించాలని చెప్పి, డబ్బులు దోచుకుంటున్నారు. లేకపోతే వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలిస్తున్నారు. నకిలీ రుణాల పేరుతో వల వేస్తున్న సైబర్ నేరగాళ్ల నుంచి రక్షణ కోసం కొన్ని విషయాలను గమనించాలి. తద్వారా అప్రమత్తంగా ఉండటానికి అవకాశం కలుగుతుంది. రుణాన్ని ఆమోదించడానికి ముందస్తుగా కొంత సొమ్ము కట్టాలని అడిగితే నమ్మకండి. వారు నకిలీ రుణదాతలు కావచ్చు. నిజమైన లెండర్లు రుణ ఆమోదం తర్వాత ఆ మొత్తం నుంచి రుసుమును మినహాయించుకుంటారు. నిజమైన రుణదాతలు తమ భౌతిక కార్యాలయం, స్పష్టమైన సంప్రదింపు వివరాలను కలిగి ఉంటారు. రుణదాత వెబ్‌సైట్‌లో ఈ సమాచారం లేకపోతే జాగ్రత్తగా ఉండండి. అతి తక్కువ వడ్డీరేటు, అత్యంత వేగంగా రుణాన్ని ఆమోదిస్తామని చెబితే ఒక్కసారి ఆలోచించండి. బ్యాంకులు, మిగిలిన ఆర్థిక సంస్థల వడ్డీరేట్లను సరి పోల్చుకోండి. రుణ నిబంధనలను జాగ్రత్తగా చదవండి. ఏదైనా అస్పష్టంగా ఉంటే అది మోసానికి సంకేతంగా భావించొచ్చు.



టువంటి క్రెడిట్ మూల్యాంకనం లేకుండా రుణాన్ని అందిస్తామంటే నమ్మవద్దు. తరచూ సిబిల్, సీఆర్ఐఎఫ్ హైమార్క్, ఎక్స్‌పీరియన్, ఈక్విఫాక్స్ తదితర వాటిలో క్రెడిట్ స్కోర్ నివేదికను తనిఖీ చేసుకోండి. వాటిలో ఏవైనా రుణాలు లేదా క్రెడిట్ ఖాతాలను మీ పేరు ఉంటే గమనించండి. మీ బ్యాంక్ స్టేట్‌మెంట్లను తరచూ పర్యవేక్షిం చాలి. మీ పేరు మీద మోసపూరితంగా రుణం తీసుకున్నట్లు గుర్తిస్తే, మీ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయండి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14